మన సమగ్ర
# ప్రజావాణి
తెలుగు డైలీ
RNI NO:TGTEL/25/A5443
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 26.07.2026 | సంపుటి : 01 | సంచిక : 205 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | SUNDAY | 26.07.2026 | Volume : 01 | Issue :205 | Pages : 12 | Cost : 2/- |

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

● అప్పడే యువతకు రాజకీయ అవకాశాలు వస్తాయి ● తెలంగాణ అసెంబ్లీలో ఈ మేరకు తీర్మానం చేస్తాం ● కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సిఎం రేవంత్



హైదరాబాద్,జులై 25 : చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, అప్పుడే నీతిమంతమైన రాజకీయాలు సాగుతాయని అన్నారు. దేశంలో అధికారంలో వారు భాగస్వాములు కావాల్సి

మిగతా2లో...



## పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం: బండి

హైదరాబాద్,జులై 25 : 'పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు నడవడమే ప్రజాస్వామ్యమని చెప్పారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఆయన స్పందించారు. తమకు పార్టీ కంటే.. దేశమే ప్రధానమన్నారు. ' ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే.. ప్రజల గొంతు వినడం, వారి మాటను గౌరవించడం, అవసరమైతే బాధ్యత తీసుకునే ధైర్యాన్ని

మిగతా2లో...



## అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

### - ధర్మేంద్ర రాజీనామాపై కెటిఆర్ పోస్ట్

హైదరాబాద్,జులై 25 : యావత్ దేశాన్ని కుదిపేసిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై సీజేపీ కాంక్రోచ్ జనతా పార్టీతోపాటు విద్యార్థుల ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో వారి డిమాండ్ల మేరకు ధర్మేంద్ర ప్రధాన్ తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. తమ మూడు డిమాండ్లు నెరవేరడంతో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం

మిగతా2లో...

## ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

### - ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం




## ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

● గాంధీ నుంచే తాముశాంతిని నేర్చుకున్నాం ● ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై అభిజిత్ దీప్కే




## జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

- కేంద్రమంత్రులతో సిజెపి ప్రతినిధుల చర్చలు ఫలప్రదం
- విద్యార్థులపై దేశవ్యాప్త కేసుల ఎత్తివేతకు అంగీకారం
- భవిష్యత్‌లో ఎలాంటి కేసులతో విద్యార్థులను వేధించమని హామి
- ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్



న్యూఢిల్లీ,జులై 25 : జంతర్ మంతర్ ఆందోళన ముగిసింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో సిజెపి చేపట్టిన ఆందోళన ముగించారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌లతో తాజా సమావేశం అనంతరం కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధులు తమ ఆందోళనను విరమిస్తున్నామని ప్రకటించారు. జంతర్‌మంతర్ నుంచి విద్యార్థులు, యువత తిరిగి వెళ్లాలని కోరారు. మంత్రి ధర్మేంద్ర

మిగతా2లో...

## విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

● కేంద్రం దిగిరాక తప్పని పరిస్థితి ● మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం

● కేంద్రం తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ నేతలు



హైదరాబాద్,జులై 25 : కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల సుదీర్ఘ ఉద్యమానికి దక్కిన విజయమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్లపై కేంద్రం దిగివచ్చిందని, ఈ పరిణామం ప్రభుత్వాలకు ఒక కనువిప్పుగా మారాలన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి దక్కిన విజయమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం దేశవ్యాప్తంగా వ్యక్తమైన ఆందోళనల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఆవేదనను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు తీవ్ర విమర్శలకు గురైందని, చివరకు ప్రజల ఒత్తిడి ముందు తలవంచక తప్పలేదని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా

మిగతా2లో...

## రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

● రెండున్నర ఏళ్లలో దాదాపు 40 శాతం రియల్ వృద్ధి

● త్వరలో మూసీ సుందరీకరణకు టెండర్లు

● రియల్ ఎస్టేట్‌తో పాటు పేదల ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత

● రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి



హైదరాబాద్,జులై 25 : రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని కొంతమంది ఉద్దేశ పూర్వకంగా గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని దీనిలో ఏమాత్రం నిజం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ మంత్రిగా స్పష్టమైన ఆధారాలు, వివరాలు ఉన్నాయని అందువలన అటువంటి ప్రచారాలను నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు. శనివారం నాడు నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత రెండు న్నర సంవత్సరాల ప్రజా ప్రభుత్వ పాలనలో సుమారు 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని ,

మిగతా2లో...



## ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

● డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సహించండి ● మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్,జులై 25 : ఎల్-నినో సమయంలో రైతులకు అండగా నిలవాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు మంత్రి తుమ్మల పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎల్-నినో సవాళ్లకు డ్రిప్, తుంపర సేద్యమే పరిష్కార మార్గమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సచివాలయంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశమయ్యారు. డ్రిప్ వ్యవస్థల ఏర్పాటును వేగవంతం చేయాలని ఆ కంపెనీలకు మంత్రి సూచించారు.

మిగతా2లో...

## రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

● మిషన్ భగీరథ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలి ● 15 రోజులకోమారు స్వయంగా సమీక్ష చేపడతా

● అధికారులను ఆదేశించిన మంత్రి



# జంతర్ మంతర్ ఆందోళనకు ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాన్ రాజీనామాతో తమకు తొలి విజయం దక్కిందని అన్నారు. నిరసనల సందర్భంగా విద్యార్థులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను ఎత్తేసేందుకు కేంద్రం అంగీకరించిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలన్న డిమాండ్‌కు కేంద్రం సానుకూలంగా స్పందించిందని అన్నారు. తాము ఆశించిన చర్యలను కేంద్రం త్వరిత గతిన తీసుకుంటుందన్న విశ్వాసంతో ఆందోళనను విరమిస్తున్నామని అన్నారు. వ్యవహారానికి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న ప్రధాన డిమాండ్ నెరవేరడంతోపాటు, మిగతా వాటినీ నెరవేర్చేందుకు కేంద్రం అంగీకరించిన నేపథ్యంలో నిరసనలు విరమిస్తున్నట్లు సీజేపీ ప్రకటించింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కేంద్రంతో సీజేపీ నేతలు మరోసారి చర్చలు జరిపారు. అనంతరం కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్‌తో కలిసి సీజేపీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. నిరసనకారులపై నమోదైన కేసులను కొట్టివేయాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా నమోదైన కేసులను కొట్టివేయాలని కోరినట్లు చెప్పారు. నాలుగు రోజుల్లో కేసులు విత్‌డ్రా చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. భవిష్యత్‌లోనూ కేసులతో వేధించబోమని స్పష్టత ఇచ్చింది. నీట్ లీక్ వల్ల ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు పరిహారం ఇచ్చేందుకు, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు కేంద్రం అంగీకరించిందని తెలిపారు. నిరసనకారులపై పెట్టిన కేసులు ఎత్తివేసేందుకు అంగీకరించినట్లు కేంద్ర మంత్రి జేపీ నడ్డా తెలిపారు.

ఢిల్లీ, భాజపా పాలిత రాష్ట్రాల్లో పెట్టిన కేసులను ఎత్తివేస్తామన్నారు. విద్యావ్యవస్థ, పరీక్షల్లో సమూల మార్పులు చేస్తామని ఇప్పటికే చెప్పాం. భవిష్యత్‌లో ఎవరినీ కేసులతో వేధించబోము. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటాం' అని జేపీ నడ్డా మీడియా ఎదుట హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆందోళన విరమిస్తున్నట్లు సీజేపీ ప్రతినిధులు ప్రకటించారు. ఆందోళనకారులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవాలని కోరారు. సీజేపీ ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా వారితో సుదీర్ఘంగా చర్చించామని అన్నారు. నీట్ ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై కేసులు ఎత్తేస్తామని చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు నిబంధనలకు లోబడి పరిహారం ఇస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి పదవికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై చేయడంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందించారు. జంతర్ మంతర్ వేదికగా ఆయన మాట్లాడుతూ బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాధ్యులుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారని అన్నారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందని కూడా ఉన్నారు. తాము పెట్టిన రెండు డిమాండ్స్ ఇంకా మిగిలే ఉన్నాయని దీప్కే అన్నారు. అవి సాధించేవరకూ ముందుకు సాగుతూనే ఉంటామని అన్నారు.

# చట్టసభల వయోపరిమితి 21 ఏళ్లకు తగ్గించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. నీట్ పశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా ఢిల్లీలో ఆందోళన చేపట్టిన విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కొన్ని దేశాల్లో అమల్లో ఉన్న విధంగా భారత్‌లోనూ 21 ఏళ్లకే ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం రావాలన్నారు. రాహుల్ ప్రధాని అయితే.. చట్ట సభలకు పోటీ చేసే వయసు 21 ఏళ్లకు తగ్గుతుందన్నారు. దేశంలో 30శాతం ఉన్న యువత చట్టసభలకు వెళ్లాలని ఆకాంక్షించారు. విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మోహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల పోరాటానికి కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రం మెడలు వంచినందుకే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ రంగంపై గోబెల్స్ ప్రచారం నమ్మొద్దు

(మొదటి పేజీ తరువాయి)

40 శాతం వరకు ఎలాట్ల విక్రయాలు వృద్ధిచెందాయని అన్నారు. గడచిన పదేళ్లతో పోలిస్తే ఈ రెండున్నర ఏళ్లలో రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పెరిగిందని, దీనికి సంబంధించి తమ స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖలో పెరిగిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్యనే నిదర్శన మన్నారు. రియల్ ఎస్టేట్ పడిపోయిందని కొంత మంది పనిగట్టుకొని ఈ ప్రభుత్వంపై బురద చల్లేందు కు ఈ గోబెల్స్ ప్రచారం సాగిస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని మంత్రి అన్నారు. 2004 నుంచి 2014 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల చొరవ కారణంగానే హైదరాబాద్ ఒక రోల్ మోడల్‌గా రూపొందిందని, వారి దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటి సెక్టార్ తదితరాలు 360 డిగ్రీల కోణంలో అభివృద్ది చెందాయని వివరించారు. అందువల్లే హైదరాబాద్ ఇప్పుడు దేశంలోనే గాక ప్రపంచంలోనే అందరి దృష్టిని ఆకర్షిస్తోందని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారితో కలసి దావోస్ వెళ్లినపుడు అక్కడ కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. హైదరాబాద్ నగరం పెట్టుబడులకు గమ్యస్థానం అవుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దూరదృష్టితో ప్రణాళికా బద్ధంగా హైదరాబాద్ నగరాభివృద్ధికి చర్యలు చేపట్టారు. 7వేల కోట్లతో చేపడుతున్న మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ పట్టాలెక్కనుందని మంత్రి పొంగులేటి తెలిపారు. 28 కిలోమీటర్ల తొలి విడత అభివృద్ధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా పాత బస్తీ తదితరాలను కలుపుతూ రెండవ విడతగా 76 కిలోమీటర్ల మేర 24వేల కోట్లరూపాయిల ఖర్చుతో మెట్రో విస్తరణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఇవేగాక ట్రిబుల్ ఆర్ నుంచి ఓఆర్ఆర్ కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్దమవుతున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే సుందరనగరమైన హైదరాబాద్ ను రియల్ ఎస్టేట్ రంగం పక్షాన కూడా మరింత అభివృద్ధి చెందడానికి రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధులు సహకారం అవసరమని, ప్రజలకు నమ్మకంగా, సకాలంలో ఎ÷-లాట్లను అందించి వారి అభిమానాన్ని చూరగొనాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో భూముల భద్రత , భరోసా కల్పించేందుకు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని , వీటిలో కొన్ని చిన్న చిన్నసమస్యలను సాఫ్ట్ వేర్ పరంగా 15-20 రోజుల్లో సరిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కేవలం రియల్ ఎస్టేట్ రంగం కోసమే గాకుండా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు అందించేందుకు నిర్ణయించామని, దీని తర్వాత దఫదఫాలు ఇళ్ల మంజూరు ఉంటుందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఇళ్ల నిర్మాణానికి 2-3 లక్షల చదరపు అడుగుల స్థల సేకరణకు ప్రయత్నిస్తున్నామని చెబుతూ రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు ఫాస్ట్ ట్రాక్ సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినోతో రైతులకు అండగా నిలవండి

(మొదటి పేజీ తరువాయి)

పెండింగ్‌లో ఉన్న డ్రిప్ పనులకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. బీఎంఎస్, బీఓక్యూలను పూర్తి చేసి వెంటనే అనుమతుల కోసం పంపాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన, పరిపాలనా అనుమతుల్లో జాప్యానికి తావివ్వొద్దని మంత్రి తుమ్మల సూచించారు. డ్రిప్ వ్యవసాయ పద్ధతిలో తక్కువ నీరు, విద్యుత్ ఉపయోగించి అధిక దిగుబడి సాధించవచ్చని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణకు మైక్రో ఇరిగేషన్ కీలకమని అన్నారు. ఆయిల్‌పామ్ సాగుకు డ్రిప్ సదుపాయాలను వెంటనే కల్పించాలని మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు హుకుం జారీ చేశారు. అవగాహన కార్యక్ర మాల్లో ఆయా కంపెనీలు తప్పనిసరిగా పాల్గొనాలని, పెండింగ్ బిల్లుల చెల్లింపునకు కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గత రెండేళ్లలో మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.400 కోట్లు చెల్లించిందని ఈ సందర్భంగా వెల్లడించారు. కంపెనీల పనితీరుపై జిల్లాల వారీగా నిరంతర సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. సూక్ష్మ సాగునీటి విస్తరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలవాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

# విద్యార్థుల పోరాటానికి తలొగ్గిన మోడీ

(మొదటి పేజీ తరువాయి)

మాత్రమే కాదని, ప్రజల గొంతుకకు లభించిన గౌరవమని పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేస్తే ఎంతటి ప్రభుత్వమైనా మూల్యం చెల్లించుకోక తప్పదని పేర్కొన్నారు. ఈ రోజు దిగివచ్చిన ప్రభుత్వం రేపు గ్దదె దిగక తప్పదని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. విద్యార్థుల ఆకాంక్షలను విస్మరించిన ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీతో పాటు బీజేపీయేతర రాజకీయ పక్షాల పోరాటానికి దక్కిన విజయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. విద్యార్థుల భవిష్యత్‌కు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయని, వాటి ఫలితంగానే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను ప్రభుత్వం గౌరవించక తప్పదని, విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ తన పదవి కాపాడుకోవడానికే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో రాజీనామా చేయించారని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ విమర్శించారు. నీట్ పరీక్ష లీక్ జరిగినప్పుడే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉంటే పరిస్థితి ఇంత వరకూ వచ్చేదే కాదన్నారు. మూడు నెలల పాటు ఎందుకు తాత్సారం చేశారని ప్రశ్నించిన ఆయన.. విద్యార్థులపై పెరిగిన ఒత్తిడి, నిరసనల కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. యువత తమ దమ్ము ఏంటో నిరూపించారని, వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చిందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనల నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. భవిష్యత్తులో పేపర్ లీకులు జరగకుండా కఠిన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా దేశ విద్యార్థులు, యువత పోరాటానికి దక్కిన విజయమని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. ఈ పరిణామంతో బీజేపీ పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీక్‌పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. యువతకు న్యాయం జరిగే వరకు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకుని పరీక్షల నిర్వహణలో లోపాలను సరిదిద్దాలని కేంద్రాన్ని కోరారు.

# ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ అప్పగింత

- ధర్మేంద్రప్రధాన్ రాజీనామా ఆమోదం

**న్యూఢిల్లీ,జూలై 25 :** ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం విద్యాశాఖ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వం మరో మంత్రి ప్రహ్లాద్ జోషికి అప్పగించింది. ప్రస్తుతం కన్స్యూమర్ ఎఫైర్స్ శాఖ మంత్రిగా ఉన్న ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ప్రధాని సలహా మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇక ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను కూడా రాష్ట్రపతి ఆమోదించారు. కర్ణాటకలోని ధార్వాడ్ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రహ్లాద్ జోషి.. ఆహార, ప్రజాసరఫరా వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖ వ్యవహారాలను కూడా పర్యవేక్షిస్తున్నారు. భారత్ చొరవతో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్‌కు ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

# ఇది ముమ్మాటికీ విద్యార్థుల విజయం

**న్యూఢిల్లీ,జూలై 25 :** నీట్ పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. దీనిపై సీజేపీ హర్షం వ్యక్తం చేసింది. 'ఇది విద్యార్థుల విజయం' అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రధాన్ రాజీనామాతో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మాట్లాడుతూ.. 'శాంతియుతంగా చేసే ఏ ఆందోళనతో అయినా లక్ష్యం తప్పకుండా నెరవేరుతుంది. దీన్ని గాంధీజీ నుంచి నేర్చుకున్నా. ఈ దేశ యువత శాంతియుత నిరసనలు వృథాగా పోలేదు. విద్యార్థుల పోరాటం ఫలించింది. వారి సత్తా ఏంటో తెలిసింది. ఈ విజయం విద్యార్థులందరిది. ప్రజాస్వామ్యం అంటే ఇదే అని ఆనందం వ్యక్తం చేశారు. మాకు రాజకీయాలు అవసరం లేదు. మా డిమాండ్లలో ఒకటి నెరవేరింది. మిగతా రెండూ నెరవేరే వరకు వేచి చూస్తాం. విద్యార్థులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి. విద్యార్థులపై పెట్టిన అన్ని కేసులు పూర్తిగా ఎత్తివేయాలి. విద్యావ్యవస్థను ప్రక్షాళన చేసే వరకు ఈ ఉద్యమం ఆగదు. ఈ సాయంత్రం 6.30 గంటలకు కొవ్వొత్తులతో ర్యాలీ చేద్దాం అని సీజేపీ నేతలు యువతకు పిలుపునిచ్చారు.

# పదవులు తాత్కాలికం, ప్రజల విశ్వాసమే అంతిమం: బండి

(మొదటి పేజీ తరువాయి)

కలిగి ఉండటం. భాజపా దాన్నే పాటిస్తుంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పార్టీ విలువలను ప్రతిబింబిస్తుంది. ఇన్నేళ్లపాటు దేశసేవలో భాగమైనందుకు ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు' అని ఎక్స్‌లో పోస్టు చేశారు.

# అధికారంలో ఉన్నవారి కంటే ప్రజాశక్తి ఎప్పుడూ గొప్పదే

(మొదటి పేజీ తరువాయి)

సీజేపీ నేతలను చర్చలకు కూడా ఆహ్వానించింది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. అధికారంలో ఉన్నవారి కంటే ప్రజల శక్తి ఎప్పుడూ గొప్పది. జెన్ జి ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్ర ప్రభుత్వం చేసిన దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమానికి మహానగరంతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది యువతీ యువకులు దండుకట్టి తరలివచ్చారని తెలిసిందే. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై భావోద్వేగంతో ప్రసంగించారు. 'పరీక్ష పే చర్చ పెట్టిన మీరు పేపర్ లీకేజీలపై ఎందుకు పెట్టలేదు? ఏటా 2 కోట్ల ఉద్యోగాల హామీ ఏమైంది?' అని కేంద్రాన్ని నిలదీశారు. ఢిల్లీలో పిల్లలపై దాడులను చూస్తుంటే ఇద్దరు పిల్లల తండ్రినైన తన మనస్సు చలించిపోతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. మోదీ, రేవంత్ ప్రభుత్వాలపై తనదైన శైలిలో పంచులు విసిరారు. ఢిల్లీలో యువతపై మోదీ సర్కార్ సాగిస్తున్న దమనకాండను కండ్లకుకట్టారు. రేవంత్ దాగుడు మూతలను ఎత్తిచూపారు. ఢిల్లీ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతున్న యువకులపై ఉగ్రవాదులు, దేశద్రోహులు, పాకిస్థాన్ నుంచి నిధులు వస్తున్నాయని అడ్డగోలుగా మాట్లాడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. నిజంగానే కేంద్రానికి బాధ్యత ఉంటే ఉద్యమిస్తున్న విద్యార్థుల వద్దకెళ్లి చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాల్సి ఉండేదన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్య రాకూడదు

- మిషన్ భగీరథ ద్వారా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- 15 రోజులకోమారు స్వయంగా సమీక్ష చేపడతా
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,జులై 25 :** దేశవ్యాప్తంగా ఎల్ నీనో పరిస్థితులు నెలకొన్నాయని, ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై కూడా ఉందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క తెలిపారు. రాబోయే వేసవి పరిస్థితులు , నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని మిషన్ భగీరథ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించా రు. రాబోయే వంద రోజుల పాటు రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపడు తున్నామని, నీటి సరఫరాపై ప్రతి 15 రోజులకు ఒకసారి తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని స్పష్టం చేశారు. విధుల పట్ల అశ్రద్ధ లేదా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చ రించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ కూడా ఉన్నాయని మంత్రి గుర్తుచేశారు. గ్రామాల్లో ఎక్కడైనా అత్యవసరంగా తాగునీటి సమస్య తలెత్తితే 16వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించి ప్రత్యామ్నాయ సరఫరా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్థానిక నీటి వనరులను మరింత మెరుగుపరచాలని, నిరుపయోగంగా ఉన్న బోర్వెల్స్‌కు వెంటనే మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలున్న గ్రామాలను గుర్తించి, వారం రోజుల్లోగా ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని, ఎక్కడా సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. ఏదైనా పైప్‌లైన్ లీకేజీలు లేదా రిపేర్ల కారణంగా ఒక రోజు నీటి సరఫరా నిలిచిపోతే, ఆ విషయాన్ని గ్రామస్తులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. దీనివల్ల ప్రజలు ముందస్తుగా నీటిని నిల్వ చేసుకుని సిద్ధంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఎల్ నీనో తీవ్రత దృష్ట్యా మిషన్ భగీరథ ఇంజనీర్లు , అసిస్టెంట్ ఇంజనీర్లు మరింత జవాబుదారీతనంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మిషన్ భగీరథతో ఇంకా అనుసంధానం కాని ఆదివాసీ, గిరిజన గ్రామాల్లో ఏఈలు స్వయంగా పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని సీతక్క ఆదేశించారు. ప్రతి మండలంలో ఏఈలు స్థానిక సర్పంచ్‌లతో సమావేశమై మంచినీటి సరఫరా తీరుపై సమీక్షించాలని చెప్పారు. గతంలో కూడా ఎల్ నీనో పరిస్థితులు ఉన్నప్పటికీ సమర్థవంతంగా పనిచేసి నీటి ఎద్దడి లేకుండా చూశామని, ఇప్పుడు కూడా అదే పట్టుదలతో పనిచేయాలని కోరారు. 'జలసిరి' కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ వర్షపు నీటిలోని ప్రతి బొట్టునూ ఒడిసిపడితే భవిష్యత్తులో ఇలాంటి తాగునీటి సమస్యలను శాశ్వతంగా అధిగమించవచ్చని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# కోనరావుపేట ASI నరహరి తిరుపతి బాబు గారికి ఘన వీడ్కోలు సన్మానం



**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 జులై 2026:**రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ASI)గా విధులు నిర్వహించిన నరహరి తిరుపతి బాబు గారు సిద్ధిపేట జిల్లా కమిషనరేట్ కు బదిలీ కావడంతో, శనివారం ఆయనకు కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోనరావుపేట మండల ×× ప్రశాంత్ రెడ్డి గారు, పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి తిరుపతి బాబు గారిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కోనరావుపేటలో విధులు నిర్వహించిన కాలంలో తిరుపతి బాబు గారు ప్రజలకు అందుబాటులో ఉంటూ, క్రమశిక్షణతో, అంకితభావంతో తన విధులను నిర్వహించి అందరి అభిమానం పొందారని సహచరులు కొనియాడారు. సిద్ధిపేట జిల్లాలో కూడా అదే నిబద్ధతతో విధులు నిర్వహించి మరింత మంచి పేరు తెచ్చుకోవాలని కోరుతూ, సహచర పోలీసు అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తొలి ఏకాదశి వేళ మంథనిలో ఆధ్యాత్మిక సందడి

- భక్తులతో కిక్కిరిసిన గోదావరి తీరం





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 25, ప్రజావాణి:**తొలి ఏకాదశి సందర్భంగా మంథని గోదావరి నది తీరం భక్తులతో కిక్కిరిసిపోయింది. మంథని పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు గోదావరిలో పవిత్ర స్నానాలు ఆచరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మంథని మున్సిపల్ పాలకవర్గం గోదావరి తీరంలో షవర్లు, స్నాన ఘట్టాలు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ఏర్పాటు చేసింది. ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతా ఏర్పాట్లపై మంథని పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పవిత్ర స్నానాల అనంతరం భక్తులు గౌతమేశ్వర స్వామి, ఆంజనేయస్వామి ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల రాకపోకలతో మంథని పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని సందడి కనిపించింది.

# 27న ఎస్టీ గురుకులలో స్పాట్ కౌన్సిలింగ్....

- సొసైటీ సెక్రెటరీ సీతాలక్ష్మి.



**బూర్గంపాడుమండలం, ప్రజావాణి న్యూస్ జూలై 26..**తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్య సంస్థల సొసైటీ ఆధ్వర్యంలో 2026,. 2027 విద్యా సంవత్సరానికి గాను సంబంధించిన 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీల సీట్లను భర్తీ చేయనున్నారు. ఈనెల 27న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రీజనల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నారని సొసైటీ సెక్రటరీ సీతాలక్ష్మి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత ప్రాంతీయ సమన్వయకర్త కార్యాలయం సంప్రదించి అవసరమైన వివరాలు తెలుసుకోవాలన్నారు. కౌన్సిలింగ్కు హాజరు కావాలని కోరారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రెండు నెలలుగా జీతాలు బకాయి...పారిశుధ్య కార్మికుల ఆవేదన.. వెంటనే చెల్లించాలని డిమాండ్



**ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్ జూలై 25,**సిర్పూర్: మండలం పారిగాం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిరోజూ గ్రామ పరిశుభ్రత కోసం విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వేతనాలు అందక కుటుంబాల పోషణ భారంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల విషయమై గ్రామ కార్యదర్శిని సంప్రదించినప్పటికీ స్పష్టమైన సమాధానం లభించడం లేదని కార్మికులు ఆరోపించారు. జీతాల చెల్లింపులో జాప్యానికి గల కారణాలపై అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని తెలిపారు. గ్రామ పరిశుభ్రతను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొన్నారు. బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు జాప్యానికి గల కారణాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కార్మికులు, గ్రామస్తులు కోరారు.ం

# ఈనెల 27న ఎస్టీ గురుకులల్లో స్పాట్ కౌన్సిలింగ్...

- కిన్నెరసాని డ్యాం గురుకుల ప్రిన్సిపల్ శ్యాం కుమార్...



**పాల్వంచ మండలం, ప్రజావాణి న్యూస్ జూలై 26,..** తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ ఆధ్వర్యంలో 2026, 2027 విద్యా సంవత్సరానికి గాను సంబంధించిన 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నారని కిన్నెర సాని డ్యాం గురుకుల ప్రిన్సిపల్ శ్యామ్ కుమార్ తెలిపారు. ఈనెల 27న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రీజినల్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నారని ప్రిన్సిపాల్ శ్యాం కుమార్ తెలిపారు. అరవత, ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులు సంబంధిత ప్రాంతీయ సమన్వయకర్త కార్యాలయం సంప్రదించి అవసరమైన వివరాలు తెలుసుకోవాలన్నారు. కౌన్సిలింగ్ కు హాజరు కావాలన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు

# శివ్వారంలో మిషన్ భగీరథ పైపులైన్ వివాదంపై అదనపు కలెక్టర్ విచారణ

- పైపులైన్ వేలంపై కలెక్టర్‌కు ఫిర్యాదు
- గ్రామస్తుల సమక్షంలో పైపులైన్ వాడకంపై నిషేధం.. ఏకగ్రీవ తీర్మానం



**జైపూర్, జూలై 25 ,ప్రజావాణి:**మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని శివ్వారం గ్రామపంచాయతీ పరిధిలో మిషన్ భగీరథ పైపులైన్ వేలం వివాదంపై శనివారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. గ్రామంలో తాగునీటి సరఫరా కోసం గోదావరి నది నుండి ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైపులైనును స్థానిక సర్పంచ్ అక్రమంగా వేలం వేశారంటూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు అందాయి. కలెక్టర్ ఆదేశాల మేరకు స్పందించిన అదనపు కలెక్టర్ శనివారం శివ్వారం గ్రామపంచాయతీని సందర్శించారు. అనంతరం అధికారులతో కలిసి గోదావరి ఒడ్డున ఉన్న మిషన్ భగీరథ పైపులైన్‌ను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు , గ్రామ ప్రజల సమక్షంలో అదనపు కలెక్టర్ సుదీర్ఘ విచారణ జరిపారు. వివాదాస్పదంగా మారిన ఈ పైపులైనును ఇకపై ఎవరూ కూడా ఉపయోగించకూడదని ఆయన స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు.. భవిష్యత్తులో ఈ పైపులైన్‌ను ఎవరూ వాడటానికి వీల్లేదని గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా ఆమోదించి, తీర్మానం చేశారు. ఈ విచారణా కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వరరావు, మిషన్ భగీరథ ఈఈ వెంకటేశ్వర్, డీఈఈ కిరణ్, జైపూర్ ఎంపీడీవో జి.సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు, మిషన్ భగీరథ ఏఈ ఎన్. రాజమల్లయ్య, గ్రామ సర్పంచ్ అంజన్ గౌడ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సృజన, గ్రామ పెద్దలు ,జైపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చల్లా విశ్వంబర్ రెడ్డి , పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా నూతన పదాధికారుల సన్మానం

- పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి
- ఎంపీ రఘునందన్ రావు



**ప్రజావాణి,నంగునూరు, జూలై 25:**అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు బీజేపీ సిద్ధిపేట జిల్లా నూతన పదాధికారులకు సూచించారు. ఇటీవల సిద్ధిపేట జిల్లా నూతన కమిటీని ప్రకటించిన నేపథ్యంలో జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు (పదాధి కారులు) మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావును హైదరాబాద్ లోని ఆయన నివాసంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా వారిని రఘునందన్ రావు సన్మానించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా పదాధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కార్యకర్తల సమన్వయంతో పనిచేస్తే పార్టీకి మరింత ఆదరణ లభిస్తుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, దేశ ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో కూడా బీజేపీ రోజురోజుకు బలోపేతం అవుతోందని, రాబోయే రోజుల్లో పార్టీ మరింత ప్రజాదరణ పొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పదాధికారులు పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త పార్టీకి అంబాసిడర్‌లా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలని పిలుపునిచ్చారు. జిల్లా పదాధికారులు మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు విభీషణ్ రెడ్డి, ఖమ్మం వెంకటేశం, నత్తి మల్లేశం, ఉపాధ్యక్షులు తొడుపునూరి వెంకటేశం, సుభాష్ రెడ్డి, కొత్తపల్లి వేణుగోపాల్,బాల్ రెడ్డి, భాగ్యలక్ష్మి, కుమార్ గౌడ్, కార్యదర్శులు వాసరి యాదమల్లు, బాబు, వెంకట్ గౌడ్, సురేశ్, కార్యాలయ కార్యదర్శి గుండ్ల జనార్దన్, మీడియా కన్వీనర్ గోనె మార్కండేయులు, సోషల్ మీడియా ఇన్చార్జి శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీక్‌పై నిరసన.. రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన ఏఐపీసీ




**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 25:**ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ ఏ ఐ పి సి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కమ్మగోని చౌదరి గౌడ్ నాయకత్వంలో నీట్ (నీట్ ) పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ, కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే పేపర్ లీక్‌లను పూర్తిగా అరికట్టాలని, పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, నిష్పక్షపాతాన్ని ప్రభుత్వం నిర్ధారించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలిపే ప్రజాస్వామ్య స్వరాలను అణచివేయకుండా, శాంతియుత నిరసన హక్కును గౌరవించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తే దేశ భవిష్యత్తని పేర్కొంటూ, వారికి న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు భారతి దేవి, గ్రామ అధ్యక్షుడు కీర్తి హరీష్, సిరిసిల్ల శంకర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాల్వెన రవి, బొడ్డిపల్లి అశోక్, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నెరువట్ల రామస్వామి, గడ్డం సాయి, గుర్రాల రాజు, సదానందం, రాజు, పోగుల తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని నిరసనకు సంఘీభావం తెలిపారు. గమనిక: మీరు పేర్కొన్న వచనంలో "రాహుల్ గాంధీ అరెస్టు" అని ఉంది. ఇది వార్తాపరంగా ప్రచురించే ముందు సంబంధిత తేదీ, సంఘటన, అధికారిక వివరాలను ఒకసారి ధృవీకరించడం మంచిది.

# దళిత బీజేపీ కౌన్సిలర్ షాపు కూల్చివేతపై జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్...


- వేములవాడ ఘటనపై కలెక్టర్ , ఎస్పీ, దేవాదాయ కమిషనర్‌కు నోటీసులు..
- 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు..
- బాధితుడి ఫిర్యాదుపై కమిషన్ చర్యలు...




**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 జులై 2026**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో దళిత బీజేపీ కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం షాపు కూల్చివేత ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్ స్పందించింది. ఘటనను తీవ్రంగా పరిగణించిన కమిషన్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌లకు నోటీసులు జారీ చేసింది. షాపు కూల్చివేతకు సంబంధించిన పూర్తి వివరాలు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు, బాధితుడి ఫిర్యాదుపై విచారణ పురోగతి తదితర అంశాలతో కూడిన సమగ్ర నివేదికను 15 రోజుల్లోగా సమర్పించాలని సంబంధిత అధికారులను కమిషన్ ఆదేశించింది. గత నెలలో వేములవాడ 17వ వార్డు బీజేపీ కౌన్సిలర్, దళిత నాయకుడు కొండ్లెపు ముత్యం నిర్వహిస్తున్న షాపును ఆలయ అధికారులు, సిబ్బంది తొలగించిన విషయం తెలిసిందే. తాను దళితుడిననే కారణంతోనే కక్షపూరితంగా తన షాపును లక్ష్యంగా చేసుకుని కూల్చివేశారని ముత్యం ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు. దీంతో గత నెల 20న జాతీయ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించారు. ఫిర్యాదును పరిశీలించిన కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్ సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, ఘటనపై పూర్తి వివరణతో కూడిన నివేదికను 15 రోజుల్లోగా అందజేయాలని ఆదేశించారు. శనివారం 17వ వార్డు కౌన్సిలర్ కొండ్లెపు ముత్యం, బిజెపి కౌన్సిలర్ తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండ్లెపు ముత్యం మాట్లాడుతూ గత నెల రోజులుగా షాపు ఖాళీ చేయాలని ఆలయ అధికారులు, సిబ్బంది ప్రతిరోజూ వచ్చి వేధింపులకు గురి చేశారని బాధితుడు ఆరోపించారు. నెల 4వ తేదీన డీఈఓ భాస్కర శర్మ ఆధ్వర్యంలో సుమారు 20 మంది అధికారులు, సిబ్బంది వచ్చి తన షాపును పూర్తిగా ధ్వంసం చేసి సుమారు రూ.1 లక్ష మేర నష్టం కలిగించారని తెలిపారు. అనంతరం మీడియాకు "ల్యాండ్ ప్రొటెక్షన్ విభాగం" పేరుతో దేవాలయం ముందు ఆక్రమణ తొలగించామని ప్రకటించారని, అయితే ఆ విభాగాన్ని ఎవరు ఏర్పాటు చేశారో, ఏ అధికారుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారో స్పష్టత లేదని, అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. 2020లో శుభ్రం వెల్ఫేర్ సొసైటీ సునీల్ మిశ్రా అనే వ్యక్తి సులభ్ కాంప్లెక్స్‌ను మున్సిపాలిటీ ఒప్పందం ద్వారా కేటాయించిందని, ఆ స్థలం మున్సిపల్ పరిధిలోనే ఉందని పేర్కొన్నారు. దేవాలయానికి సంబంధం లేని స్థలాన్ని దేవాలయ భూమిగా పేర్కొంటూ ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా షాపు తొలగించారని ఆరోపించారు. మోచి కులం పేరుతో అవమానించారని, దళితుడిననే కారణంతో కక్షసాధింపుకు పాల్పడి, కులం పేరుతో దూషించడంతో పాటు ఆర్థికంగా నష్టపరిచారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. 16వ వార్డు కౌన్సిలర్ వంగల శ్రీనివాస్ మాట్లాడుతూ, గత నెలలో 20 నుంచి 30 మంది ఆలయ అధికారులు, సిబ్బంది షాపు వద్దకు వచ్చి ఖాళీ చేయాలని బెదిరింపులకు పాల్పడ్డారని, తమ సమక్షంలోనే దౌర్జన్యానికి దిగారని తెలిపారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్, డీఎస్పీ, పట్టణ పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆలయ ఈవోపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. దీంతో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచంద్రను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, దేవాదాయ శాఖ కమిషనర్‌కు నోటీసులు జారీ చేసి, 15 రోజుల్లో కేసు నమోదు, విచారణ, బాధితుడికి నష్టపరిహారం అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించినట్లు వంగల శ్రీనివాస్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు మైలారం శ్రీనివాస్, నాయకులు బోనాల శివ, మామిండ్ల లక్ష్మీరాజ్యం తో పాటు తదితరులు ఉన్నారు.

# బోడుప్పల్ లో ప్రభుత్వ భూమి కబ్జా..?

- దాదాపు పదేళ్లుగా షెడ్లు నిర్మించి కిరాయిలతో హవా..
- బంగారు మైసమ్మ దేవాలయం చైర్మన్ బోబ్బల లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులపై ఆరోపణలు
- ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని హైడ్రాకు కాంగ్రెస్ పార్టీ నేతల ఫిర్యాదు





మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సర్వే నంబర్ 262లో సుమారు రూ.20 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని బంగారు మైసమ్మ దేవాలయం చైర్మన్ బోబ్బల లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు అక్రమంగా కబ్జా చేశారని ఆరోపణలు వెల్లువెత్తాయి. దాదాపు పదేళ్లుగా ఆ స్థలంలో షెడ్లు నిర్మించి అద్దెలు వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపిస్తూ బాధితులు హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.

**మేడిపల్లి జూలై 25(మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో సర్వే నెంబర్ 262 లో కబ్జాలో ఉన్న సుమారు 20 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పులకండ్ల బాల్ రెడ్డి, పోగుల వీరారెడ్డి లు హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ మేరకు వారు బోడుప్పల్ లో విలేకరుల సమావేశంలో ప్రభుత్వ భూమి కబ్జా వివరాలను వెల్లడించారు.బోడుప్పల్ లోని సర్వే నెంబర్ 262 లో సుమారు అర ఎకరం విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూమిని బంగారు మైసమ్మ దేవాలయం చైర్మన్ బోబ్బల లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు అక్రమంగా ఆక్రమించి తమ ఆధీనంలోకి తీసుకున్నారని ఆరోపించారు.అనంతరం ఆ స్థలంలో భారీ షెడ్లు నిర్మించి దాదాపు పదేళ్లుగా అద్దెలు వసూలు చేస్తూ వ్యక్తిగత ఆదాయం పొందుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న భూమిని ఆక్రమించి వాణిజ్య అవసరాలకు వినియోగించడం వల్ల ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతోందని ఫిర్యాదుదారులు ఆరోపించారు.సర్వే నంబర్ 262కు సంబంధించిన రెవెన్యూ రికార్డులు,ఇతర అధికారిక పత్రాలను పరిశీలిస్తే ఆక్రమణల వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు.ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని,అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించాలని,ప్రభుత్వ భూమిని ఆక్రమించి అద్దెలు వసూలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్‌ను పోగుల వీరారెడ్డి,పులకండ్ల బాల్‌రెడ్డి తమ ఫిర్యాదులో కోరారు.ఈ ఫిర్యాదు నేపథ్యంలో హైడ్రా, రెవెన్యూ శాఖలు ఎలాంటి చర్యలు చేపడతాయన్నది స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.అదేవిధంగా సర్వే నంబర్లు 31,32.33.34 లే అవుట్ ప్రకారం పట్టాదారులు గ్రామ కంఠం నక్షలో ఉన్న బోడుప్పల్ నుంచి చర్లపల్లికి వెళ్ళే రహదారి స్థలాన్ని పూర్తిగా ఆక్రమించుకుని తమ భూమిలోకి కలుపుకొని ప్రహరి గోడను నిర్మించి అక్రమంగా రేకుల షెడ్డులు నిర్మించి కొన్ని సంవత్సరాలుగా దుకాణాలను కిరాయికిచ్చి లక్షలాది రూపాయలను సొమ్ముచేసుకుంటున్నారన్నారు.కోట్ల రూపాయల విలువచేసే ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేసుకుని కొన్ని సంవత్సరాలుగా అనుభవిస్తున్న బొబ్బల లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకొని,కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధీనం చేసుకోవాలని వారు అధికారులకు విజ్ఞప్తి చేశారు.సర్వే నంబర్ 262లో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్టు తమవద్ద పూర్తి స్థాయిలో ఆధారాలు న్నాయని వారు వెల్లడించారు.స్థానికంగా ఉండే కొంతమంది పెద్దల అండతో బొబ్బాల లక్ష్మారెడ్డి చేస్తున్న భూకబ్జా వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూమిని పరిరక్షించి ప్రజోపయోగకార్యక్రమాలకు వినియోగించాలని పులకండ్ల బాల్ రెడ్డి. పోగుల వీరారెడ్డిలు కోరారు.

# చింతలపాలెంలో భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు

- శివాలయం, బొడ్రాయి ముత్యాలమ్మ అమ్మవారికి మహిళల జలాభిషేకాలు
- ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక పూజలు
- హాజరైన రాజకీయ, ఆలయ ప్రముఖు





**చింతలపాలెం, జులై 25 (ప్రజావాణి):**తెలుగు సంవత్సరంలో వచ్చే మొదటి పండుగ 'తొలి ఏకాదశి' పర్వదినాన్ని పురస్కరించుకుని చింతలపాలెం మండల కేంద్రంలో వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. శనివారం స్థానిక శివాలయం, బొడ్రాయి ముత్యాలమ్మ దేవాలయాలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవతలకు ప్రత్యేక జలాభిషేకాలు నిర్వహించారు. ఓం నమః శివాయ నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు బాగుండాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. అలాగే వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, సమాజ శ్రేయస్సు కలగాలని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ జలాభిషేక మహోత్సవం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, భక్తిని, ఐకమత్యాన్ని మరియు ధార్మిక విలువలను మరింత బలోపేతం చేస్తుందని గ్రామస్థులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, దేవాలయం చైర్మన్ కారంగుల హుస్సేన్, ఆలయ అర్చకులు మహేష్ శర్మ, లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారితో పాటు ప్రముఖ నాయకులు మల్ రెడ్డి కృష్ణారెడ్డి, టీజేఎస్ వెంకటరెడ్డి, వీరంరెడ్డి మోహనరెడ్డి, చిలక యేసు మరియు స్థానిక మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# మల్లన్నపాలెం గ్రామంలో నూతన వివో బిల్డింగ్ (డ్వాక్రా మహిళా సమైక్య భవనం) శంకు స్థాపన కార్యక్రమం..

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య మేగడ శ్రీనివాస్ యాదవ్ మల్లెల అజయ్ రామకృష్ణ





**మన ప్రజావాణి మధిర ఆర్ సి జూలై 25:**తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు నూతన డ్వాక్రా మహిళ సమైక్య భవనమునకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపూడి బుచ్చిరామయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మీగడ శ్రీనివాస్ యాదవ్,మల్లెల అజయ్,మాజీ సర్పంచ్ ఑ మండల నాయకులు చిలకల రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ నాగ హుస్సేన్ ఖాన్, ఉపాధ్యక్షులు ఏనబోయిన ముత్తయ్య ,గ్రామ సర్పంచ్ కోలేటి వెంకటేశ్వర్లు,ఉప సర్పంచ్ పరిటాల లింగయ్య, పంచాయతీ రాజ్ఏ ఈ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి జయశ్రీ, ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ,మాజీ సర్పంచులు కోలేటి నాగేశ్వరరావు, మాజీ నీటి సంఘాల అధ్యక్షులు నంజాల నరసింహారావు,మాజీ సర్పంచ్ చిర్రా వెంకటేశ్వర్లు, దేవదాయ చైర్మన్ కోలేటి శ్రీనివాసరావు,మాజీ ఉప సర్పంచ్ షేక్ రహింతుల్లా, నాయకులు కోలేటి జానకిరామ్,నోముల నాగేశ్వరరావు,ఎలగాల శ్రీనివాసరావు,చిలకల ఉపేందర్ ,కోలేటి నాగయ్య, బాబు, షేక్ నాగుల్ మీరు, షేక్ ఖాజా,పరిటాల రమేష్, గ్రామ దీపిక షేక్ హుస్సేన్ బి (ఉష), వివో అధ్యక్షురాలు నెల్లూరి శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్ రొయ్యల భద్రయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అమీన్పూర్‌లో రూ.80 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం

- ఆర్‌ఆర్ హోమ్స్, ఎస్ఎస్ అపార్ట్‌మెంట్, దుర్గా హోమ్స్ కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ శంకుస్థాపన





**అమీన్పూర్, జూలై 25 (ప్రజావాణి):** అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం అమీన్పూర్ డివిజన్‌లోని ఆర్‌ఆర్ హోమ్స్, ఎస్ఎస్ అపార్ట్‌మెంట్, దుర్గా హోమ్స్ కాలనీల్లో రూ.80 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు.అమీన్పూర్‌లో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పైప్‌లైన్ విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, సీసీ రోడ్ల నిర్మాణం వంటి పనులను దశలవారీగా చేపడుతున్నామని వెల్లడించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పించి, అమీన్పూర్‌ను ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ చంద్రకళ గోపాల్, కృష్ణ, ప్రమోద్ రెడ్డి, జగదీష్, బిజిలి రాజు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, దాసు, యువ నాయకుడు తుమ్మల రుశ్వంత్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో ఘనంగా జరిగిన బీరన్న బోనాలు



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**ఎల్కతుర్తిలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా గొల్ల కురుమలు బీరన్న గుడికి బోనాలు,పళ్ళు,యాటలను సమర్పించిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు ప్రతి సంవత్సరం జరుపుకునే విధంగా ఈ సంవత్సరం మాకు వర్షాలను ఇవ్వండి పాడిపంటలు పండే విధంగా మొక్కుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గుడి పూజారి గోపి బిక్షపతి,కుల పెద్దమనుషులు సంఘం అధ్యక్షులు అల్లి సమ్మయ్య,గడ్డం రవి,కడారి వెంకన్న, కడారి రవి,ఐత శ్రీనివాస్,కోరి రాజ్ కుమార్, కడారి సురేందర్,అల్లి కుమార్,ముద్రపోయినా మల్లయ్య,పాక రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బూర్గంపాడు నూతన సూపరిండెంట్ (సి హెచ్ సి) గా డాక్టర్ జి. ప్రసాద్,..



**బూర్గంపాడు మండలం (ప్రజావాణి) న్యూస్ జులై 25,..** బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సిహెచ్ సి) గా డాక్టర్ జి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. గత రెండేళ్లుగా సూపరిండెంట్ గా సమర్థవంతంగా సేవలందించిన డాక్టర్ ఎం ముకాంటేశ్వరావు పాల్వంచకు బదిలీ అయ్యారు. వారి స్థానంలో మత్తు వైద్య నిపుణుడైన డాక్టర్ జి ప్రసాదును బూర్గంపాడు మెడికల్ సూపర్డెంట్ గా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎం ముక్కటేశ్వరావు అందించిన సేవలకు గాను సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ జి ప్రసాద్ అధికారికంగా, పూర్తిస్థాయి బాధ్యతలను స్వీకరించి మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తానని, అందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# వినూత్న బోధనకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

- ఉపాధ్యాయురాలు రేణుకకు రాష్ట్ర స్థాయి ప్రశంసాపత్రం



**బెజ్జంకి,జూలై 25 (ప్రజావాణి):**సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలం తలారివానిపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయురాలు రేణుకకు రాష్ట్ర స్థాయి ప్రశంసాపత్రం లభించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో వినూత్న బోధనా పద్ధతులను అమలు చేస్తూ, వారి సమగ్ర అభివృద్ధికి అంకితభావంతో సేవలందించినందుకు విద్యాశాఖ ఆమెను రాష్ట్ర స్థాయిలో గుర్తించి ఈ ప్రశంసాపత్రాన్ని అందజేసింది.ప్రస్తుతం నర్సింహులపల్లి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రేణుక, ఈ రాష్ట్ర స్థాయి గుర్తింపు తనకు మరింత బాధ్యతను పెంచిందనిపేర్కొన్నారు.తన సేవలను గుర్తించి ప్రశంసించిన విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సహచర ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల ముందు ఇంకుడు గుంతల నిర్మాణం

- ప్రతి లబ్ధిదారుడు తప్పకుండా ఇంకుడు గుంత నిర్మించుకోవాలి...!
- సర్పంచ్ సామల్ల దేవరాజ్



**వీర్నపల్లి జూలై 25 ప్రజావాణి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా, మంజూరైన ప్రతి ఇందిరమ్మ ఇంటి ముందు ఇంకుడు గుంత నిర్మించాలని గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ ఆధ్వర్యంలో శనివారం రోజుకంచర్ల గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణ పనులను సర్పంచ్ ప్రారంభించారు. సర్పంచ్ సామల్ల దేవరాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లపై పడే వర్షపు నీటిని వృధా చేయకుండా భూమిలోకి ఇంకించడం. దీనివల్ల భూగర్భ జలాలు పెరిగి, లబ్ధిదారులకు స్వచ్ఛమైన తాగునీరు అందుతుంది.ఇల్లు ఇంకుడు గుంత రెండూ కలిస్తేనే సంపూర్ణ ఇందిరమ్మ ఇల్లు అవుతుందని, ప్రతి లబ్ధిదారుడు ఈ నిబంధనను పాటించాలని సర్పంచ్ కోరారు.ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉద్యమానికి ఫలితం.. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాపై ఎంపీ

- గడ్డం వంశీకృష్ణ స్పందన



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి:జులై 25**దేశవ్యాప్తంగా గత నెల రోజులుగా విద్యార్థులు, యువత చేపట్టిన ఉద్యమ ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈ పరిణామాన్ని భారత యువత సాధించిన విజయంగా ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, "ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదు. తమ హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడిన భారతీయ యువత సాధించిన విజయం. యువత ఒక లక్ష్యం కోసం ఐక్యంగా ఉద్యమిస్తే ఎంతటి ప్రభుత్వమైనా స్పందించక తప్పదని ఈ పరిణామం నిరూపించింది" అని అన్నారు.కేంద్ర ప్రభుత్వ వైఖరిపై విమర్శలు చేసిన ఆయన, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు, హక్కులకు భంగం కలిగించే చర్యలు పునరావృతమైతే యువతతో కలిసి మరోసారి ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.చివరగా దేశవ్యాప్తంగా ఉద్యమించిన విద్యార్థులు, యువతకు అభినందనలు తెలియజేస్తూ "జై హింద్.. జై భారత్!" అని పేర్కొన్నారు.గమనిక: ఈ ప్రకటనలో పేర్కొన్న "కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా" అంశాన్ని వార్తగా ప్రచురించే ముందు అధికారికంగా ధృవీకరించడం అవసరం.

# రోడ్డు,పార్కు కాంపౌండ్ వాల్ పరిరక్షణకు కృషి చేయాలి

- బోడుప్పల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్‌కు రాజలింగం కాలనీ సంక్షేమ సంఘం వినతి



**మేడిపల్లి జూలై 25( మన ప్రజావాణి)** రాజలింగం కాలనీ ఫేజ్-1లో రోడ్డు అభివృద్ధి,పార్కు పరిరక్షణకు కృషి చేయాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో రహదారి సమస్యలతో పాటు పార్కు కంపౌడ్ వాల్ తో స్థల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి,సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ సందర్భంగా బొమ్మక్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ కాలనీ వాసుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,రోడ్డు అభివృద్ధి,పార్కు పరిర క్షణకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.కాలనీ అభివృద్ధికి అవసరమైన చర్యల కోసం స్థానిక ప్రజలతో కలిసి ముందుకు సాగుతానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పి.మల్లేష్, రవి,బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బైరపూర్ విఠలేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



**బీర్కూర్ మండలం ప్రజావాణి ప్రతినిధి:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని బైరపూర్ గ్రామంలోని శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో రద్దీ నెలకొంది. భక్తుల రాకపోకలతో బైరపూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని పండుగ వాతావరణంలో కళకళలాడింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తాగునీరు, క్యూలైన్లు తదితర అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులు శ్రీ విఠలేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ కుటుంబాల సుఖశాంతి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలగాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# గోదావరి నది తీరాన్ని పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 25, ప్రజావాణి:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మంథని గోదావరి తీరానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ గారు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.భక్తుల సౌకర్యార్థం తాగునీటి సదుపాయం, వాటర్ షవర్స్, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత చర్యలు చేపట్టడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు. భక్తులకు అన్ని విధాలా సౌకర్యాలు కల్పించేలా మున్సిపల్ యంత్రాంగానికి పలు సూచనలు చేశారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు యెల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని గోదావరి తీరాన్ని సుమారు రూ.20 కోట్ల వ్యయంతో అత్యాధునిక మహాప్రస్థానంగా అభివృద్ధి చేసి, ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా రూపొందిస్తామని తెలిపారు.అలాగే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, అభివృద్ధి, సంక్షేమం మరియు ప్రజల మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు జంభోజు సమ్మయ్య, లైశెట్టి రాజు, గుండా రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ అభివృద్ధికి మౌలిక వసతులు కల్పించాలి

- మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన మెట్టు శ్రీధర్



**పటాన్‌చెరు, జూలై 25 (ప్రజావాణి):** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న మౌలిక సమస్యలను తక్షణమే పరిష్కరించి, పరిశుభ్రమైన, హరిత, ఆధునిక మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.ఈ మేరకు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఆయన, మున్సిపాలిటీలో ఇంటి నంబర్ల కేటాయింపులో ఉన్న అస్పష్టత, పునరావృత నంబర్లు, నంబర్లు లేకపోవడం వంటి సమస్యలను ప్రత్యేక సర్వే ద్వారా శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. అలాగే ప్రతి వార్డులో క్రమబద్ధమైన చెత్త సేకరణ, మొక్కల పెంపకం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు చేపట్టి ఇస్నాపూర్‌ను ప్లాస్టిక్ రహిత, పరిశుభ్రమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని సూచించారు.వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్న కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని, ప్రతి వార్డు లేదా కాలనీలో పార్కులు, వాకింగ్ ట్రాక్‌లు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కొత్త కాలనీలు, కొత్తగా నిర్మించిన ఇళ్లకు మున్సిపల్ తాగునీటి పైప్‌లైన్ విస్తరణ చేపట్టి త్వరితగతిన కనెక్షన్లు మంజూరు చేయాలని కోరారు.ఇస్నాపూర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని మెట్టు శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా తొలి ఏకాదశి



**ప్రజావాణి,నెల్లికుదురు /ఇనుగుర్తి:** శ్రీమహావిష్ణువు అత్యంత ప్రీతికరమైన తొలి ఏకాదశి హిందూ సాంప్రదాయంలో ఎంతో పవిత్రమైన ఏకాదశిలలో ఒకటి కావడంతో శనివారం నెల్లికుదురు ఇనుగుర్తి మండల కేంద్రాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. నెల్లికుదురు లోని శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయాన్ని భక్తులు సందర్శించుకోవడంతో రద్దీగా మారింది. నెల్లికుదురు శ్రీ గోదా రంగనాయక స్వామి, ఇనుగుర్తి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై మూలవిరాట్ కు అభిషేకాలు,అర్చనలు,పూజలు చేశారు.చాలామంది భక్తులు ఇతర పవిత్ర విష్ణు ఆలయాలకు రామాలయాలకు తరలి వెళ్లారు.తొలి ఏకాదశి రోజు భక్తులు విష్ణు సహస్రనామం శ్రీమద్భగవద్గీత విష్ణు అష్టోత్తర శతనామావళి, ఓం నమో నారాయణ మంత్రం వంటివి పారాయణం చేశారు. విష్ణు కథలను చదివి భజనలు చేశారు. ఉపవాస దీక్షలు పాటించారు.

# హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ గుడిసెఇండ్లు పరిశీలన..



**ప్రజావాణి,నెల్లికుదురు:** మండల కేంద్రం నెల్లికుదురు లోని పూరి గుడిసెలు రేకుల ఇండ్లను హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ స్థానిక ఎంపీడీవో సింగారపు కుమార్ తో కలిసి శనివారం సందర్శించి పరిశీలించారు. గతంలో జరిగిన ప్రజా పాలన పురస్కరించుకొని నెల్లికుదురులో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పూరి పూరి గుడిసెలు,రేకుల ఇండ్లను హౌసింగ్ ఇంజనీర్ ఇంటింటికి తిరిగి ఇండ్ల పరిస్థితిపై ఆయా కుటుంబాలతో మాట్లాడి, వివరాలు సేకరించి, పూర్తిస్థాయిలో ఆరా తీశారు.వివరాలను అడిగి తెలుసుకున్నారు.సంబంధ గుడిసెలు రేకుల ఇండ్లను గతంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి, గ్రామైక్య సంఘాల వి ఓ లు, గెజిటెడ్ అధికారులు సందర్శించి పరిశీలించి నివేదికను అందజేయడంతో వీటిపై హౌసింగ్ చీఫ్ ఇంజనీరు విజిట్ చేశారు. కార్యక్రమంలో హౌసింగ్ టివి అబ్దుల్ హకీం,ఎ ఈ అనిల్ పంచాయతీ కార్యదర్శి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయంగా చెట్లు నరికిన వారిని కఠిన చర్యలు తీసుకోవాలి...

- ఆందోళన చెందుతున్న సవర చీపురుపల్లి గ్రామం గిరిజన కుటుంబాలు
- బాధితులకు న్యాయము జరిగే వరకు పోరాటము తప్పదు..
- ఆంధ్ర ప్రదేశ్ రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్






**పలాస ప్రజావాణి ప్రతినిధి** కొన్ని సంవత్సరాలుగా ఎంతో శ్రమ, సమయం, డబ్బు వెచ్చించి పెంచుకున్న అరటి మొక్కలు, దానిమ్మ చెట్లు, పువ్వుల మొక్కలు, పైనాపిల్ మొక్కలు, జామ చెట్లు, కొబ్బరి చెట్లు, బొప్పాయి చెట్లు వంటి అనేక పంటలు, ఫలవృక్షాలను ఉద్దేశపూర్వకంగా నరికి వేయడం అత్యంత బాధాకరమనీ , చెట్లు నరికిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్ అన్నారు..ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మేలియాపుట్టి మండలం సవర చీపురుపల్లి గ్రామ గిరిజన కుటుంబాలు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు.. ఇందులో భాగంగా గిరిజన కుటుంబం తన శ్రమ, ఆశ, జీవనాధారాన్ని ఆ చెట్టులోనే చూస్తుంది. కానీ అలాంటి చెట్టును నరికివేయడానికి కొన్ని నిమిషాలు మాత్రమే సరిపోతాయి. ఒక చెట్టును నరికేయడం అంటే కేవలం ఒక మొక్కను తొలగించడం కాదు, ఒక కుటుంబం జీవనోపాధిపై దాడి చేయడమనీ అన్నారు..
ఇలా ఇతరుల ఆస్తిని ధ్వంసం చేయడం నైతికంగా, సామాజికంగా, చట్టపరంగా కూడా సమర్థించదగిన చర్య కాదు. చెట్లు రైతుకు లేదా కుటుంబానికి ఆదాయ వనరు మాత్రమే కాదు, పర్యావరణానికి ప్రాణాధారం కూడా. వాటిని ధ్వంసం చేయడం వల్ల కుటుంబాలకు తీవ్రమైన ఆర్థిక నష్టం కలగడంతో పాటు ప్రకృతికి కూడా అపారమైన హాని జరుగుతుందిఈ సంఘటనలో సవర పాపారావు, సవర జోగారావు, సవర విజయకుమార్, సవర బీమారావు, సవర పార్వతి, సవర పుణ్యావతి, సవర సాయమ్మ, సవర వెంకట్రావు చెట్లు, మొక్కలు నరికివేసిన వ్యక్తులుగా ఆరోపణలు ఉన్నాయని కోనేరు రమేష్ అన్నారు . ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా, సమగ్రంగా విచారణ జరిపి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం చట్టప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు, గ్రామస్తులు కోరుతున్నారు.భూ వివాదం లేదా ఇతర ఏవైనా విభేదాలు ఉన్నా, వాటిని చట్టబద్ధమైన మార్గంలో సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలి. కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని చెట్లు, పంటలు, తోటలను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విరుద్ధం. ఇటువంటి చర్యలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా, బాధిత కుటుంబాల్లో భయాందోళనలు సృష్టిస్తాయి.ముఖ్యంగా గిరిజన కుటుంబాలు ఎన్నో సంవత్సరాలుగా పెంచుకున్న ఫలవృక్షాలను నరికివేయడం వారి జీవనాధారంపైనే దాడి చేసినట్లే. ఇలాంటి చర్యలను ఏమాత్రం ఉపేక్షించరాదు. చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని అమలు చేస్తూ, బాధ్యులెవ్వరైనా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.అందువల్ల సంబంధిత రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారులు ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తగిన నష్టపరిహారం అందించాలి. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించి, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యార్థులకు మౌలిక సౌకర్యాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం...

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 25 :** విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు , రుచికర మై ఆహారం , క్రీడా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం రోజు బీబీనగర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజీ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల , కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్య మైన , రుచికరమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను నేరుగా అడిగి తెలుసు కున్నారు. ఆహార పదార్థాల నాణ్యత , పరి శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కళాశాల కిచెన్ లోని కూరగాయలు , సరుకులు , వంట సామాగ్రి , గదులను పరి శీలించారు. పరిశుభ్రత ఎ, శానిటేషన్ ప్రమాణాలు సక్రమంగా పాటిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. ఆహార పదార్థాల నిల్వలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , విద్యార్థుల ఆరోగ్య పరి రక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలెక్టర్ ఆత్మీయంగా మాట్లాడారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు క్రీడా పరికరాలు (స్పోర్ట్స్ ఎక్విప్‌మెంట్) అందుబాటులోకి తీసుకు రావడంతో పాటు , జేఈఈ , నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన విద్యా పుస్తకాలు , శిక్షణ సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు విద్యలో ప్రతిభ కన బరచడంతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొని సమగ్ర వ్యక్తి త్వాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. క్రమశిక్షణ , పట్టుదలతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని , జిల్లాకి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు..ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎచ్ ఎమ్ డి ఏ రోజా చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యం లో పండ్ల మొక్కల పంపిణీ





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూలై 25, గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్ మెంట్ అథారిటీ హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ రోజా రాణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి ఉచితంగా 5 మొక్కలు 3 పండ్ల మొక్కలు ం 2 అలంకరణ, ఔషధ మొక్కలు పంపిణీ కార్యక్రమం శనివారం నాడు కూకట్పల్లి లో జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఫారెస్ట్రీ డైరెక్టర్ రోహిత గోపిడి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం 2026 లో భాగంగా హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్రీ హైదరాబాదు లో పచ్చదనాన్ని పెంచడం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించటం, భూగర్భ జలాలను సంరక్షించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ప్రజలను ముఖ్యంగా మహిళలను భాగస్వామ్యం చేస్తూ ఇంటికి 5 మొక్కలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోహత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా ఈ సంవత్సరం 16 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని పచ్చదనాన్ని రాష్ట్రంలో పెంపొందించడం కోసం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోజా రాణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మందలపు సాయిబాబు చౌదరి, హెచ్ఎండిఏ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ చక్రపాణి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రణీత్ కౌర్, రమేష్, రాణి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన చిల్కూర్ శ్రీ బాలాజీ ఆలయం



**చిల్కూర్, జూలై 25 (ప్రజావాణి):** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చిల్కూర్ శ్రీ బాలాజీ స్వామివారి ఆలయం శనివారం భక్తజన సందోహంతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే హైదరాబాద్ నగరంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తుల రాకతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, "గోవిందా... గోవిందా..." అనే భక్తుల నామస్మరణలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కళకళలాడింది.తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి దర్శనం సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. తాగునీరు, క్యూలైన్ల నిర్వహణ, ప్రసాద పంపిణీ వంటి సౌకర్యాలను కల్పించగా, పోలీసులు బందోబస్తు నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తుల రాక నిరంతరంగా కొనసాగడంతో చిల్కూర్ శ్రీ బాలాజీ ఆలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో నిండిపోయాయి. తొలి ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనం కోసం తరలివచ్చిన భక్తులతో ఆలయం ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది.

# కేంద్ర మంత్రి రాజీనామా యువత, నీట్ విద్యార్థుల విజయమే

- నీట్ విద్యార్థులకు కేటీఆర్ మద్దతు ఫలించింది.
- బండి సంజయ్ వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి.
- ధర్మేంద్ర ప్రధాన్ తరహాలో బండి సంజయ్ కూడా రాజీనామా చేయాలి.
- తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ప్రెస్ మీట్



**సిరిసిల్ల, ప్రజావాణి** కేంద్ర మంత్రి రాజీనామా యువత, నిట్ విద్యార్థుల ఫలితమేనని బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మాట్లాడుతూ...కేంద్ర మంత్రి రాజీనామా చేయడం దేశ యువతతో పాటు నీట్ విద్యార్థుల విజయమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నీట్ విద్యార్థుల ఆందోళనకు మద్దతు తెలుపుతూ వారి డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారని గుర్తు చేశారు. కేంద్ర మంత్రి రాజీనామా చేయాలని కేటీఆర్ చేసిన డిమాండ్ నెరవేరిందని, నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. అదే సమయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఒకవైపు తన కుమారుడికి సంబంధించిన కేసు, మరోవైపు కరీంనగర్‌లో వరుస భారీ చోరీలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా కేటీఆర్‌పై విమర్శలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసినట్లుగానే, బండి సంజయ్ కూడా నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో బండి సంజయ్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇందిరా పార్క్ వద్ద నీట్ విద్యార్థులకు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేపట్టిన ధర్నాకు పెద్ద ఎత్తున తరలివచ్చిన యువతకు, యూత్ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, న్యాల కొండ రాఘవ రెడ్డి, కంబాల మల్లారెడ్డి, గుండ్లపల్లి పూర్ణచందర్, మ్యాన రవి, అడిచెర్ల సాయి, బూర బాలు, గంట్యాల శ్రీనివాస్, వేముల రాములు, లింగంపల్లి మధుకర్, పంగ రవి, కొండ శ్రీనివాస్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 79 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన

- మాజీ కార్పొరేటర్ బన్నాల గీత






**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై 25 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** 79 లక్షల రూపాయలతో పిస్తా హౌస్ నుండి విజ్ఞాన్ స్కూల్ వరకు సిసి రోడ్డు పనులు ప్రారంభంరాత్రయినా పగలైనా నిరంతరం ప్రజల శ్రేయస్సుకే ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల మాట ఇచ్చా పని చేయించి చూపించా బన్నాల బీరప్ప గడ్డ డివిజన్లోని జహీద్ నగర్ లో పిస్తా హౌస్ నుండి విజ్ఞాన్ స్కూల్ వరకు న్యూ ప్రశాంత నగర్ కాలనీలో రోడ్ నెంబర్ 3 సిసి రోడ్డు పనులను మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి అధికారులతో కలిసి రాత్రి 12:30 గంటలకు కూడా రాత్రి అని కూడా లెక్క చేయకుండా కాలనీ, బస్తీ వాసులతో కలిసి సి సి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ 79 లక్షల రూపాయల వ్యయంతో పిస్తా హౌస్ నుండి విజ్ఞాన్ స్కూల్ వరకు న్యూ ప్రశాంత్ నగర్ లో సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి అధికారులు కాలనీ బస్తీ వాసులతో పర్యవేక్షిస్తున్నామని, పిస్తా హౌస్ దగ్గర నిరంతరం ట్రాఫిక్ ఉండడం వలన సి సి రోడ్డు నిర్మాణ పనులు రాత్రిపూట 12 తర్వాత మొదలు పెట్టామని కాలనీవాసులకు ట్రాఫిక్ కి అంతరాయం కలగకూడదని ఈ చర్యలు చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు జహీద్ నగర్ అధ్యక్షులు ఫారూఖ్ ,ఓబేద్, మీమేష్ ,నాయక్ , శ్రీకాంత్ రెడ్డి, ఫసి , సునీల్,మేరాజ్, జూన్డ్ , న్యూ ప్రశాంత్ నగర్ అధ్యక్షులు బింగి శ్రీనివాస్, రవి, లు పాల్గొన్నారు.

# జూలై 26 న జరిగే రిజర్వేషన్ డే ను విజయవంతం చేద్దాం

- ఎల్కతుర్తి మండలం లోని సూరారం గ్రామంలో అంబేద్కర్ కూడలి వద్ద కరపత్ర ఆవిష్కరణ.
- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**ఎల్కతుర్తి, ప్రజావాణి:-**చత్రపతి సాహుజి మహారాజ్ జయంతి సందర్భంగా రిజర్వేషన్స్ డే సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో బహుజన సేన ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుచున్నది. దీనికి ముఖ్య అతిథిగా జస్టిస్ నగేష్ భీమపాక గౌరవ హైకోర్టు న్యాయమూర్తి ప్రత్యేక ఆహ్వానితులు చెక్కుడు ప్రభాకర్ సీనియర్ న్యాయవాది ,పెనుముల జగన్ మాజీ అధ్యక్షుల తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్,వక్తలు డాక్టర్ కదిరి కృష్ణ హైకోర్టు న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్ తెలంగాణ బార్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ బెల్లయ్య నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు తదితరులు వక్తలుగా రావడం జరుగుతుంది బీసీ కులాల విముక్తి పూలే సాహుజి మహారాజ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం దళిత క్రైస్తవుల సమస్యలు గత దశాబ్దన్నర కాలంగా భారతదేశంలో అణచివేయబడ్డ వర్గాలకు రాజ్యాంగం ప్రసాదించిన రిజర్వేషన్లు నిర్వీర్యం చేయబడ్డాయి 78 సంవత్సరాలు గడుస్తున్న భారత దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో ఏదో ఒక దగ్గర ఎస్సీ ఎస్టీ బీసీల పైన దళిత బడుగు బలహీన వర్గాల పైన దాడులు దౌర్జన్యాలు హత్యలు మర్డర్లు మానభంగాలు కులాహంకారాత్యాలు రాజకీయ హత్యలు మతపరమైన ఘర్షణలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో వివిధ ప్రాంతాలలో దాడులు జరుగుతుంది రోజు మహిళల మైనర్ బాలికలను అత్యాచారాలు చేయడం వాటిపైన ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని అటువంటి చర్యలకు పాల్పడుతున్న వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నాం .చత్రపతి సాహుజి మహారాజ్ 1874 సంవత్సరంలో జూన్ 26 మహారాష్ట్రలో జన్మించిన సాహు మహారాజు గారు 1894లో కొల్లాపూర్ చక్రవర్తి అధికారంలోకి వచ్చినారు తన ప్రభుత్వం ద్వారా 1902 సంవత్సరంలో దేశంలో మొదటిసారిగా వెనుకబడిన కులాలకు 50% రిజర్వేషన్లు అమలుపరిచిన 1901 లో జైన్ హాస్టల్ విక్టోరియా బఠారి హాస్టల్ ,1906 లో మహమ్మదీయ విద్యార్థుల హాస్టల్ 1908లో మిస్ క్లర్క్ హాస్టల్ ప్రారంభించిన రిజర్వేషన్ పితామహుడు ఛత్రపతి సాహు మహరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో బహుజనులు ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రధాన కారకు ఈరోజు నూటికి 85% గా ఉన్న ఈ బహుజనులు ఈ సమాజంలో మనుషులుగా జీవిస్తున్నారంటే విద్యా ఉద్యోగాలు చేస్తున్నారంటే దానికి కారణం సాహూజి కృషి ఫలితం బహుజన సేన ఆధ్వర్యంలో జులై 26న రిజర్వేషన్ డే ను ఘనంగా నిర్వహించే పూలే సాహుజి అంబేద్కర్ల ఆలోచన ఈ సమాజంలో తీసుకెళ్లడానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జులై 26 న సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పూలే సాహు అంబేద్కర్ ఆలోచనలే బీసీ కులాల విముక్తికి మార్గం అదేవిధంగా దళిత క్రైస్తవ సమస్యలపైన రిజర్వేషన్ల పైన చాల లోతైన చర్చ చేయడం జరుగుతుంది కావున విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు నిరుద్యోగులు, కవులు కళాకారులు,అంబేద్కర్ లిస్టులు,మహనీయుల ఆలోచన విధానం పై నడుస్తున్న విద్యావంతులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మొలుగురు రమేష్,మేకల బాబు ఉపసర్పంచ్,మారుపాక రవీందర్ 9వ వార్డు సభ్యులు పొన్నాల వినోద్ కుమార్ అంబేద్కర్ సంఘం నాయకులు,మేకల కిషన్ అంబేద్కర్ నాయకులు, మణుగూరు జేమ్స్,గడిపె ప్రశాంత్ ,మేకల శంకర్,మణుగూరు భాస్కర్,మేకల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా పశుపతినాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు

- వర్షాలు కురవాలని విశేష పూజలు -- భక్తులతో కిటకిటలాడిన దేవస్థానం
- విశేష పూజలు నిర్వహించిన అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి





**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-**హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్లభాపురం గ్రామంలో వెలసిన శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం అత్యంత వైభవంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా స్వామివారికి వేదమంత్రోచ్చారణల నడుమ పంచామృత రుద్రాభిషేకాలు,బిల్వార్చన, సామూహిక అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ తొలి ఏకాదశి రోజున పరమశివుని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖశాంతులు చేకూరుతాయని తెలిపారు. రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని శ్రీ పశుపతినాథ స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భావన ఋషి,కోదండరమేష్,దగ్గు వెంకటేశ్వరరావు,ఉడుత నరసన్న, ఆంధ్రప్రభ ప్రవీణ్, రాకేష్,మహేందర్,తరుణ్, ఠాగూర్,రంజాన్, శ్రీనివాస్, సుశాంత్,విజయ,మమత, సౌందర్య,పూజ,ఆద్విక, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,మహిళలు, యువకులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించిన తొలి ఏకాదశి విశేష పూజలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# హాస్పిటల్ నిర్మాణం కోరకు కలెక్టర్ కు వినతిపత్రం






**వీర్నపల్లి జూలై 25 ప్రజావాణి:**వీర్నపల్లి మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోరకు కలెక్టర్ కు కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మండల నాయకులతో కలసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది గత కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉన్న సమయంలో (పి హెచ్ సి) నిర్మాణానికి భూమి కేటాయించి భూమి పూజా కూడా జరిపించారాని పని ప్రారంభించడానికి నిధులు లేక కంట్రాక్టర్ పని ప్రారంభించలేదని ప్రస్తుతం హాస్పిటల్ నిర్మాణ పనులు జరిగేలా చూడాలని ప్రజల ఆరోగ్య సమస్యలు దృష్టిలో ఉంచుకొని మారుమూల వీర్నపల్లి మండల ప్రజలకు ప్రభుత్వ వైద్యం చేరువ అయ్యేలా చూడాలని కలెక్టర్ ను కొరుతూ వినతిపత్రం అందజేశారు కార్యక్రమంలో జోగుల కాంతయ్య తదితరులు ఉన్నారు

# ఎస్సీ, ఎస్టీ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

- వచ్చే సమావేశం నాటికి సమస్యలు పరిష్కరిస్తామని హామీ





**మన ప్రజావాణి చౌడేపల్లి: జూలై 25** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలంలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని, గత సమావేశంలో వచ్చిన సమస్యల్లో ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని చౌడేపల్లి మండల తహసీల్దార్ పార్వతి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం మండల కార్యాలయంలో తహసీల్దార్ అధ్యక్షతన నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి అధికారులు, కమిటీ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గత సమావేశంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి వచ్చిన సమస్యల్లో ఎన్ని పరిష్కరించబడ్డాయి, ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే అంశాలపై సంబంధిత శాఖల అధికారులను తహసీల్దార్ ఆరా తీశారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, కుల సంఘాల నాయకులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా స్మశానవాటికలకు వెళ్లే దారులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రస్తావించారు. అలాగే తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం తదితర ప్రజా సమస్యలను కూడా వివరించారు. సమావేశంలో ప్రస్తావించిన అన్ని సమస్యలను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి, దశలవారీగా పరిష్కరించే చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి, స్పెషల్ ఆఫీసర్ మస్తాన్ వలి, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మోనా మోహన్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి పవన్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి సంతోషి కుమారి, వివిధ శాఖల అధికారులు, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ క కమిటీ సభ్యులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# స్వర్ణగీరీషునికి లక్ష తులసి సహస్ర నామార్చన...





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 25:**తొలి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని శనివారం రోజు ఉదయం లక్ష తులసి సహస్ర నామార్చనను ఆలయ అర్చక బృందం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారి సన్నిధిలో అర్చక స్వాములు శాస్త్రోక్తంగా తులసీదళాలతో సహస్ర నామార్చనను నిర్వ హించి భక్తుల గోత్ర నామాలను సంకల్పంగా స్వీకరించి , శ్రీ వేంకటేశ్వర స్వామివారికి లక్ష తులసీదళాలతో భక్తి పూర్వకంగా అర్చన సమర్పించారు. తొలి ఏకాదశి పర్వదినాన నిర్వహించిన లక్ష తులసి సహస్రనామార్చనతో స్వర్ణగిరి దివ్యక్షేత్రం భక్తి పారవశ్యంతో అల రారింది. సేవలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదంగా లడ్డూ ప్రసాదం , పట్టు వస్త్రంను అందజేశారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య అనుగ్రహం సమస్త భక్తులపై సదా ప్రసరించాలని ఆలయ అర్చక స్వాములు ఆకాంక్షించారు.

# మారోజు జోగయ్య జ్ఞాపకార్థం నోట్ బుక్స్ పంపిణీ



**గరిడేపల్లి ప్రజావాణి జూలై 25 :**జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, పొనుగోడు నందు పూర్వ విద్యార్థి, నల్గొండ జిల్లా లో ప్రధానోపాధ్యాయులు గా పని చేస్తున్న మారోజు సుధాకర్ వారి సోదరుడు మారోజు శ్రీనివాస్ తమ తండ్రి మారోజు జోగయ్య జ్ఞాపకార్థం హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణి చేశారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ శకటికం వేణు పాల్గొని దాతలను అభినందించారు. విద్యార్థులు అందరు క్రమ శిక్షణ తో చదువుకొని ఉన్నత స్థాయి కి ఎదగాలని విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగిచారు. మారోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తమ తండ్రి ఆ రోజుల్లో విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత వల్ల తమ కుటుంబాల్లో ఇప్పుడు 40 మంది ప్రభుత్వ ఉద్యోగులు గా వున్నారు అని అన్నారు. పాఠశాల అభివృద్ధిలో తాము ఎల్లప్పుడు పాల్గొంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కట్ట శ్రీను, ప్రభాకర్,నిమ్మల శ్రీనివాసు, శ్రీనివాస్ నగేష్, రామ్ ప్రసాద్, జ్యోతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల వృత్యశీతర శిక్షణలో భాగంగా మూడవరోజు శిక్షణకు హాజరైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో మండల విద్యాధికారి చత్రు నాయక్



**గరిడేపల్లి ప్రజావాణి జూలై 25.** గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల ఉపాధ్యాయులకు మూడు రోజులు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పునాది అభ్యసన గణిత సామర్థ్యాలలో వెనుకబడిన పిల్లల కోసం రూపొందించబడిన రెమిడీయేషన్ శిక్షణను రిసోర్స్ పర్సన్స్ రవీందర్ నాగయ్య పాపయ్య రాంబాబు లు ఉపాధ్యాయులకు చక్కగా అందించడం జరిగింది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అందించి వారి సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని ఉపాధ్యాయులను మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ కోరారు.

## తాగుడుకు బానిసైన వ్యక్తి అనుమానాస్పద మృతి

- కుళ్ళిపోయిన స్థితిలో మృత దేహాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు
- రాజగోపాలపేటలో ఘటన
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**ప్రజావాణి,నంగునూరు, జూలై 25:** సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ (50)అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. కుళ్ళి పోయిన స్థితిలో మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జహంగీర్ కు సుమారు 30 సంవత్సరాల కిందట వివాహం అయ్యింది. 20 సంవత్సరాలుగా మద్యానికి బానిస కావడంతో అతని భార్య హైదరాబాద్‌లోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి అతను తన తల్లి ఫరీదాబేగంతో కలిసి గ్రామంలో నివసిస్తున్నాడు. ఈ నెల 21న రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన జహంగీర్ తన తల్లితో గొడవపడ్డాడు. దీంతో ఆమె తన కుమార్తె ఇంటికి వెళ్లింది. శనివారం ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు జాంగిర్ ఇంట్లో మృతదేహంగా పడి ఉండటాన్ని గుర్తించారు. అప్పటికే మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉంది. తన కుమారుడు మద్యానికి బానిసై మృతి చెందాడని అతని మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని తల్లి మహమ్మద్ ఫరీదా బేగం(70) పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు రాజగోపాల పేట పోలీసులు తెలిపారు.

## సామాజిక స్పృహ -- పర్యావరణ బాధ్యత



**గరిడేపల్లి ప్రజావాణి జూలై 25:** పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా పేపర్ ప్లేట్ల వినియోగాన్ని పూర్తిగా నివారించి, స్టీల్ ప్లేట్లతో శిక్షణకు హాజరై ఆదర్శంగా నిలుస్తున్న గరిడేపల్లి మండల ఉపాధ్యాయులందరికీ హృదయపూర్వక అభినందనలు. మీ ఈ చిన్న ప్రయత్నం సమాజానికి గొప్ప సందేశాన్ని అందిస్తూ, పర్యావరణ హిత జీవన విధానానికి మార్గదర్శకంగా నిలుస్తుందని మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ కొనియాడారు

## ఎల్ నినో నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి



**ప్రజావాణి,నంగునూరు, జూలై 25:** ఎల్ నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందు కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తోందని ఎంపీడీవో లక్ష్మప్ప పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధుంపూర్, సిద్ధన్నపేటలో సర్పంచులు పాకాల శ్రీనివాస్, సంగు పురేందర్ అధ్యక్షతన శనివారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మప్ప మాట్లాడుతూ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి తక్కువ నీటితో సాగు చేసే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద నీటిని నిల్వ చేసే పామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల కలిగే నష్టాలను గణనీయంగా తగ్గించుకునేందుకు తక్కువ నీటి వినియోగం ఉండే పంటలను సాగు చేయడంతో పాటు, నీటి వాడకాన్ని మరింత తగ్గించేందుకు బిందు, తుంపర సేద్యం పరికరాలు వాడి సాగునీటిని పొదుపు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు ఏపీఎం పంచాయతీ కార్యదర్శి అనిత, ఉపసర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యుడు కందికట్ల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు పంగ రాజశేఖర రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు బంగారి నర్సింలు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ ఆకస్మిక తనిఖీలు



**టేక్మాల్ జులై 25 మన ప్రజావాణి :** మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో రాష్ట్ర విజిలెన్స్ బృందం ఎస్ పి సిహెచ్ శ్రుతి కీర్తి,ఏవో కోటేశ్వర్ మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రికార్డులు, లైసెన్సులు, ధరల పట్టికలు, రైతులకు బిల్లుల జారీ తదితర అంశాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీల సందర్భంగా,దుకాణదారులకు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన ఎరువులను నిర్ణీత ధరలకే రైతులకు విక్రయించాలని అధికారులు సూచించారు. అలాగే రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని అవగాహన కల్పించారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఎరువుల విక్రయదారులపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు మరియు సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విజిలెన్స్ బృందం హెచ్చరించింది.అలాగే యూరియా యాప్ ద్వారా రైతులు ఎలా బుక్ చేసుకుంటున్నారు యాప్ వలన ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని తెలుసుకోవడం జరిగింది గ్రౌండ్ బాలన్స్ మరియు ఈ పాస్ మెషిన్ లో నిల్వలు సరిగ్గా ఉన్నాయా లేదా అని చూడటం జరిగింది అలాగే ౨ా ఫారం మరియు ౹ాజ లు ఎప్పటికప్పుడు సరిగ్గా చేర్చడం చేసుకోవాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.. లేకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు:

- బీజేవైఎం హెచ్చరిక



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూలై 25:** రాష్ట్రంలోని పేద విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడు తోందని, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ రామగిరి అఖిల్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కుండే గణేష్, రాష్ట్ర ఫీజు రీయింబర్స్‌మెంట్ కన్వీనర్ శరత్ చంద్ర, జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి అఖిల్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధుల విడుదల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కొనసాగిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఎంతో కీలకమని, బకాయిల కారణంగా వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, మంతెన కృష్ణ, మామిడిశెట్టి రాకేష్, బొల్లం అనిల్, రాజకుమార్, కొమ్ము రాజేందర్, దిలీప్, మధుకరన్, శివసాయి, కుక్క అంజి, కట్ట రోహిత్, అంజి, అనిల్, శ్రీరామ్, కృష్ణ, వినోద్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ రోడ్డు అభివృద్ధికి పట్టణవాణిజ్య, వ్యాపరస్తులు పెద్దమనస్సు తో సహకరించాలి

- మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 25** పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని జండా చౌరస్తా నుండి మజీద్ వరకు గల మెయిన్ రోడ్ ( వెడల్పు )అభివృద్ధికి వ్యాపార,వాణిజ్య యజమానులు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు ఈరోజు ఉదయం జండా చౌరస్తా వద్ద గల మున్సిపల్ సముదాయ భవనాన్ని, పోస్ట్ ఆఫీస్ మరియుబి ఎస్ ఎన్ ఎల్ కార్యాలయ ప్రహరీ గోడను తొలగించడం జరిగింది ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా జెండా చౌరస్తా నుండి మజీద్ రోడ్డు వరకు ప్రతిరోజు రద్దీ ఎక్కువ ఉన్నందున జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఒ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు రోడ్డు అభివృద్ధి చేయడం జరుగుతుందని గ్రామపంచాయతీ పాత రోడ్డు 80 ఫీట్లు ఉన్నప్పటికీ మున్సిపల్ కౌన్సిల్ 60 ఫీట్లకు ఏకగ్రీవంగా తీర్మానం చేయగా వ్యాపారస్తులు,ఇంటి యజమానుల కోరిక మేరకు ఎమ్మెల్యే 55 ఫిట్లకు నిర్ణయించడం జరిగిందని దుకాణ యజమానులందరు వారు స్వచ్ఛందంగా రెండు,మూడు రోజుల్లో తొలగించుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని దయచేసి పట్టణ మెయిన్ రోడ్డు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు మంథని నర్సింగ్, కొట్టె స్వరూప సదానందం, మోలుగురి కమల్, దొడ్డుపల్లి జగదీష్, అస్లాం పర్వేజ్,హీన యబ, గంగుల సంధ్యారాణి సతీష్, తూముల లత శుభాష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వర్క్ ఇన్స్పెక్టర్ అనిల్,సానిటరీ ఇన్స్పెక్టర్లు పులిపాక రాజు, రామ్మోహన్ రెడ్డి,జవాన్ అనిల్,మున్సిపల్ సిబ్బంది గోడిసేలా శ్రీనివాస్,శంకర్, భూమేష్,శ్రీకాంత్, రసూల్,సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బీరన్న స్వామి బోనాలు

- కేసముద్రం మండలంలో ఘనంగా తొలి ఏకాదశి వేడుకలు.
- కురుమల ఆరాధ్య దైవానికి ప్రత్యేక పూజలు



**కేసముద్రం, జూలై 25 ప్రజావాణి.** మండల పరిధిలోని అర్పణపల్లి గ్రామంలో తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరన్న స్వామి బోనాల వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం నుంచే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. కురుమ సంఘ మహిళలు సాంప్రదాయబద్ధంగా కొత్త కుండలలో బోనాలను వండి, పసుపు, కుంకుమ, వేపాకులతో అందంగా అలంకరించారు. అనంతరం మంగళవాయిద్యాలు, డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల మధ్య భజనలు చేస్తూ బీరన్న గుడికి ఊరేగింపుగా తరలివెళ్లారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలను సమర్పించి నొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో అర్పణపల్లి గ్రామ సర్పంచ్ చీర వెంకటమ్మ, ఉపసర్పంచ్ కంచ రాధికా శ్రీను పాల్గొని స్వామివారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుల బంధువులంతా ఐక్యమత్యంతో ఉంటూ కురుమ సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కురుమ సంఘ నాయకులు మాట్లాడుతూ.. తమ కులానికి ఆరాధ్య దైవమైన బీరన్న స్వామి ఆశీస్సులతో కురుమ కుటుంబాలన్నీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రభుత్వం మరింత పటిష్టంగా అమలు చేసి, కురుమల సంక్షేమానికి పెద్దపీట వేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కంచ కుమారుస్వామి, కంచ సాయిబాబా, చీర భద్రయ్య, కంచ మొగిలి, కంచ శ్రీను, చీర కిష్టయ్య, చీర వెంకన్న, గోవిందు కుమార్, కొనగొండ సాయిబాబా, యువజన సంఘం నాయకులు, కుల బాంధవులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీనివాసుడికి నవ కలశ పంచామృత అభిషేకాలు...

- పాల్గొన్న ఆ లయ వ్యవస్థాపకులు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణ దంపతులు.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 25** తొలి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి వారి అర్చక బృందం వైభవంగా నిర్వ హించారు. పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రోజు తెల్లవారు జామున 3 గంటలకు అర్చక స్వాములు ఆగమ శాస్త్రోక్తంగా శ్రీ స్వామి మూలవిరాట్‌కు నవకలశ పంచామృత అభిషేకాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు మానేపల్లి మురళీ కృష్ణ గోపికృష్ణ దంపతులు వారి బంధు వర్గముతో విచ్చేసి ప్రత్యేక పూజలను నిర్వ హించారు. అనంతరం శ్రీ స్వామివారి నిజపాద దర్శనాన్ని భక్తులకు అనుగ్ర హించారు. వేద మంత్ర ఘోష , మంగళ వాయిద్యాల నడుమ జరిగిన ఈ పవిత్ర అభిషేకం , నిజపాద దర్శనాన్ని భక్తులు భక్తి పారవశ్యంతో ఆనందంగా తిలకించారు. తొలి ఏకాదశి పర్వదినాన స్వామివారి దివ్యమంగళ స్వరూపాన్ని , పవిత్ర నిజ పాదాలను దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మికా అనంద అనుభూతిని పొందారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం విచ్చేసిన భక్తులు భక్తి శ్రద్ధలతో పూజా కార్య క్రమాల్లో పాల్గొని శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలను పొంది తరించారు. స్వామివారి దివ్య ఆశీస్సులు సమస్త భక్తులపై సదా ఉండాలని ఆలయ అర్చక స్వాములు ఆకాంక్షించారు.

## పటాన్చెరు ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

- రికార్డుల నిర్వహణ, పరిశుభ్రతపై ప్రశంసలు -- వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని అధ్యాపకులకు సూచన





**పటాన్‌చెరు, జూలై 25 (ప్రజావాణి):** సంగారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈవో) గోవింద్ రామ్ శనివారం పటాన్‌చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని మౌలిక వసతులు, తరగతి గదులు, అకడమిక్ రికార్డులు, హాజరు రిజిస్టర్లు, అధ్యాపకుల టీచింగ్ డైరీలను క్షుణ్ణంగా పరిశీలించారు.కళాశాలలో రికార్డుల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల క్రమశిక్షణ పట్ల డీఐఈవో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు గణనీయంగా పెరగడాన్ని అభినందిస్తూ, కళాశాల ప్రధానాచార్యులు ఆర్. వెంకటేశ్వరరావు, అధ్యాపక బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు.అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రవేశాలు పెంచడంలో చూపిన చొరవను రాబోయే వార్షిక పరీక్షల ఫలితాల్లోనూ ప్రతిబింబించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ, వారిని మానసికంగా, విద్యాపరంగా పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు.విద్యార్థులతో జరిగిన సమావేశంలో క్రమశిక్షణ ప్రాముఖ్యతను వివరించిన డీఐఈవో, పరీక్షల పట్ల భయాందోళనలకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ఏకాగ్రతతో సిద్ధమవ్వాలని సూచించారు. అలాగే ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్యా అవకాశాలు, వివిధ కోర్సులు, పోటీ పరీక్షలు, కెరీర్ అవకాశాలు, వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.కళాశాల ప్రధానాచార్యులు ఆర్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, మెరుగైన వసతుల కారణంగానే ప్రతి సంవత్సరం అడ్మిషన్లు పెరుగుతున్నాయని తెలిపారు. కళాశాలను సందర్శించి విలువైన సూచనలు చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద్ రామ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో మూడు రోజుల ప్రత్యేక న్యూరో క్యాంప్

- ప్రముఖ న్యూరో సర్జన్ డా. అభిలాష్ గజ్జల ఆధ్వర్యంలో అత్యాధునిక పరీక్షలు నిపుణుల వైద్య సేవలు
- అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కొత్తపేట ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో ప్రత్యేక న్యూరో క్యాంప్

**జమ్మికుంట జూలై 25 (ప్రజావాణి)**నరాలు మెదడు వెన్నుపూస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కొత్తపేట, వరంగల్ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో ప్రత్యేక న్యూరో క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించిందిఈ క్యాంప్‌లో ప్రముఖ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డా అభిలాష్ గజ్జల రోగులను ప్రత్యక్షంగా పరీక్షించి వ్యాధి తీవ్రతను అంచనా వేసి అవసరమైన చికిత్సపై సమగ్ర సలహాలు అందించనున్నారునిరంతర తలనొప్పి మెదడు సంబంధిత సమస్యలు పక్షవాతం చేతులుకాళ్లలో తిమ్మిర్లు మెడ నొప్పి వెన్నునొప్పి డిస్క్ సమస్యలు నరాల బలహీనత వెన్నుపూస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఈ ప్రత్యేక క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూచించారు క్యాంప్ సందర్భంగా న్యూరో ప్రొఫైల్ రక్త పరీక్షలు కేవలంరూ. 1,000కేఅందించబడతాయి. అలాగే సీటీ స్కాన్, ఎన్సిఎస్ స్కాన్ ఈఈజీ వంటి అత్యవసర నిర్ధారణ పరీక్షలు కూడా ప్రత్యేక రాయితీ ధర రూ. 1,000కే నిర్వహించబడతాయి అంతేకాకుండా వెన్నుపూస శస్త్రచికిత్సలపై 20 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు కూడా అందుబాటులో ఉంటుందని ఆసుపత్రి యాజమాన్యం తెలిపిందిఈ క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడుతుంది. నరాల





సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించే




అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారుప్రజలు ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకుని ఈఅరుదైనఅవకాశాన్ని వినియోగించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరిందిస్థలం అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్, కొత్తపేట క్రాస్ రోడ్ అరేపల్లి, వరంగల్ 506006అపాయింట్‌మెంట్ వివరాలకు 94598 75555

# విద్యార్థుల ఐక్య పోరాటానికి దక్కిన గొప్ప విజయం...

- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**మన ప్రజావాణి ఖమ్మం టౌన్ ప్రతినిధి జులై 25:..** కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయడం అనేది విద్యార్థులు,యువత నిర్వహించిన ఐక్య పోరాటానికి దక్కిన గొప్ప విజయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు.. ఇది కేవలం ఒక వ్యక్తి పదవి నుంచి తప్పుకోవడం మాత్రమే కాదని విద్యార్థి కి ముందు కేంద్ర ప్రభుత్వ అహంకార రాజకీయాలు తలవంచిన అరుదైన సందర్భం అని ఆయన పేర్కొన్నారు.. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గద్ద దిగడానికి ఈ రాజీనామా తొలిమెట్టుగా నిలుస్తుందని భీమా వ్యక్తం చేశారు..విద్యార్థులు యువత భవిష్యత్తుతో చెలగాటమాడితే దేశ యువత ఏమాత్రం సహించదని తగిన రీతిలో బుద్ధి చెబుతుందని ఈ ఉద్యమం స్పష్టంగా నిరూపించిందని రాయల నాగేశ్వరరావు అన్నారు.. రాజ్యాంగం పౌరులకు కల్పించిన నిరసన తెలిపే హక్కులను భరించాలని చూస్తే ప్రజలు మరింత ఐక్యంగా పోరాడతారనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించాలని అన్నారు.. ఈ రాజీనామా పరిణామం దేశ ప్రజల్లో కేంద్ర ప్రభుత్వంపై వస్తున్న తీవ్ర అసంతృప్తికి స్పష్టమైన నిదర్శనం అని అన్నారు.. ఉపాధి భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో కేంద్ర ప్రభుత్వం తన పాత వైఖరిని పూర్తిగా మార్చుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ చారిత్రాత్మక ఉద్యమంలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు యువజన సంఘాలకు ప్రజాస్వామ్య శక్తులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు....

# కేబుల్ ఆపరేటర్ రామ్మూర్తి కుటుంబానికి తోటి కేబుల్ మిత్రులు అండగా10016 వేల రూపాయల ఆర్థిక సహాయం



**జమ్మికుంట జులై 25 (ప్రజావాణి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఇటీవల ఆర్థిక పరిస్థితి బాగాలేక ఆత్మహత్యకు పాల్పడి మరణించిన కేబుల్ ఆపరేటర్ రామ్మూర్తి కుటుంబానికి తోటి కేబుల్ మిత్రులు అండగా నిలిచారు ఆర్థిక సహాయంగా 10016 రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలో ఒకడు తన ఆర్థిక పరిస్థితులు బాగోలేక మరణించినప్పటికీ వారి కుటుంబానికి పెద్దదిక్కుగా మా కేబుల్ ఆపరేటర్ల మందిరము తోడుంటామని అలాగే మా నుండి దూరమైన రామ్మూర్తికి ఘనంగా నివాళులర్పించామని మా కేబుల్ ఆపరేటర్లు అందరూ రామ్మూర్తి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనగంటి వెంకన్న దాసరి సదానంద అక్కినపల్లి నవీన్ కుమార్ మదెర్ల కుమారస్వామి ఆముదాల ధనంజయ్ హౌసింగ్ బోర్డ్ కుమారస్వామిఎర కొండ నారాయణ సంజీవ్ సాంబయ్య టౌన్ ఆపరేటర్లు పాల్గొన్నారు

# ఎందుకు తీసుకున్నారు... మరి ఎందుకు ఇచ్చేస్తున్నారు?

- రాజనాలబండ ఆలయాలపై ప్రభుత్వ నిర్ణయంపై స్థానికుల్లో చర్చ
- టీటీడీ నుంచి దేవాదాయ శాఖకు బదిలీ. గ్రామస్తుల్లో సందేహాలు

**మన ప్రజావాణి చౌడేపల్లి, జూలై 25**చౌడేపల్లి మండలం వెంగలపల్లె గ్రామపంచాయతీ లో ని రాజనాలబండలో వెలసిన శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాలను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరిధి నుంచి తొలగించి దేవాదాయ శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో స్థానికంగా చర్చనీయాంశమైంది. కొన్ని రోజుల క్రితం ప్రత్యేకంగా టీటీడీ ఆధ్వర్యంలోకి తీసుకున్న ఆలయాలను ఇప్పుడు మళ్లీ ఎందుకు తిరిగి అప్పగిస్తున్నారనే ప్రశ్నలు భక్తులు, గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. 2020లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలోని ఏడు ఆలయాలను టీటీడీ దత్తత తీసుకుంది. వాటిలో రాజనాలబండలోని ఈ రెండు ఆలయాలు కూడా ఉన్నాయి. అప్పట్లో టీటీడీ ఆధ్వర్యంలోకి రావడంతో ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పన, నిత్యపూజలు మరింత మెరుగవుతాయని భక్తులు ఆశించారు. అయితే తాజాగా



టీటీడీ అధికారులు ఈ ఆలయాల్లో అర్చనలు, ఇతర కైంకర్యాలను టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించడం ఆగమశాస్త్ర నిబంధనలకు అనుకూలంగా లేదని ప్రభుత్వానికి నివేదించారు. టీటీడీ బోర్డు తీర్మానం మేరకు ఆలయాలను తిరిగి దేవాదాయ శాఖకు అప్పగించాలని కోరగా, ప్రభుత్వం ఆ ప్రతిపాదనకు ఆమోదం తెలిపి జీవో జారీ చేసింది. ఈ నిర్ణయంతో "అప్పట్లో టీటీడీకి ఎందుకు అప్పగించారు.. ఇప్పుడు మళ్లీ ఎందుకు వెనక్కి తీసుకుంటున్నారు?" అనే ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. టీటీడీ పరిధిలోకి తీసుకునే ముందు ఆగమశాస్త్ర అంశాలు పరిశీలించలేదా? ఇంతకాలం నిర్వహణ అనంతరం ఇప్పుడు మాత్రమే ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామస్తులు, భక్తులు మాట్లాడుతూ, టీటీడీ ఆధ్వర్యంలోకి వచ్చిన తర్వాత ఆలయాల అభివృద్ధిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, ఇప్పుడు తిరిగి దేవాదాయ శాఖకు అప్పగించడం ఆశ్చర్యానికి గురిచేస్తోందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం, టీటీడీ అధికారులు ఈ నిర్ణయానికి గల పూర్తి కారణాలను ప్రజలకు స్పష్టంగా వెల్లడించాలని కోరుతున్నారు.

అయితే ప్రభుత్వం జారీ చేసిన జీవోలో మాత్రం టీటీడీ ఆధ్వర్యంలో అర్చనలు, కైంకర్యాలు ఆగమశాస్త్రం ప్రకారం నిర్వహించడం సాధ్యం కాకపోవడం వల్లే ఆలయాలను దేవాదాయ శాఖకు తిరిగి అప్పగిస్తున్నట్లు పేర్కొంది. అలాగే ఆలయాలకు సంబంధించిన రికార్డులు, ఆస్తులు, ఇతర బాధ్యతలను నిబంధనల ప్రకారం దేవాదాయ శాఖకు అప్పగించాలని ఆదేశించింది.

# తెలంగాణ టీటీడీ లో తొలి ఏకాదశి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం





**ప్రజావాణి ప్రతినిధి బీర్కూర్ :**ఆషాఢ మాసం తొలి ఏకాదశి సందర్భంగా బీర్కూరు మండలం తిమ్మాపూర్ గ్రామ తెలంగాణ తిరుమల దేవస్థానం (TTD) లో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి గారు పాల్గొన్న బాన్సువాడ RDO శ్రీ రవీందర్ రెడ్డి గారు, ఆలయ కమిటీ సభ్యులు, బీర్కూర్, వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, భక్తులు అనంతరం కొండ కింద నుండి పైన వరకు కాలి నడకన వచ్చే భక్తుల సౌకర్యార్థం 20లక్షల రూపాయలతో మెట్ల మార్గాన్ని మరియు 50 లక్షల రూపాయలతో లైనింగ్ వాల్ నిర్మించడానికి భూమి పూజ చేసిన పోచారం గారు

# రాంపూర్‌లో యువత సంచలన నిర్ణయం

- బెల్ట్ షాపులపై గ్రామసభ ఉక్కుపాదం..
- మద్యం విక్రయిస్తే రూ.50 వేల జరిమానా

**ప్రజావాణి, సిద్ధిపేట జిల్లా,నంగునూరు, జూలై 25:**గ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపుల వల్ల కుటుంబాలు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో యువత, మహిళల ఆధ్వర్యంలో రాంపూర్‌లో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామంలో మద్యం విక్రయాలు కుటుంబ కలహాలు, అప్పులు, యువత భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని సభలో ఆందోళన వ్యక్తమైంది. దీంతో గ్రామ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు లేదా బెల్ట్ షాపులు నిర్వహిస్తే రూ. 50 వేల జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలకు సహకరించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ యువత చొరవతో తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని



అన్నారు. మాట్లాడుతూ రాంపూర్‌ను మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, డ్వాక్రా గ్రూప్ లీడర్లు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్న ఈ గ్రామసభ తీర్మానాన్ని ప్రజలు స్వాగతిస్తూ మద్యం రహిత రాంపూర్ నిర్మాణానికి సహకరించాలని సంకల్పించారు. ఈ గ్రామ సభలో ఉపసర్పంచ్



బొడిగె తిరుపతి గౌడ్, వార్డు సభ్యులు వెంకటేశ్, రాజు, పద్మ, నర్సవ్వ, మాజీ ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, క్షేత్ర సహాయకురాలు అమావాస్య, డ్వాక్రా గ్రూప్ లీడర్లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సీఏ, మహిళలు, యువకులు అరుణ్ రెడ్డి, ప్రగత్ రెడ్డి, రాజేశ్, అమర్, గణేశ్, నవీన్, నాగరాజు, వాసు, గ్రామ పెద్దలు రాంరెడ్డి, లింగం, యాదగిరి, తిరుపతి, శ్రీహరి, నర్సింలు, బాపు రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సూరారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు

- సీఐ పులి రమేష్, ఎస్ఐ నరసింహారావు.





**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామ శివారులోని రిలయన్స్ గ్యాస్ ప్లాంట్ ప్రక్కన ఉన్న కొత్తగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ లో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో అక్కడికి సిబ్బంది తో కలిసి వెళ్ళి,అట్టి ఫంక్షన్ హాల్ పై రైడ్ చేయగా 17మంది పేకాట ఆడుకుంటూ దొరికినారు. వారి దగ్గర నుండి 1,96,030 రూపాయల నగదు,4కార్లు, ఒక బైక్,19 సెల్ ఫోన్స్,208 పేక ముక్కలు,స్కోర్ కార్డ్ ను సీజ్ చేసి అట్టి వ్యక్తులపై మరియు ఫంక్షన్ హాల్ యొక్క ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు.

# మెయిన్ రోడ్ కూడలిలో పైప్‌లైన్ లీకేజీలు, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి -- సీపీఎం డిమాండ్

**నడి కూడా ప్రజావాణి 25** ఈరోజు హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా స్థానిక సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా 30వ డివిజన్‌లోని పబ్లిక్ గార్డెన్, వాటర్ ట్యాంక్, గ్రంథాలయం, బస్టాండ్, బాలసముద్రం ప్రాంతాలను సీపీఎం నాయకులు సందర్శించి ప్రజల సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మంద సంపత్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభమైన వెంటనే బాలసముద్రం మెయిన్ రోడ్ కూడలిలో భారీగా వర్షపు నీరు నిలిచిపోవడం, పైప్‌లైన్ లీకేజీల వల్ల కాలుష్య మురుగునీరు రోడ్లపై ప్రవహించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా లేబర్ అడ్డాగా ఉండే ఈ ప్రాంతంలో ప్రతిరోజూ వందలాది మంది కార్మికులు, ప్రజలు రాకపోకలు సాగిస్తుండటంతో ఈ సమస్య మరింత తీవ్రంగా మారుతోందని పేర్కొన్నారు. పైప్‌లైన్ లీకేజీలకు వెంటనే



మరమ్మతులు చేపట్టకపోవడం, మురుగునీటి పారుదల వ్యవస్థను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలపై పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా, శాశ్వత పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పాలకవర్గాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. అందువల్ల వెంటనే పైప్‌లైన్ లీకేజీలను అరికట్టి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా నాయకులు మంద మల్లేశం, సౌత్ మండల కమిటీ సభ్యులు ఇస్లావత్ రవీందర్, జగనాల ఉప్పలయ్య, దూడపాక రాజేందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# అంతర్జాతీయ వేదికపై హైదరాబాద్‌కు గర్వకారణంగా నిలిచిన ఫెర్టీ9 బంజారాహిల్స్ ఫెర్టిలిటీ సెంటర్

హైదరాబాద్,జూలై 25(మన సమగ్ర ప్రజావాణి):-ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని,హైదరాబాద్‌లో ప్రముఖ ఫెర్టిలిటీ కేర్ నెట్‌వర్క్‌గా పేరుగాంచిన ఫెర్టీ9కు ఈ ఏడాది అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట గుర్తింపు లభించింది. ఇందులో భాగంగా ఫెర్టీ9 క్లినికల్ బృందం ప్రపంచ ప్రఖ్యాత సదస్సుల్లో తమ పరిశోధనా పత్రాలను సమర్పించి సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచింది.ఈ ఏడాది (ఈ ఎస్ హెచ్ ఆర్ ఈ)2026లో 4 పరిశోధనా పత్రాలు, ఒక ఓరల్ ప్రజెంటేషన్, జపాన్‌లోని టోక్యోలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో 4 పరిశోధనా పత్రాలు,అలాగే (ఏ ఎస్ పి ఐ ఆర్ ఈ) కాన్ఫరెన్స్ లో 11 పరిశోధనా పత్రాలను ఫెర్టీ9 వైద్య నిపుణులు సమర్పించారు.గత ఐదేళ్లుగా నిర్వహించిన (ఐ యు ఐ) చికిత్సల ఫలితాలపై ఆధారపడి చేసిన ఈ పరిశోధనల్లో మహిళల పెరుగుతున్న వివాహ వయస్సు,ఉద్యోగ జీవనశైలి, నైట్ షిఫ్టుల ప్రభావం,అలాగే పురుషుల్లో వీర్య నాణ్యత తగ్గడం,ప్రొగ్రెసివ్ మొటిలిటీ పెరగడం వంటి అంశాలు సంతానోత్పత్తిపై చూపుతున్న ప్రభావాన్ని విశ్లేషించారు.భారతదేశంలో మొత్తం సంతానోత్పత్తి రేటు (టీ ఎఫ్ ఆర్) క్రమంగా తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో తెలంగాణలో ఇది 1.8,ఆంధ్రప్రదేశ్‌లో 1.7కు చేరిందని ఫెర్టీ9 పేర్కొంది.డా. విజయ మాధురి మరియు డా. శ్రావ్య, ఫెర్టీ9 బంజారాహిల్స్ మాట్లాడుతూ,"సంతాన సమస్యలపై సమాజంలో అవగాహన పెరగడం ఎంతో అవసరం. ఆధునిక ఫెర్టిలిటీ చికిత్సలు, సమయానికి నిర్ధారణ,వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా రూపొందించిన చికిత్సా విధానాలతో విజయవంతమైన గర్భధారణ అవకాశాలను మరింత పెంచవచ్చు.ఫెర్టీ9 బంజారాహిల్స్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక సాంకేతికత,అనుభవజ్ఞులైన వైద్య బృందం ద్వారా ప్రతి దంపతికి నాణ్యమైన, విశ్వసనీయ ఫెర్టిలిటీ సేవలను అందిస్తున్నాము" అని తెలిపారు.ప్రపంచ ఐవీఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫెర్టీ9 తన అన్ని 11 కేంద్రాల్లో నీడిల్-ఫ్రీ ఐవీఎఫ్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది.దీని ద్వారా రోజువారీ ఇంజెక్షన్ల వల్ల కలిగే నొప్పి,ఆందోళనను తగ్గించవచ్చని సంస్థ తెలిపింది.అదనంగా, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత ప్రజనన ఆరోగ్య పరిశోధనలపై కూడా ఫెర్టీ9 పని చేస్తోంది. దీని ద్వారా ఐవీఎఫ్ విజయశాతాన్ని పెంచడం,ఇంప్లాంటేషన్ వైఫల్యాలను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.భవిష్యత్తులో ఇంప్లాంటేషన్ వైఫల్యాలు,గర్భస్రావాల నివారణకు ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసి,తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని దంపతులకు మరింత ఆధునిక ఫెర్టిలిటీ సేవలను అందించేందుకు ఫెర్టీ9 కృషి చేయనుంది.




# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్య విజయమే

- విద్యారంగంలో పటిష్టమైన సంస్కరణలు తీసుకురావాలి: అనరాజు నాగరాజు



ప్రజావాణి,నంగునూరు, జూలై 25:కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ప్రజాస్వామ్యం, శాంతి, సహనానికి దక్కిన విజయమని నంగునూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనరాజు నాగరాజు, మాజీ ఎంపీటీసి ఎనగందుల నితిన్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు జాప తిరుపతి అన్నారు. ఈ మేరకు శనివారం వారు మాట్లాడుతూ.. దేశంలోని విద్యార్థుల ఆందోళనలు, ప్రజాభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వం గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో సమగ్ర, పటిష్టమైన సంస్కరణలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపై విద్యార్థుల సమస్యల పరిష్కారంలో కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా సాగిన పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవచ్చనే విషయానికి ఈ పరిణామం నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యావ్యవస్థను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# ఎల్-నీనో పరిస్థితుల దృశ్యా రైతులు అరుతడి పంటలు సాగుచేయాలి..!

- రైతులు అధికారుల సూచనలు సలహాలు పాటించాలి
- సర్పంచ్ -జ్యోత్స్న అరుణ్ కుమార్



వీర్లపల్లి జూలై 25 ప్రజావాణి:ప్రస్తుతం నెలకొన్న( ఎల్- నినో ) వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యల గురించి శనివారం రోజు వీర్లపల్లి గ్రామ పంచాయితీలో గ్రామ సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న-అరుణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆరుతడి పంటల సాగు ప్రాముఖ్యత, చిరు ధాన్యాల సాగు గురించి వివరించడం జరిగింది అలాగే ఈ వర్ష భావ పరిస్థితులను ఎదుర్కోవడానికి ప్రభుత్వం అందించే బోర్ వెల్ రీచార్జ్ గుంత వ్యవసాయ కుంటల గురించి వివరించడం జరిగింది కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాములు నాయక్,మండల స్పెషల్ ఆఫీసర్,డి టి,ఏ ఓ,ఎంపిఓ, ఏఇ,జి పి ఓ,టి ఏ,ఉపసర్పంచ్ జక్కుల నరేష్ వార్డు సభ్యులు ఉన్నారు

# టీ టైమ్ విత్ స్టూడెంట్స్ యువత స్వరమే మన బలం..




అనంత పురం బ్యూరో జూలై 25 మన ప్రజా వాణి అనంత పురం ఎస్‌కేయూ , రాప్తాడు నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు, యువతతో కలిసి మాజీ ఎమ్మెల్యే, రాప్తాడు నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి "టీ టైమ్ విత్ స్టూడెంట్స్" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు, యువతతో ప్రకాష్ రెడ్డి ఆత్మీయంగా ముఖాముఖి సమావేశమై, రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా సమస్యలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఉపాధి అవకాశాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉన్నత విద్య, పోటీ పరీక్షల తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.విద్యార్థులు తమ అభిప్రాయాలు, సమస్యలు, ప్రభుత్వంపై ఉన్న ఆశలు, సూచనలను నేరుగా ప్రకాష్ రెడ్డి తో పంచుకోగా, ప్రతి సమస్యను ఓపికగా విన్న ఆయన, వాటి పరిష్కారం కోసం పార్టీ తరపున నిరంతరం పోరాడతామని భరోసా ఇచ్చారు. విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకోవడం, వారి భవిష్యత్తుకు అవసరమైన చర్యలపై సూచనలు స్వీకరించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా సాగింది.అనంతరం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 28వ తేదీన నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. డీఎస్సీ నిర్వహణలో చోటుచేసుకున్న అక్రమాలు, నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు, నిరుద్యోగ భృతి అమలు, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల వంటి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు, నిరుద్యోగ యువత హక్కుల కోసం మన గొంతును గట్టిగా వినిపిద్దామని, ఈ ప్రజాస్వామ్య పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.

# యాదాద్రి డివిజన్ పోలీసులకు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం...

- ఆర్‌కే & కామినేని హాస్పిటల్,చావా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 141వ వైద్య శిబిరం.
- ఆర్‌కే & కామినేని హాస్పిటల్ చావా ఫౌండేషన్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్.




యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 25యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి డివిజన్ పోలీసు సిబ్బందికి ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు యాదాద్రి డివిజన్ పోలీసు సిబ్బంది కోసం యాదగిరి గుట్ట పట్టణంలోని స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్లో శనివారం రోజు ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు.ఆర్‌కే & కామినేని హాస్పిటల్ , చావా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వారి 141వ ఉచిత ఆరోగ్య పరీక్షల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పోలీసు సిబ్బందికి సమగ్ర ఆరోగ్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వైద్య సలహాలను అందించారు.ప్రజల రక్షణ కోసం నిత్యం అవిశ్రాంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఆరోగ్యం , శ్రేయస్సును పరిరక్షించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉప యోగకరంగా నిలిచింది. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించు కోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్య క్రమంలో అదనపు ఎస్పీ లక్ష్మీ నారాయణ , డీఎస్పీ శ్రీనివాస్ నాయుడు , ఆర్‌కే హాస్పిటల్‌కు చెందిన డా. రాజ్‌కుమార్ , యాదగిరి గుట్ట సీఐ భాస్కర్ , యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ , ఆలేరు సీఐ యలాద్రి , యాదాద్రి డివిజన్‌కు చెందిన ఎస్ఐలు , ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసు సంక్షేమానికి తోడ్పాటునందిస్తూ ఈ ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని విజయ వంతంగా నిర్వహించిన ఆర్‌కే & కామినేని హాస్పిటల్ , చావా ఫౌండేషన్ ప్రతినిధులకు యాదాద్రి భువనగిరి పోలీసులు అభినందనలు తెలిపారు.

# కళాకారుల ఐక్యతను చాటుదాం రాష్ట్రంలో జానపద అకాడమీ ఏర్పాటు చేయాలి

- వృద్ధ కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయాలి కోరిన
- వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సకల కళల జాయింట్ యాక్షన్ కమిటీ



జమ్మికుంట జూలై 25 (ప్రజావాణి) కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ జానపద సకల కలల జేఏసీ సంఘం సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి తెలంగాణ సకల కళాకారుల జెయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ హాజరై కళాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ కళాకారుల పోరాటం వల్ల కళాకారులకు గుర్తింపు కార్డులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం శుభ పరిణామములు ఆయన పేర్కొన్నారు ఎన్నో రోజులుగా వృద్ధ కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం కళాకారుల పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 13 సంవత్సరాలు అయినప్పటికీ జనం నుండి వచ్చిన జానపదం మన తెలంగాణ సంస్కృతికి జానపదం చాలా ముఖ్యమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జానపద అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నపం చేశారు కరీంనగర్ జిల్లా అంటే కలలకు కానాచి జిల్లాని ఆయన పేర్కొన్నారు తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకగా రాష్ట్రంలో సంస్కృతి పాలసీని ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ భాష సంస్కృతి శాఖ ద్వారా గోల్కొండ బోనాలు జరుగుతున్న సందర్భంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాకారులకు పెద్దపీట వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు కళాకారుల గుర్తింపు కార్డుల కోసం ప్రతి కళాకారుడు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు త్వరలోనే జానపద అకాడమీ ఏర్పాటు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు సీనియర్ జానపద కళాకారులు మేధావులు తో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఎన్నికల ముందు కళాకారుల కోసం కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు ప్రముఖ కళాకారులు గుండేటి రమేష్ ఓలం లక్ష్మారెడ్డి ఎం అభి సీనియర్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు

# యాదాద్రి అవుట్ సోర్సింగ్ సిబ్బందికి.. వేతనాలేవి...

- యాదాద్రిలో రెండు నెలలుగా వేతన బాకాయిలు.
- సిఎం ఆదేశాలు బేఖాతరు..కార్మికుల ఆగ్రహం.
- గ్లోబల్ సెక్యూరిటీ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలి.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 25 తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో కొన్ని నెలలుగా విధులు నిర్వహిస్తున్న గ్లోబల్ సెక్యూరిటీ అవుట్ సోర్సింగ్ సిబ్బందికి గత రెండు నెలలుగా వేతనాలు అందడం లేదు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వారి ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల ఒకటో తారీకున ఉద్యోగులందరికీ జీత భత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ వారికి మాత్రం అవి అమలు కావడం లేదని , ఆరోపిస్తున్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం లో ఇతర విభాగాల ఉద్యోగ సిబ్బందికి వేతనాలు సకాలంలో చెల్లిస్తున్నప్పటికీ గ్లోబల్ సెక్యూరిటీ సిబ్బందిని మాత్రం ఏజెన్సీ నిర్లక్ష్యం చేస్తుందని వా పోతున్నారు. గత రెండు నెలలుగా జీతభత్యాలు అందాగా కుటుంబ పోషణ ఇంటి అద్దెలు పిల్లల చదువులు వైద్య ఖర్చులు వర్తించడం చాలా కష్టంగా ఉందని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చెబు తున్నారు. లేబర్ చట్టాల ప్రకారం చెల్లించాల్సిన జీతాలు కూడా ఆలస్యంగా అందు తున్నాయని , గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని సిబ్బంది తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గ్లోబల్ సెక్యూరిటీ ఏజెన్సీ తీరుపై రాష్ట్ర ప్రభుత్వం దేవస్థాన ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని రెండు నెల వేతనాలను విడుదల చేయడంతో పాటు బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# తొలి ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన స్వర్ణగిరి క్షేత్రం...


- మాడవీధులలో ఊరేగిన శ్రీనివాసుడు.
- జల నారాయణుడికి నక్షత్ర హారతులు.
- గోవిందా నామస్మరణతో మారుమ్రోగిన మానేపల్లి హిల్స్.




యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 25తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్య క్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారిని దర్శించు కునేందుకు భక్తులు క్యూ లైన్ లలో గంటల తరబడి వేచి ఉన్నారు. సాయంత్రం స్వామి వారి తీరు వీధి ఉత్సవ సేవా కార్య క్రమంలో భాగంగా మాడ వీధులన్నీ భక్తులతో నిండిపోయాయి. తిరువీధి ఉత్సవ సేవను నిర్వ హించనికి ఆలయ నిర్వాహకులు నానా తంటాలు పడ్డారు. కానీ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ వ్యవస్థాపకులు సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. ఈ ఏడాది తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న భక్తులు ఆధ్యాత్మిక ఆనంద అనుభూతిని పొందారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో కొలువుదీరి ఉన్న జల నారాయణుడికి నక్షత్ర హారతులు సమర్పించిన ఆలయ అర్చకులు చూసి తరించిన భక్తజనులు.

# గిరిజనులకు తెలియకుండా భూసర్వే చేస్తున్న మందస రెవెన్యూ అధికారులు

- 94 సర్వే నంబర్ లో నీ 34 ఎకరాల గిరిజన భూములపై దొంగ సర్వే పై మండి పడ్డ గిరిజన శక్తి సంక్షేమ సంఘం
- ఆంధ్ర ప్రదేశ్ రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గం.మందస మండలంలోని కొండలోగాము పంచాయతీలో సర్వే నంబర్ 94 లోని 34 ఎకరాల గిరిజన భూములను మందస రెవిన్యూ అధికారులు రహస్యంగా నాలుగు రోజుల గా అక్రం సర్వే చేస్తున్నారని గిరిజన శక్తి సంక్షేమ సంఘం అలాగే ఆంధ్ర ప్రదేశ్ రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కోనేరు రమేష్ లు వెల్లడి చేశారు.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి
కొండలోగాము పంచాయతీలో మందసమండలం కొండాలోగాం పంచాయతీ లో చాపరాయి గ్రామం పరిధిలో 94సర్వేయనెంబర్ గల సుమారు 34ఎకరాల గి గిరిజన భూములపై గత 4రోజులనుండి మందస ఎమ్మార్వో ఆఫీస్ నుండి సిబ్బంది సర్వే చేయుట జరిగింది.. అయితే ఈ సర్వేకు సంబంధించి గిరిజన రైతులుకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేయడాన్ని గిరిజన శక్తి సంక్షేమ సంఘం అగ్రహారం వ్యక్తము చేశారు.ఈ సమస్య పై ఎమ్మార్వో వద్దకు గిరిజన పేద రైతు కూలీలకు ఐక్యంగ నిరసన తెలియపరిస్తూ స్థానిక తహశీల్దార్ తో స్థానిక గిరిజలును విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన తహసల్దార్ మాట్లాడుతూ ఇక నుంచి ఎలాంటి సర్వే చేయమని తహసల్దార్ చేప్పినందుకు గిరిజనరైతులందరు హోర్షం వ్యక్తం చేస్తున్నారు .దీనిని భవిష్యస్తులో పునరావాతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకొంటారని గిరిజన శక్తి సంక్షేమ సంఘం నాయకులు ఎస్ .నరసింహరావు కార్యర్శి ఎస్.హోరకృష్ణ మానవహక్కుల వేదిక జిల్లాకార్యదర్శి ఎస్, నారాయణరావు ఏపీ రైతుకులీసంగం రాష్ట్ర కోశాధికారి కోనేరు రమేష్ ,బాలకృష్ణ తులసిరావు, నాగేశ్వరర రావు,పాపారావు గోవింద్రావు విశ్వనాథం కళావతి నాగేశ్వరావు హేమలత మరియు రైతులు పాల్గొన్నారు ..

# నేడు ఆదివారము మండల సర్వ సభ్య సమావేశం ఉంది..

- మండల పరిషత్ ఆఫీసర్ వసంత కుమార్ వెల్లడి




Electronic Media
Print Media

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస నియోజక వర్గంలో నీ పలాస మండల సర్వ సభ్య సమావేశం ఉందనీ పలాస మండల పరిషత్ ఆఫీసర్ వసంత కుమార్ వెల్లడి చేశారు.. మండల ప్రజా పరిషత్ అధ్యక్ష రాలు శ్రీమతి ఉంగ ప్రవీణ్ అధ్యక్షతన జరుగు సమావేశానికి అర్హత ఉన్న అందరూ హాజరు కాగలరని ఎం పీ డీ ఓ వసంత కుమార్ వెల్లడి చేశారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థి ఉద్యమాల విజయానికి నిదర్శనం..

- సిపిఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిగి బస్ స్టాండ్ వద్ద సంబరాలు





**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా పరిగి,జూలై 25:**నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ, విద్యా వ్యవస్థలో నెలకొన్న అవినీతి, అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువజనులు చేపట్టిన ఉద్యమాల ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం స్వాగతించదగ్గ పరిణామం అని సిపిఎం,ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేసిన సందర్భంగా పరిగి బస్ స్టాండ్ వద్ద సిపిఎం, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ,నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటన వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ, పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకతను కోల్పోయిన కేంద్ర ప్రభుత్వ విధానాలే ఈ పరిస్థితికి కారణమని విమర్శించారు. విద్యార్థులు, యువజన సంఘాలు, ప్రజాస్వామిక శక్తులు దేశవ్యాప్తంగా చేపట్టిన పోరాటాల ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు.ఇది విద్యార్థి ఉద్యమాల విజయమని,ప్రజా పోరాటాల శక్తికి నిదర్శనమని అన్నారు.అలాగే విద్యార్థుల న్యాయమైన డిమాండ్లకు మద్దతు తెలుపుతూ ఆందోళనలు చేపట్టిన ప్రముఖ సామాజిక కార్యకర్త సోనాం వాంగ్‌చుక్‌ను అరెస్ట్ చేసి బలవంతంగా ఆసుపత్రికి తరలించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఖండించారు. ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుతంగా పోరాడుతున్న వారిపై నిర్బంధ చర్యలు చేపట్టడం తగదని,కేంద్ర ప్రభుత్వం అణచివేత విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ లీకేజీ వ్యవహారంపై పూర్తి స్థాయి న్యాయ విచారణ జరిపి, కుట్రలో పాల్గొన్న వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం,సత్యయ్య నర్సింహా,నరేందర్ ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఖలీమ్, రోహిత్,ప్రేమ్,చరణ్ విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజీవ్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు స్వాధీనం.
- బెల్ట్ షాప్‌పై కేసు.. 3 లీటర్ల మద్యం సీజ్.
- కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచన.
- అనుమానిత వ్యక్తులపై పోలీసుల ప్రత్యేక నిఘా.







**రాజన్న సిరిసిల్ల జిల్లా, ప్రజావాణి** సరైన పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు 3లీటర్ల మధ్యన్ని స్వాధీనం చేసుకున్నామని సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి తెలిపారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడం, నేరాల నియంత్రణే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని డీఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొక్కుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, 3 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు.కార్యక్రమంలో భాగంగా పోలీసులు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేసి, వారి నివాసం, ఉపాధి, కదలికలపై వివరాలు సేకరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. కొత్తగా ప్రాంతాల్లోకి వచ్చే వ్యక్తులు లేదా నేరస్తులు ఆశ్రయం పొందుతున్నారా అనే అంశాలను గుర్తించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.ప్రజలు తమ కాలనీల్లో స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఈ విషయంలో పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.
కాలనీల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.ప్రజా జీవనానికి భంగం కలిగించే లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ నాగేంద్రచారి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు నాగరాజు, గణేష్, రంజిత్, ఆర్ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


# ఒకే రోజు 6 లక్షల 75 విలువ గల 3 ఎల్ఓసిలను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు

**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 జులై 2026**రాజన్న జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన వాసాల లక్ష్మి అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, తక్షణమే స్పందించారునిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి 3 లక్షల 50 వేలు, సిరిసిల్ల పట్టణం బి వై నగర్ చెందిన దూడం రాజేష్ కి 2 లక్షల 50 వేల, తంగళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన రాఘవేందర్ కు 75 వేల విలువ గల ఞాజ లను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

# కరువు ఉపశమన చర్యలు వేగవంతం చేయాలి...

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జులై 25** ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు విబి-జీ రామ్ జీ ద్వారా కరువు ఉపశమన చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే కరువు పరిస్థితు లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు విబి-జీ రామ్ జీ పథకం ద్వారా కరువు ఉపశమన చర్యలు , గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన , నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. శనివారం రోజు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) , జెడ్పీ సీఈఓలు , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు , జిల్లా పంచాయతీ అధికారులు , పంచాయతీరాజ్ , గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజినీర్లు , ఎంపీడీఓలతో మంత్రి సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా తెలంగాణ జలసిరి , విబి-జీ రామ్ జీ , గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు తదితర అంశాల పై సమగ్రంగా చర్చించారు.ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో గ్రామీణ పేద కుటుంబాలకు ఉపాధి హామీ పనులను విస్తృతం గా కల్పించాలని మంత్రి సూచించారు. తెలంగాణ జలసిరి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ , నీటి భద్రత , భూగర్భ జలాల పెంపు , కరువు ప్రభావాన్ని తగ్గించే పనులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదే శించారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో మార్చి 31, 2027 నాటికి 12 కోట్ల వ్యక్తి పనిదినాలు కల్పించ డమే లక్ష్యంగా పని చేయాలని , ప్రస్తుతం నిర్దేశించిన 4.5 కోట్ల పని దినాల లక్ష్యాన్ని ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామీణ కుటుంబాలకు తక్షణ ఉపాధి కల్పించే ఉద్దేశం తో ప్రతి గ్రామపంచాయతీ లో రోజుకు కనీసం 60 మంది కూలీలకు తగ్గ కుండా ఉపాధి అవకాశాలు కల్పించేలా కూలీల సమీకరణ చేపట్టాలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రోజుకు సుమారు 2.26 లక్షల మంది కూలీలకు ఉపాధి కల్పిస్తున్న నేపథ్యంలో , జూలై నుంచి అక్టోబర్ వరకు ప్రతిరోజూ కనీసం 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా అధికారులు ప్రత్యేక కార్యా చరణ చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి గ్రామీణ కుటుంబానికి ఉపాధి కల్పించడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే పనులు , చెరువుల అభివృద్ధి , వర్షపు నీటి సంరక్షణ , కరువు నిరోధక పనులు , గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలను వేగ వంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎంపీడీఓలు , ఎంపీఓలు , ఏపీఓలు , పంచాయతీ రాజ్ ఏఈలు , గ్రామీణ నీటి సరఫరా శాఖ ఏఈలు సమన్వయంతో టీంగా పనిచేయాలని ఆదే శించారు. గ్రామస్థాయిలో ఉపాధి హామీ పనులు , నీటి సంరక్షణ కార్య క్రమాలు , కరువు ఉప శమన చర్యలను వేగ వంతం చేసి ప్రజలకు గరిష్ట ప్రయోజనం చే కూరేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభా రాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ , అదనపు డీఆర్‌డీఓ సురేష్ , డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ , పంచాయతీ రాజ్ ఇంజనీర్ రాకేష్ , ఎంపీడీఓలు , ఎంపీఓలు , విబి-జీ రామ్ జీ సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమం- చారిత్రాత్మక విజయం!..

- విద్యార్థి--యువజన ఉద్యమం తో డిమాండ్లను అంగీకరించిన కేంద్ర ప్రభుత్వం
- హర్షం వ్రక్తం చేసిన శ్రీకాకుళం జిల్లా ఐసా,అర్వైయ్యే నాయకులు



**పలాస ప్రజావాణి ప్రతినిధి** దేశవ్యాప్తంగా జంతర్ మంతర్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో కొనసాగిన విద్యార్థి--యువజన ఉద్యమం చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. దేశవ్యాప్తంగా జరిగిన ఈ పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఉద్యమం ముందుంచిన ప్రధాన డిమాండ్లను అంగీకరించాల్సి వచ్చింది.ఉద్యమం ప్రధాన డిమాండ్ అయిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను పదవి నుంచి తొలగించడంతో పాటు, ప్రభుత్వం క్రింది కీలక నిర్ణయాలను కూడా ప్రకటించింది.ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవడం,అరెస్టు చేసిన విద్యార్థులను విడుదల చేయడం.ఉద్యమ సమయంలో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు నష్టపరిహారం అందించడం.ఈ సందర్భంగా అఖిల భారత అధ్యక్షురాలు కామ్రేడ్ నేహా మాట్లాడుతూ, ఈ అద్భుత విజయాన్ని సాధించిన దేశ యువతకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఆమె మాట్లాడుతూ, “మన పోరాటం ఒక మంత్రి రాజీనామాతో ముగిసేది కాదు. విద్యను ప్రజాస్వామ్యీకరించడం కోసం, సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం ఈ ఉద్యమం కొనసాగుతుంది. జాతీయ పరీక్షల సంస్థ ను పూర్తిగా రద్దు చేయాలి. విద్యను ప్రైవేటీకరణ, వాణిజ్యీకరణ దిశగా నడిపిస్తున్న జాతీయ విద్యా విధానం ను ఉపసంహరించుకోవాలి. దేశానికి సమాన అవకాశాలు, అందరికీ అందుబాటులో ఉండే, సామాజిక న్యాయ సూత్రాలపై ఆధారపడిన ప్రజాస్వామ్య విద్యా వ్యవస్థ అవసరం” అని పేర్కొన్నారు.ఈ ఉద్యమం భారతదేశ ప్రజాస్వామ్య పోరాటాల చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ఈ విజయం విద్యార్థులది, యువతది, ప్రజలదని శ్రీకాకుళం ఐసా, అర్వైయ్యే ప్రతినిదులు కైలాస్, నారాయణ, జగదీష్ లు హర్షం వ్యక్తం చేసారు...

# జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

- ముఖ్య అతిథిగా హాజరైన ఐదవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిలా గౌడ్





**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి జూలై 25 శనివారం:**శనివారం నేలకొండపల్లిలోని ఎవర్గ్రీన్ స్కూల్లో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాంను తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆక్ట్ 5వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి-ఖమ్మం అఖిల గౌడ్ కోర్టు సూపర్డెంట్ అరుణ లీగల్ అథారిటీ కౌన్సిల్ అడ్వకేట్ కళ్యాణి పాల్గొని విద్యార్థిని విద్యార్థుల హక్కులు, బాధ్యతలు, ప్రాథమిక విధులు మరియు విద్యార్థుల హక్కుల గురించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సోషల్ మీడియా ప్రభావానికి గురి కావద్దని పోక్సో కేసు యొక్క ప్రముఖ్యత విద్యార్థులకు తెలిపారు.నే లకొండపల్లి ఎస్సై పి శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ , సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్ గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎవర్గ్రీన్ ప్రిన్సిపల్ ప్రసాద్ మేనేజ్మెంట్ ప్రగతి, భార్గవి టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అరుణాచలం మోక్ష మార్గంలో ఇరుక్కొని తెలుగు యువకుడు మృతి



**ప్రజావాణి / ఇల్లంతకుంట** తమిళనాడులోని అరుణాచలంలోని మోక్ష మార్గంలో జరిగిన విషాద ఘటనలో తెలుగు యువకుడు మృతి చెందాడు. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి చెందిన మణికుమార్గా గుర్తించారు.సమాచారం మేరకు, అరుణాచల గిరి ప్రదక్షిణలో భాగంగా మోక్ష మార్గంలో వెళ్లిన మణికుమార్ ప్రమాదవశాత్తు ఇరుక్కుపోయాడు. అతడిని బయటకు తీసేందుకు స్థానిక అధికారులు, సహాయక బృందాలు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. ఈ ఘటనతో మణికుమార్ కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు సమాచారం.

# రైతులకు హార్టికల్చర్ తోటల పెంపకం



**తవణంపల్లి జూలై 25 మన న్యూస్ ప్రజావాణి :** తవణంపల్లి మండలంలోని హార్టీ కల్చర్ ప్రత్యేక మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా 64 ఎకరాల విస్తీర్ణంలో మొత్తం 4096 హార్టికల్చర్ మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని ఎగువ తవణంపల్లి గ్రామంలో రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహంతో హార్టీ కల్చర్, తోటల పెంపకం ద్వారా మూడు సంవత్సరాల పాటు అందే ఆర్థిక సహాయం ఉపాధి అవకాశాలు స్థిరమైన ఆదాయ వనరుల కల్పన, పర్యావరణ పరిరక్షణ, మరియు భూసార సంరక్షణకై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. అనంతరం సపోటా, జామ, అల్లనేరేడు, పనస తదితర విలువైన పండ్ల మొక్కలను నాటారు. నాటిన ప్రతి మొక్కను సక్రమంగా సంరక్షించి శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా రైతులు అభివృద్ధి చెందుటకు అవకాశం ఉంటుందని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ బాల, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ రమ్య, సాంకేతిక నాయకులు దేవరాజు నాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ, పోచమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించాలి

- పరిగి గ్రామ పెద్దలు ఆలయ కమిటీ కుడుముల రజిత వెంకటేష్
- చైర్ పర్సన్ పరిగి మున్సిపల్



**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా పరిగి,జూలై 25:** పరిగి పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే బోనాల పండుగకు సంబంధించి సన్నాహక సమావేశాన్ని బహర్పేట్ పోచమ్మ టెంపుల్ లో నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో పుర ప్రముఖులు పట్టణ పెద్దలు పాల్గొని మైసమ్మ పోచమ్మ బోనాల పండుగ నిర్వహణ గురించి చర్చించడం జరిగింది అందరి సూచనల మేరకు ఆగస్టు 2 మరియు 3వ తారీకులలో మైసమ్మ,పోచమ్మ బోనాలు జనవరి లొమైసమ్మ పండగ నిర్వహించుటకు తీర్మానం చేయడం జరిగింది,.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాలు పరిగి పట్టణ పెద్దలు,స్థానిక నాయకులు యువకులు పాల్గొని ఏకాభిప్రాయంతో తీర్మానం చేయడం జరిగింది.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా దంతవైద్య శిబిరం నిర్వహణ కార్యక్రమం







**కోదాడ జూలై 25,ప్రజావాణి :** ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో జోనల్ ఇంచార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఉచిత దంతవైద్య శిబిరం ప్రారంభించారు. డాక్టర్ రాకేష్ కుమార్ విద్యార్థులకు ఉచిత దంతవైద్య పరీక్షలను నిర్వహించి తగు సలహాలను, సూచనలను తెలియజేశారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వారి యొక్క ఆరోగ్యం ఎంతో అవసరం అన్నారు. రాకేష్ కుమార్ మాట్లాడుతూ దంతాల యొక్క పనితీరుని జీవితంలో ఎంతో అవసరమన్నారు. విద్యార్థులకు ఉచితంగా ఎక్సరే మరియు వివిధ దంత పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు

# బీర్కూర్ లో ఏకలవ్య ఘనంగా జయంతి







**బీర్కూర్ మండలప్రజావాణి :** బీర్కూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఏకలవ్య జయంతిని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అలాగే బీర్కూరు గ్రామ సర్పంచ్ అరిగే ధర్మ తేజ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఏకలవ్యుని కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. సర్పంచ్ అరిగే ధర్మ తేజ మాట్లాడుతూ ఏకలవ్యుడు ఎరుకల జాతి ముద్దుబిడ్డ, గురువు అడగగానే తన బ్రొటనవేలిని రుణప్రాయంగా గురువు గారికి సమర్పించిన గొప్ప శిష్యుడు. అంతేకాకుండా గొప్ప విలువిద్యకారుడు ఎరుకల జాతికే ఆరాధ్య దైవం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఎరుకల సంఘం అధ్యక్షుడు కుతాడి సాయిలు, క్యాషియర్ పీరయ్య, ఆత్మ కమిటీ మెంబర్ కుతాడి శంకర్, నాయకులు శశికాంత్,మాజీ సర్పంచ్ సానెపు గంగారం, బసవరాజ్ పటేల్, వార్డు సభ్యులు నవీన్, సంఘ పెద్దలు బ్రహ్మయ్య, బాలయ్య,అంజయ్య, సాయిలు, మహేష్, ప్రభాకర్, సాయి కుమార్, విజయ్, కుతడి మహేష్, జిన్ను సాయికిరణ్ యువ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు కోటిన్నర రూపాయల విలువైన వైద్య పరికరాలు

- జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన పట్టణ బిజెపి పార్టీ నాయకులు
- బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో





**జమ్మికుంట జులై 25 ( ప్రజావాణి)** జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు అందుతున్న వైద్య సేవల గురించి జమ్మికుంట బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కొలకాని రాజు డాక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం జమ్మికుంట ఆసుపత్రికి దయాలసిస్ సెంటర్ మంజూరు చేసినట్లు ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇంతవరకు దానికి సంబంధించిన వైద్య పరికరాలు రాలేదని పట్టణంలో 70 మంది వరకు దయాలసిస్ బాధితులు ఉన్నారని వారు దయాలసిస్ కొరకు హుజురాబాద్ కరీంనగర్ ప్రాంతాలకు వెళ్లి రావడం ఆర్థికంగా నష్టపోతున్నారని ఇప్పటికైనా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు చొరవ తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని కనీసం నిరుపేదల ప్రజా సమస్యలపై స్పందించడం లేదని ఎద్దేవా చేశారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు కోటిన్నర రూపాయల విలువైన వైద్య పరికరాలు అందించిపేద రోగులకు ఉపశమనం కలిగిస్తున్నారని, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు, టెక్నిషియన్స్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించి ఇరువై నాలుగు గంటలు వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారుఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షులు ఆకుల రాజేందర్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ కనుమల్ల గణపతి కైలాసకొటి గణేష్ అడువాల శ్రీధర్ కొమ్ము అశోక్ ఆకుల తిరుపతి పోచయ్య నసీరుద్దీన్ పూల్లురి ప్రశాంత్ తుర్పాటి శంకర్ కొండాపర్తి ప్రవీణ్ ముకుందా సుధాకర్ అప్పాల రవిందర్ బద్రి యాదవ్ ఎదులాపురం శ్రీనివాస్ చందా సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# రైల్వే అభివృద్ధి పనులకు భూసేకరణ వేగవంతం చేయాలి:

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జులై 25** ఆర్ వో బి ఆర్ యు బి , ఎఫ్ వో బి , నిర్మాణాలకు శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలి ప్రజలకు ఇబ్బందులు లేకుండా అలైన్‌మెంట్ ఖరారు చేయాలని రైల్వే అధికారులకు సూచన దక్షిణ మధ్య రైల్వే పరిధిలో జిల్లాలో చేపట్టనున్న రైల్వే లైన్ల విస్తరణ, ఆధునీకరణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములుతో కలిసి రైల్వే, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఓదెల, పెద్దపల్లి, రామగుండం, అంతర్గాం మండలాల్లో ప్రతిపాదిత రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు ఆర్ వో బి , రోడ్డు అండర్ బ్రిడ్జిలు ఆర్ యు బి , ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు ఎఫ్ వో బి నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.రైల్వే లెవల్ క్రాసింగ్‌ల ప్రస్తుత పరిస్థితి, భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలు, నిర్మాణ పనుల పురోగతిపై రైల్వే, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైల్వే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే కీలక ప్రాజెక్టులని పేర్కొన్నారు. పనులు ఆలస్యం కాకుండా ఉండేందుకు అవసరమైన భూసేకరణను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ప్రజలకు కనీస ఇబ్బందులు కలగకుండా రైల్వే అధికారులు అలైన్‌మెంట్‌ను ఖరారు చేసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణలో తలెత్తే సమస్యలను పరస్పర సహకారంతో వెంటనే పరిష్కరించి ప్రాజెక్టుల అమలుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఓదెల, పెద్దపల్లి, రామగుండం, అంతర్గాం మండలాల్లో ప్రతిపాదిత రైల్వే వంతెనలు, అండర్ బ్రిడ్జిలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద ప్రమాదాల నివారణకు కూడా దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, ఓదెల తహసీల్దార్ వనజ, పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, అంతర్గాం, రామగుండం తహసీల్దార్లు, ఏడీ సర్వేయర్, దక్షిణ మధ్య రైల్వే భూసేకరణ నిపుణుడు పి. దేవరాజు (సికింద్రాబాద్), సీనియర్ సెక్షన్ ఇంజినీర్లు హరిహరాచారి (కాజీపేట్), ఓంప్రకాశ్ (రామగుండం), రైల్వే శాఖ అధికారులు పాల్గొన్నారు.

# 100కు 100% సర్ ప్రక్రియ పూర్తి చేయడమే లక్ష్యం

- నేటికి 98.04% పూర్తి అదనేది అభివృద్ధి ప్రధాత ఉత్తమ్ కృషి కి నిదర్శనం :ముత్తినేని
- గరిడేపల్లిలో సమావేశంలో మాట్లాడుతున్న వికలాంగుల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య



**గరిడేపల్లి ప్రజావాణి జూలై 25 :** వందకు వందశాతం SIR ప్రక్రియను పూర్తి చేయడమే లక్ష్యమని రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్, హుజుర్ నగర్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ ముత్తినేని వీరయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ. హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో వందకు వందశాతం సర్ ప్రక్రియను పూర్తి చేయడమే మా లక్ష్యం అన్నారు.అభివృద్ధి సంక్షేమ ప్రధాత మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి తో నేటికీ 98.04% పూర్తి అయింది అన్నారు మంత్రి వర్యులు గౌరవనీయులు ఉత్తమ్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ద్వారా నియోజకవర్గంలో సర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఓ పక్క మంత్రిగా ఎంత బిజీగా ఉన్నా SIR పై ప్రత్యేక దృష్టి సారించి అనేక సార్లు ప్రత్యక్షంగా 311 మంది BLA లు, 36 మంది సూపర్ వైజర్లతో పార్టీ మండలం ఉపట్టణ అధ్యక్షులు ఇతర కార్యవర్గం లతో మీటింగ్ లు పెట్టడం తో పాటు నిత్యము జూమ్ మీటింగ్ ల ద్వారా అనేక సూచనలు, సలహాలు, రివ్యూ లు చేస్తూ మరియు పార్టీ మండలాల వారీగా, పట్టణాల వారీగా ముఖ్యలకుడఅవసరం అయినా చోట దీూా లకి సైతం ప్రత్యక్షంగా ఎప్పటికప్పుడు ఫోన్లు చేస్తూ దిశా -నిర్దేశము చేయడం వలన దేశములో ఎక్కడ లేని విధంగా SIR లో 98.04% పూర్తి అయింది అన్నారు ఇంతటి సక్సెస్ కి మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని అందరూ మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు, మాజీ ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు పెండింగ్ విషయాలు ను వారీ దృష్టి కి తేవడం వలన నేటికీ నియోజకవర్గ వ్యాప్తంగా 311 బూతులకు గాను 137 బూతుల్లో 100కు 100% పూర్తి చేయడం జరిగిందన్నారు. 174 బూతుల్లో కూడా ఒకటి అర ఓట్లు మాత్రమే మిగిలాయని, మొత్తం నియోజకవర్గంలో 1.96 మాత్రమే పెండింగ్ ఉందని తెలిపారు. దాన్ని కూడా పూర్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి బాల్దూరు సందీప్ ఎడవెల్లి ఉపేందర్ రెడ్డి కొలిపాక లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీ గురు పీఠంలో గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తాం

- అందుకోసం ఏర్పాటు చేస్తున్నాం
- శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ పెద్దగౌని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ



**నర్సాపూర్ శివ్వంపేట ( మన సమగ్ర ప్రజావాణి)జులై 25:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో నెలకొల్పిన శ్రీ గురు పీఠంలో ఈ నెల 29న గురు పౌర్ణమి వేడుకల సందర్భంగా నిర్వహించే వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గురు పూర్ణిమ పూజలను విజయవంతం చేయాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రమాదేవి శివకుమార్ గౌడ్ గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురు పూర్ణిమ పూజలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరు గ్రామానికి చెందిన పెద్దగౌని జిన్నారం రమాదేవి-శివకుమార్ గౌడ్ దంపతులు నిర్మించి ప్రతిష్ఠించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శిరిడి సాయిబాబా దేవతామూర్తులు కొలువుదీరిన ఈ పుణ్యక్షేత్రంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.గురుపౌర్ణమి సందర్భంగా తెల్లవారుజాము నుంచే ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఉదయం 7 గంటలకు శ్రీ మహా దత్తాత్రేయ స్వామివారికి మహారుద్రాభిషేకం, 9 గంటలకు దత్తాత్రేయ అష్టోత్తర శతనామావళి అర్చన, ఉదయం 9.30 గంటలకు గురుస్తుతుల పఠనం, 10 గంటలకు శ్రీ దత్త హారతి, 10.30 గంటల నుంచి శ్రీ గురు చరిత్ర పారాయణం నిర్వహించనున్నారని తెలియజేశారు. అదే విధంగా శిరిడి సాయిబాబా ఆలయంలో ఉదయం 6 గంటలకు కాకడ హారతి, 7 గంటలకు అభిషేకం, 7.30 గంటలకు అర్చన, మధ్యాహ్నం 12 గంటలకు మహా హారతి, మధ్యాహ్నం 2 గంటలకు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి, రాత్రి 9 గంటలకు శేజ్ హారతితో కార్యక్రమాలు ముగుస్తాయి. గురుపౌర్ణమి నాడు పరమ గురువులను దర్శించుకోవడం విశేష పుణ్యమని, భక్తులు కుటుంబ సమేతంగా విచ్చేసి శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, శిరిడి సాయిబాబా ఆశీస్సులు పొందాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కోరారు. పంచవటి క్షేత్రంగా పేరుగాంచిన ఈ అరుదైన శ్రీ గురుపీఠంలోని పంచాయతన గురుపరం పర దేవాలయాన్ని దర్శించుకోవడం ద్వారా ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

# మంథని గురుకులంలో కలకలం: డెటాల్ తాగిన విద్యార్థులు!



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 25, ప్రజావాణి:** మంథని పట్టణంలో కొనసాగుతున్న గురుకుల (బాలురు)పాఠశాల/ కళాశాలలో ప్రాంక్ చేయడం కోసం ఇద్దరు విద్యార్థులు డెటాల్ తాగగా, టీచర్ కొట్టారనే భయంతో మరొకరు అస్వస్థతకు గురై ఆసుపత్రిపాలయ్యారు. రాత్రి పడుకున్నాక తోటి విద్యార్థి చెవిలో యాసిడ్ పోయాలని అనుకున్నట్లు 6వతరగతి విద్యార్థి తెలపడం కలకలం రేపింది. సిబ్బంది నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు గోడలు దూకి గుట్కాలు తెచ్చుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ల్యాబ్ కెమికల్స్, యాసిడ్ వంటి వాటిని పిల్లలకు దూరంగా ఉంచాలని పేరెంట్స్ కోరారు.

# బీసీ కాలనీ సమస్యను జటిలం చేస్తున్నారా..?

- ప్రజల మంచినీటి బోర్ పని చేయడం లేదని పంచాయతీ కార్యదర్శి వివరణ...!
- జాడలేని ఎస్ఎస్పి అధికారులు
- దుర్వాసన అపరిశుభ్రత మధ్య కాలనీవాసుల జీవనం
- నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీలో నెలకొన్న దుస్థితి...
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...4

పెంట కుప్పలు... మంచినీటి బోరు మధ్యలో ఇప్పుడు స్మశాన వాటిక







**నేలకొండపల్లి ప్రతినిధి మన ప్రజావాణి జూలై 25 శనివారం**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రం మేజర్ గ్రామపంచాయతీలో ని బీసీ కాలనీలో ప్రధానంగా ఎన్ఎస్పి కాల్వకట్ట దగ్గర అపరిశుభ్రత ఆక్రమణలు రాజ్యమేలుతున్న సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోకపోగా సమస్యను మరింత జటిలం చేసే దిశగా సమస్యను తప్పుదారి పట్టిస్తున్నట్లు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా మన ప్రజావాణి ప్రతినిధి ఇటీవల పంచాయతీ కార్యదర్శి సంపత్ ను వివరణ కోరగా బీసీ కాలనీ చివర ఎన్ఎస్పి కాల్వ కట్ట వద్ద బోరింగ్ పనిచేయడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ఆ బోరింగ్ పనిచేస్తున్నట్లు ఆ నీటిని ఉపయోగించుకుంటున్నట్లు కాలనీవాసులు అంటున్నారు. కాగా ఈ ప్రాంతంలో పెంట దిబ్బలు ఉండటంతో జంతువు కళేబరాలు అక్కడ కొందరు వేయడంతో ప్రయాణికులతో పాటు కాలనీ వాసులకు దుర్వాసన నిత్యం వెదజల్లుతోందని పలువురు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఈ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేయకపోవడంతో దోమలు తో పాటు దుర్వాసన వెదజల్లుతోందని పలువురు అంటున్నారు. ఎన్ఎస్పి కాలువను ఆక్రమించి ప్రైవేటు వ్యక్తులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ సంబంధిత పంచాయతీ ఎన్ఎస్పి అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మేజర్ గ్రామపంచాయతీ లో నీ బీసీ కాలనీలో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం విశేషం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని స్థానికులు ఒక ప్రకటనలో కోరుతున్నారు.

# గురుకులంలో డెటాల్ తాగిన ఇద్దరు విద్యార్థులు

- ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స
- ఆసుపత్రి బెడ్ల మీద విద్యార్థులు..? జూమ్ మీటింగ్ లో ఉపాధ్యాయులు..
- ప్రజాసంఘాల పరామర్శ





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 25, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని గురుకుల పాఠశాల హాస్టల్ లో అనుమానాస్పద స్థితిలో డెటాల్ తాగిన ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే వివిధ ప్రజాసంఘాల నాయకులు ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులను పరామర్శించారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ నాయకులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, సెలైన్ పెట్టి చికిత్స చేస్తున్న విద్యార్థులకు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. మంథని సాంఘిక సంక్షేమ బాలుర హాస్టల్ లో ఏ కారణాల వల్ల విద్యార్థులు డెటాల్ తాగారో తెలియాల్సి ఉండగా విద్యార్థులు మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతు ఉండగా సంబంధిత హౌస్ మాస్టర్, హెల్త్ సూపర్వైజర్ యాజమాన్యం, సంబంధిత హాస్టల్ ప్రిన్సిపాల్ ఇతర టీచర్లు ఉన్నత స్థాయి అధికారులతో జూమ్ మీటింగ్ లో ఉన్నామని చెప్పడం పట్ల ప్రజా సంఘాల నాయకులు అగ్రహం వ్యక్తం చేసారు. గతంలో మంథని గురుకుల హాస్టల్ లో ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయని ఇంకా ఇలాంటి ఘటనలే తిరిగి పునరావృతం కాకుండా ఉండాలని అన్నారు. పరామర్శించిన ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, గురుకులాల్లో విద్యార్థుల భద్రత, ఆహారం, వసతులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు .ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మంథని లింగయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజకుమార్ పాల్గొన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇది విద్యార్థుల విజయం



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, జూలై 25, ప్రజావాణి:** మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మదన్న ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేంద్ర మంత్రి రాజీనామా పై మాట్లాడారు. ఇది విద్యార్థుల విజయం అని కొనియాడడం జరిగింది. విద్యార్థుల విజయాన్ని గొప్పగా కీర్తించడం జరిగింది . దేశవ్యాప్తంగా నిర్వహించినటువంటి నీట్ పరీక్షలో జరిగినటువంటి పేపర్ లీకేజీ విషయంలో అనేక మంది విద్యార్థులు మరణించడం జరిగింది. ఇట్టి విద్యార్థులకు న్యాయం జరగాలని విద్యాశాఖ మంత్రి అయినటువంటి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని మరణించిన విద్యార్థులకు నష్టపరిహారం అందించాలనే డిమాండ్లతో సోనం వాన్చ్ మొదలుపెట్టినటువంటి దీక్ష సిజేపి మద్దతుతో జరిగినటువంటి విద్యార్థుల పోరాటం చివరికి విజయవంతం అయింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చివరికి రాజీనామా కూడా చేయడం జరిగింది. ప్రజలు కార్మికులు కర్షకులు విద్యార్థులు న్యాయమైన విషయంలో తిరగబడితే ఏ విధంగా ఉంటదో విద్యార్థులు నిరూపించడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ రాష్ట్రంలో ఓట్ల కోసం అబద్ధాలు చెప్పి 420 హామీలు చెప్పి ఆరు గ్యారెంటీలు చెప్పి మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీపై కూడా ప్రజలు తిరుగుబాటు చేస్తారని తెలియజేశారు. అదేవిధంగా ఈ 420 హామీల చైర్మన్ మంథని శాసనసభ్యులు దుద్దిల్ల శ్రీధర్ కు కూడా ఇదే గతి పడాలని పడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏగోళం శంకర్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, కనవేన శ్రీనివాస్,మంథని మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, మంథని లక్ష్మణ్, పుప్పాల తిరుపతి,పోలు కనక రాజు,యాకూబ్, అసిఫ్, జావిద్, ఖలీల్, బోనాల నరేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ప్రజా సమస్యలపై ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి ఆకస్మిక తనిఖీ

- కాలనీల్లో మౌలిక వసతుల పరిశీలన.. ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై అవగాహన.. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపు





**అమీన్పూర్, జూలై 25 (ప్రజావాణి):**అమీన్పూర్మండలంలోని పలు కాలనీల్లో ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి శనివారం ఆకస్మికంగా పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను పరిశీలించారు. అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ సూచన మేరకు జరిగిన ఈ పర్యటనలో బీరంగూడ, అమీన్పూర్ డివిజన్ల పరిధిలోని పటేల్‌గూడ, కిష్టారెడ్డిపేట్ గ్రామాలతో పాటు సుమారు 20 కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సరఫరా, విద్యుత్, పార్కులు, ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని పరిశీలించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా మౌలిక వసతుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, హైదరాబాద్‌కు సమీప ప్రాంతాల్లోనే మౌలిక వసతుల కొరత ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌తో పాటు సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకుని, అవసరమైతే వివరాలను సరిచేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పటేల్‌గూడలోని శ్రీ ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్‌తో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, బీజేపీ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరికి చేరువగా ఎండీఆర్ ఫౌండేషన్ ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌లు

- 20వ రోజూ నిరంతర సేవలు.. వేలాది మందికి ఓటరు నమోదు ప్రక్రియలో సహకారం





**పటాన్‌చెరు, జూలై 25 (ప్రజావాణి):**ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ నాయకత్వంలో పటాన్‌చెరు పట్టణంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ సేవా కార్యక్రమాలు 20వ రోజూ విజయవంతంగా కొనసాగాయి. ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తూ ఎండీఆర్ ఫౌండేషన్ హెల్ప్‌డెస్క్‌లు విశేష ఆదరణ పొందుతున్నాయి. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా విద్యార్థి వాలంటీర్ల బృందాలను ఏర్పాటు చేసి, దరఖాస్తు ఫారాలు నింపడం, అవసరమైన పత్రాలపై అవగాహన కల్పించడం, నమోదు స్థితిని పరిశీలించడం, సందేహాలకు సమాధానాలు ఇవ్వడం వంటి సేవలను అందిస్తున్నారు. అలాగే బీఎల్ఓలకు అవసరమైన సహకారం అందిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా సాగేందుకు తోడ్పాటునందిస్తున్నారు. శ్రీనగర్, రాంకీ సింఫనీ, సింఫనీ పార్క్ హోమ్స్, ఏపీఆర్ లగ్జరియా, ప్రణీత్ ప్రణవ్ నైట్‌వుడ్స్, బండ్లగూడ గ్రామపంచాయతీ, శ్రీరామ్‌నగర్ కాలనీ, శాంతినగర్, రాఘవేంద్ర కాలనీ, మంజీరా స్కూల్ పరిసరాలు, గౌతమ్‌నగర్, మున్నూరుకాపు ఫంక్షన్ హాల్‌తో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎండీఆర్ ఫౌండేషన్ ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ల ద్వారా వేలాది మంది ప్రజలు సేవలు పొందారు. ఈ సేవా కార్యక్రమాలను స్థానికులు, విద్యార్థులు, బీఎల్ఓలు అభినందించారు. ప్రజా ప్రయోజనాల కోసం ఎండీఆర్ ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యంత కీలకమని, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ఎలాంటి సహాయం అవసరమైనా ఎండీఆర్ ఫౌండేషన్ హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# దేశ ప్రయోజనాల కోసం పదవికైన రాజీనామా చేయడం బీజేపీ సంస్కృతి

- ఎల్కతుర్తి బీజేపీ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎర్రోళ్ల రాజు.



**ఎల్కతుర్తి ప్రజావాణి న్యూస్:-**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామ అంశంపై ఎల్కతుర్తి బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల రాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ"మా భారతీయ జనతాపార్టీకి వ్యక్తులు,పదవులు,పార్టీ కంటే దేశ ప్రయోజనాలే అత్యంత ముఖ్యమైనవి. అదే సిద్ధాంతాన్ని ధర్మేంద్ర ప్రధాన్ తన నిర్ణయంతో మరోసారి నిరూపించారు. అని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ దేశభక్తి,క్రమశిక్షణ, జవాబుదారీతనానికి ప్రతీక అని ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. ఏ పదవిలో ఉన్నా దేశ ప్రయోజనాలకు భంగం కలిగించే పరిస్థితి వస్తే పదవులను సైతం త్యాగం చేసే నాయకత్వం బీజేపీకి ఉందన్నారు దేశ అభివృద్ధి, యువత భవిష్యత్, పారదర్శక పాలన,అవినీతి రహిత పరిపాలన లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేసే పార్టీలకు భిన్నంగా,బాధ్యత స్వీకరించడం,నైతిక విలువలను కాపాడటం బీజేపీ ప్రత్యేకత అని అన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఎలాంటి నిర్ణయమైనా తీసుకునే ధైర్యం,చిత్తశుద్ధి భారతీయ జనతా పార్టీ నాయకత్వానికే ఉందని,అదే బీజేపీ సిద్ధాంతం,సంస్కృతి అని ఎర్రోళ్ల రాజు స్పష్టం చేశారు.

# జనార్దన్ రెడ్డి ప్రథమ వర్ధంతి లో పాల్గొన్న ఎమ్మెల్యే

- పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**తొర్రూర్ జూలై 25(ప్రజావాణి)**కాంగ్రెస్ నాయకుడు కేతిరెడ్డి నరేష్ రెడ్డి తండ్రి కేతిరెడ్డి జనార్దన్ రెడ్డి ప్రథమ వర్ధంతిలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పపాల్గొన్నారు. అనంతరం కీర్తిశేషులు అయిన జనార్దన్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. తధానంతరం నరేష్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు అయిన జనార్దన్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆమె దేవుడిని ప్రార్థించారు. పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ఎలాంటి కష్టం వచ్చినా అన్నివేళలా అండగా ఉంటానని ఆమె అన్నారు. అదేవిధంగా ఇలాంటి, సంఘటనలు జరిగినప్పుడు పార్టీ కార్యకర్తలు నాయకులు బాధిత కుటుంబాలకు భరోసా కల్పించాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా కేతిరెడ్డి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ తూ నం శ్రావణ్, వైస్ చైర్మన్, సోమ రజిని రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ జక్కా మహబూబ్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దసాని సురేష్, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, వార్డు కౌన్సిలర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# వైభవంగా వన సత్తెమ్మ తల్లి ప్రత్యేక పూజలు



**చింతలపాలెం, జూలై 25: ( ప్రజావాణి )** చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టు నెమలిపురి కాలనీలో నిర్మాణంలో ఉన్న వన సత్తెమ్మ తల్లి గుడి పునః ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా శనివారం తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో వజినేపల్లి, నెమలిపురి గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. రానున్న శ్రావణమాసంలో వన సత్తెమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ వృక్షం వెల్ఫేర్స్ ప్రతినిధి ఆవుల సైదేశ్వరావు, రామ ప్రభాకర్, కొమ్ము కటయ్య, వజినేపల్లి సర్పంచ్ కొండపల్లి సుందర్ రావు, నెమలిపురి గ్రామ మాజీ సర్పంచ్ కొమ్ము గుర్వయ్య, కొమ్ము కృష్ణ, రామిశెట్టి కాళేశ్వరావు, తుమ్మేశ్వరావు, హరీష్, బోష్, రాము, వన సత్తెమ్మ తల్లి దేవస్థాన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# పాపం పండింది... అక్రమాలకు రట్టయింది...?

- పందిళ్ళపల్లి మాజీ పంచాయతీ కార్యదర్శి పై వేటు..?
- కార్యదర్శి అక్రమాలు అవకతవకలపై విచారణ అధికారులుగా నియామకం....!
- వెలుగు చూసిన సివిల్ సర్వీసెస్ చట్టం నిబంధనల ఉల్లంఘనలు....?
- చేసిన ఉల్లంఘనలు చాలాదన్నట్లు ఇటీవల కొన్ని తప్పుడు వాంగ్మూలాలు సృష్టి...?
- రికార్డులు సురక్షితం... కానీ దాచి పెట్టారా అంటున్న జనాలు...?
- "మన ప్రజావాణి" ప్రత్యేక కథనాలకు బాధితులు ప్రజా సంఘాలు హర్షం
- ఖమ్మం జిల్లాలో మెరిసిన ప్రజావాణి... బాధితులకు దక్కిన న్యాయం
- మన ప్రజావాణి ప్రత్యేక కథనం...


సొమ్ము ఒకటిది ....
"సోకు" మరొకరిది...?


మన ప్రజావాణి కథనానికి విశేష స్పందన..!



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**


శివుడు ఆజ్ఞలు లేనిది చీమలైన కుట్టవు అంటారు.. ఎక్కడో మారుమూల పల్లె కాదు... కుగ్రామం అంతకంటే కాదు.. చైతన్యవంతమైన ఖమ్మం జిల్లా కేంద్రానికి పట్టుమని పది కిలోమీటర్ల దూరంలో ఆ పల్లె. సంపాదనకు రుచి మరిగి అక్రమాలకు ఒడి కడుతూ ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా రికార్డులలో మార్పులు చేర్పులు సృష్టించి అక్రమాలు వెలుగు చూసిన తర్వాత వాటిని శిథిలం చేయటం లేదా కనిపించకుండా చేయడం అక్కడ పనిచేసిన ఓ మాజీ కార్యదర్శి కి వెన్నతో పెట్టిన విద్యగా వెలుగు చూసిన అక్రమాల బాగోతం. మన ప్రజావాణి తెలుగు దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రతినిధి సేకరించిన సమాచారం మేరకు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహించిన నాటి పంచాయతీ కార్యదర్శి ప్రస్తుత మధిర మండలం మాటూరు పంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు పందిళ్ళపల్లి గ్రామంలో సుమారు ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించినట్లు ప్రభుత్వ రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. సదరు మాజీ పంచాయతీ కార్యదర్శి సివిల్ సర్వీసెస్ చట్టం 1991 ప్రకారం ప్రభుత్వ నిబంధనలు నియమాలు ప్రకారం పని చేయాల్సి ఉండగా ఆ నిబంధనలు ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడినట్లు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెరువు మాదారం గ్రామానికి చెందిన బాధితులు గత ఏడాది నవంబర్ నెలలో ప్రజావాణి గ్రీవెన్స్ లో నాటి జిల్లా కలెక్టర్ డిపిఓ కు ఫిర్యాదు చేశారు. దీనికి తోడు మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సమగ్ర ఆధారాలతో వరుస కథనాలు ప్రచురితం కావడంతో స్పందించిన నాటి కలెక్టర్ డిపిఓ ఈ ఫిర్యాదును సుమోటోగా స్వీకరించి డిపిఓ ను విచారణ చేసేందుకు ఆదేశించిన నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు రెండు దశల్లో విచారణ చేసి సదరు మాజీ పంచాయతీ కార్యదర్శికి షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణ నివేదిక ఆధారంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ సివిల్ సర్వీసెస్ చట్టం నిబంధనలు ఉల్లంఘించినట్లు ప్రధానంగా 1991 సెక్షన్ (20) 20(2) ప్రకారం నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆ మేరకు 1991 నియమావళి ప్రకారం 20(5) డిపిఓ ను విచారణ అధికారిగా నియమిస్తూ స్థానిక చింతకాని మండల పంచాయతీ అధికారిని ప్రజెంటింగ్ అధికారిగా నియమిస్తూ విచారణ చేసి నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

కాగా పంచాయతీ కార్యదర్శి 1964 లోని రూల్ 24 ని ఉల్లంఘించినందుకు చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. సదరు మాజీ పంచాయతీ కార్యదర్శి విధుల్లో కొన్ని అక్రమాలకు పాల్పడినట్లు అందిన ఫిర్యాదు మేరకు 1991 రూల్ 20 ప్రకారం విచారణ ప్రక్రియ ప్రారంభించినట్లు సమాచారం

## ఆన్లైన్లో అలా... రిజిస్ట్రేషన్ లో ఇలా...!


"సోకు" మరొకరిది...?
మన ప్రజావాణి కథనానికి విశేష స్పందన..!

అందింది. ఈ అంశాలపై పది రోజుల్లోగా లిఖితపూర్వకంగా సమాధానాన్ని అందించాలని ఆదేశిస్తూ ఆదేశాలు వెలుబడ్డాయి. పది రోజుల్లో అవకతవకలను అంగీకరించడం లేదా తిరస్కరించడం చేయాల్సి ఉంటుందని అలా జరగని పక్షంలో అందుబాటులో ఉన్న నిబంధనలు మేరకు సమాచారం ఆధారంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు పంచాయతీ రికార్డులు పదిలంగా ఉన్నట్లు ఎటువంటి ప్రమాదానికి గురికాలేదని ఉద్దేశపూర్వకంగా ఈ అక్రమాల వెనుక ఉన్న కొందరి అండదండలతో గుట్టుగా ఉంచినట్లు సమాచారం వాస్తవంగా పంచాయతీ కార్యాలయం దద్ధమైనప్పుడు రెండు మాత్రమే ఫైలు అదికూడా పహానిలు కాలిపోయినట్లు నాటి మాజీ పంచాయతీ కార్యదర్శి ప్రస్తుతం ఎర్రుపాలెం మండలం రెవెన్యూ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న రవికుమార్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా సదరు పంచాయతీ కార్యదర్శి వ్యవహరించిన తీరు వలన ఓ కుటుంబం చిన్న బిన్నమైనట్లు లోతుగా పరిశీలన చేస్తే మరిన్ని అంశాలు వెలుగు చూసే అవకాశం ఉందని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల అందరితో మంత్రాలు జరిపి ఎంపీ ఓ విచారణ సమయంలో తన హయాంలోనే రికార్డులు ధ్వంసం అయినట్లు తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించినట్లు సమాచారం 2004లో రెండు పహానిలుమాత్రమే కాలిపోయినట్లు నాటి పంచాయతీ కార్యదర్శి నేటి రెవెన్యూ ఇన్స్పెక్టర్ వ్యాఖ్యానించడం విశేషం.ఎటువంటి లింకు డాక్యుమెంట్లు ముటేషన్లు లేకుండా సమాచారం అందించకుండా అక్రమాలకు పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులు ఎట్టకేలకు పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవడం పట్ల బాధితులు ప్రజాసంఘాల కార్యకర్తలు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పందిళ్ళపల్లి


ప్రజావాణి
11 | ప్రజావాణి | జనరల్ న్యూస్
తాత్కాలిక పన్నులు వసూలు చేసాం...!

పంచాయతీ రికార్డులు తారుమారు అక్రమాల గురించి మన ప్రజావాణి తెలుగు దినపత్రిక వరుస కథనాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన వ్యక్తం అవుతుంది.

**లిఅక్రమాల దిట్ట... అనర్హులగుట్ట**

**అడ్డదారుల్లో రికార్డులు తారుమారు తో వచ్చిన హక్కులతో దర్జాగా రిజిస్ట్రేషన్ వ్యవహారం మరికొన్ని సమగ్ర వివరాలతో ఆధారాలతో.. రేపటి కథనంలో వేచి చూడండి...!**

# శ్రీకృష్ణుడికి ఒక్క నమస్కారం ఎంత విలువైందో తెలుసా? - రోజూ చేశారంటే ఎంతో ఫలం అంటున్న పండితులు!

దేవుడికి, గురువులకు, పెద్దలకు నమస్కారం చేస్తుంటాం. మనలో ఉన్న అహంకారాన్ని తగ్గింపజేసి, పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్ తెలిపారు. మన సంప్రదాయంలో నమస్కారానికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? అవి ఎన్ని రకాలు? రోజూ శ్రీకృష్ణుడికి నమస్కారం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.సంప్రదాయ గ్రంథాల ప్రకారం నమస్కారమునకు ఉన్న ప్రాధాన్యతను పరిశీలిస్తే, నమస్కారము అంటే 'నేను నీకంటే తక్కువ వాడిని, నేను నీకు దాసుడిని' అని అర్థం. మనలో ఉన్నటువంటి అహంకారాన్ని తగ్గింపచేసుకుని పరమాత్మ భావాన్ని అంతటా దర్శించడమే నమస్కారంలో ఉన్న అంతరార్థం. అందుకే ధర్మశాస్త్ర గ్రంథాలు ఏం చెబుతాయంటే, అనేక వేల అశ్వమేధ యాగాలు చేసిన తర్వాత అవభృథ స్నానం అని ఒక ప్రత్యేక స్నానమాచరిస్తారు. ఆ అవభృథ స్నానం అనేది కొన్ని కోట్ల జన్మల పాపాలన్నీ పటాపంచలు చేస్తుందట.

**రోజూ శ్రీకృష్ణుడిని పూజిస్తే**

అవభృథ స్నానం అనే ప్రత్యేక స్నానం ఎంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందో శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేస్తే అది అంతటి అద్భుత ఫలితాలను కలిగింపజేస్తుందని ప్రామాణిక గ్రంథాలన్నీ తెలియజేస్తున్నాయి. అందుకే, రోజూ తప్పకుండా శ్రీకృష్ణ పరమాత్మకు ఒక్క నమస్కారం చేసుకుని మన కార్యక్రమాలను ప్రారంభించినట్లయితే అద్భుతమైన శుభ ఫలితాలను సిద్ధింపచేసుకోవచ్చంటున్నారు ఆధ్యాత్మికవేత్త మాచిరాజు. గురువులు, పెద్దలు, ఎవరు కనిపించినా సరే నమస్కరించడం ద్వారా విప్రయోజనాలు చేకూరతాయంటున్నారు.

**నమస్కారం ఎన్ని రకాలంటే?**

నమస్కారం అనేది 'కాయికం, వాచికం, మానసికం' అని మూడు రకాలుగా ఉంటుంది. కాయికం అంటే శరీరంతో చేసే నమస్కారం అని అర్థం. వాచకం అంటే మాటతో చేసే నమస్కారం. ఇక మానసికం అంటే మనసులో ఎదుటివారికి నమస్కారం చెప్పుకోవడం. వీటిల్లో ఏ నమస్కారమైన ఉత్తమ ప్రయోజనాలను కలిగింపజేస్తుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు.మన సంప్రదాయ గ్రంథాల్లో 'కాయికం' అనే నమస్కారాన్ని మళ్లీ నాలుగు రకాలుగా చెప్పారు. అవేంటంటే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం, పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం.

ఏకాంగ నమస్కారం అంటే ఏమిటంటే, ఎవరైనా పెద్దలు కానీ, గురువులు కానీ కనిపించినప్పుడు కేవలం శిరస్సు వంచి



నమస్కారం చేయడం. ఇది కూడా ఉత్తమ ఫలితాలను కలిగింపజేస్తుందంటున్నారు.

త్రయాంగ నమస్కారం అంటే ఏమిటనగా, పెద్దలు, గురువులు కనిపించినప్పుడు శిరస్సు వంచి రెండు చేతులు శిరస్సు మీద ఉంచి చేసే నమస్కారం. అయితే, ఏకాంగ నమస్కారం, త్రయాంగ నమస్కారం కంటే పంచాంగ నమస్కారం, సాష్టాంగ నమస్కారం అద్భుతమైన శుభఫలితాలను కలిగింపజేస్తాయని చెబుతున్నారు.పంచాంగ నమస్కారం విషయానికొస్తే, శిరస్సు, రెండు చేతులు, రెండు భుజాలు మోకాళ్ల మీద ఉంచి మోకాళ్ల మీద చేసే నమస్కారంను 'పంచాంగ నమస్కారం' అనే పేరుతో పిలుస్తారు."పూజ" చేసేటప్పుడు నేల మీద కూర్చోకూడదంటారు ఎందుకు? - మరి ఎలా చేస్తే మంచి ఫలితాలు?సాష్టాంగ నమస్కారం అంటే ఏమిటంటే, రెండు చేతులు, రెండు భుజాలు, శిరస్సు, గడ్డం, రెండు చెవులు వీటన్నింటిని కూడా నేల మీద ఉంచి మోకరిల్లి చేసే నమస్కారాన్ని "సాష్టాంగ నమస్కారం" అంటారు. అన్ని నమస్కారాల కంటే ఇది చాలా శక్తివంతమైనది, గొప్పదిగా చెబుతారు.

శరీరంలో ఉన్నటువంటి ఎనిమిది అవయవాలతో చేసే నమస్కారం అని అర్థం. పెద్ద పెద్ద గురువులకు, దైవానికి సాష్టాంగ నమస్కారం చేస్తే ఫలితం అనేది చాలా అద్భుతంగా ఉంటుంది. అయితే, పురుషులు మాత్రమే సాష్టాంగ నమస్కారం చేయాలి. స్త్రీలు ఈ నమస్కారం చేయరాదు. మహిళలు పంచాంగ నమస్కారం మాత్రమే చేయాలి.


ఎటువంటి నమస్కారం చేయటానికి వీలుకానీ పక్షంలో అంజలి బంధం చూపించాలని చెబుతున్నారు జ్యోతిష్యులు మాచి రాజు. దేవాలయానికి వెళ్లినప్పుడు అక్కడ భగవంతుడే గొప్పవాడు. అందుకే, దేవాలయంలో పెద్ద పెద్ద గురువులు, పీఠాధిపతులు దేవాలయంలో కనిపించినప్పటికీ అక్కడ వారికి సాష్టాంగ నమస్కారం చేయకూడదు.దేవాలయం దాటి బయటకు వచ్చాకే వారికి సాష్టాంగ నమస్కారం చేయాలి. అటువంటప్పుడు దైవస్వరూపమైనవారు, పీఠాధిపతులు, గురువులు, యతులు దేవాలయంలో కనిపించినప్పుడు వాళ్లకి అంజలి బంధం చూపించాలి.

అంజలి బంధం అంటే ఏమిటంటే, అరచేతులను పూర్తిగా మూసి ఉంచకుండా కొద్దిగా ఓపెన్ చేసి ఉంటే దాన్ని అంజలి బంధం అంటారు. అలా అంజలి బంధంతో గురువులకు నమస్కార భావన చూపించినట్లయితే నీ పట్ల నేను దాసుడిగా ఉన్నాననే అర్థం వస్తుంది.

అలాగే, ఎప్పుడైనా సరే గురువుల పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు లేదా పెద్ద పెద్ద వారి పాద పద్మాలకు నమస్కరించేటప్పుడు మన కుడి చేయి వారి కుడి పాదం మీద, ఎడమ చేయి ఎడమ పాదం మీద ఉండాలి. అలా ఉంచేటప్పుడు కూడా కుడి చేయి పైన ఉండాలి. ఎడమ చేయి కింద ఉండాలి. ఆవిధంగా చేతులను ఉంచి నమస్కారం చేసినట్లయితే దాని వల్ల గురువుల సంపూర్ణమైన అనుగ్రహం కలుగుతుంది. గురు బలాన్ని పెంపొందింపచేసుకోవచ్చంటున్నారు . ఇలా మీరూ నమస్కారంలో ఉన్న ప్రత్యేక విధివిధానాలు పాటిస్తూ నమస్కార భావనతో మెలగండి. అంతటా ఉన్నటువంటి భగవంతుడి అనుగ్రహానికి సులభంగా పాత్రులు అవ్వండి అని చెబుతున్నారు ఆధ్యాత్మిక ప్రవచనకర్త మాచిరాజు కిరణ్ కుమార్.

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న

# ఒత్తిడి వల్ల శరీరం విశ్రాంతి కోల్పోతుందా? - నాడీ వ్యవస్థను ప్రశాంతపరిచే మార్గాలు ఇవేనట!



ఒత్తిడి తీవ్రమైతే నాడీ వ్యవస్థ అతిగా స్పందిస్తుంది. దీంతో మనసు ఉద్రిక్తంగా మారుతుంది. శరీరం విశ్రాంతిని కోల్పోతుంది. ఈ క్రమంలో నాడుల స్పందనను నెమ్మదింపజేయడానికి ఎన్నో పరిష్కారాలు ఉన్నాయంటున్నారు నిపుణులు.

ఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, ఆందోళన తరచూ శరీరంలో మొదలవుతుంది కానీ, మనసులో కాదు. ఇది నాడీ వ్యవస్థను శాంతపరచడం ద్వారా జరుగుతుంది. కాబట్టి, మన ఆలోచనల్ని దానిపై మళ్లించడం, శ్వాసను గమనించాలి. అలాగే, నేలపై మన పాదాలను అనుభూతి చెందడం, చుట్టూ ఉన్న పరిసరాలపై శ్రద్ధ పెట్టాలి. ఇది మిమ్మల్ని ఆలోచనల నుంచి బయటకు తీసుకువచ్చి, వర్తమానంలోకి తీసుకురావడానికి సహాయపడుతాయని నిపుణులు చెబుతున్నారు. తద్వారా, ఒత్తిడి తగ్గుతుందంటున్నారు.మానసిక స్థితిని అర్థం చేసుకోవడం : నాడీ వ్యవస్థ ఎప్పుడు ఉత్తేజితమవుతుందో మొట్టమొదట గుర్తించాలి. 'ఇప్పుడు నా శరీరంలో ఏం జరుగుతోంది? నేను కోపంగా, అశాంతితో లేదా ఆందోళనగా ఉన్నానా? అని మనల్ని మనం ఆత్మావలోకనం చేసుకోవాలి. ఇలా చేస్తే ప్రతిచర్య, ప్రతిస్పందన మధ్య ఓ విరామాన్ని సృష్టించి ఒత్తిడిని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు

"ప్రెగ్నెన్సీ"లో నిద్ర పట్టడం లేదా? - ఇలా చేస్తే మంచిదట!వేగాన్ని తగ్గించుకోవడం : ఒత్తిడి, ఆందోళన అత్యవసరాన్ని సృష్టిస్తాయి. ప్రతి పని ముఖ్యమైనదిగా అనిపిస్తుందట. మన నాడీ వ్యవస్థ వేగానికి ప్రతిస్పందిస్తుంది. కాబట్టి, కదలికలు, మాటలు, శ్వాసను నెమ్మదిగా చేయడం ద్వారా మనం సురక్షితంగా ఉన్నామని శరీరానికి సంకేతం పంపొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.మనం తరచూ ఒత్తిడి, ఆందోళనకు గురైనట్లు లేదా విశ్రాంతి లేనట్లుగా కనిపిస్తే, ఈ స్థితిలో ఎక్కువ సేపు గడిపామని దానర్థం. ఇలాంటప్పుడు ఒత్తిడి, ఆందోళన ఎక్కడ మొదలైందో ఆలోచించాలి. నాడీవ్యవస్థ స్తంభించడానికి కారణాలను తెలుసుకోవాలి. నాడీవ్యవస్థను నియంత్రించుకోవాలి. అంటే, మన శరీరం ప్రశాంతంగా ఉండటానికి తగినంత సురక్షితంగా భావించేలా సహాయపడాలి. - ఒవెన్ ఓ కెన్, బ్రిటన్?కు చెందిన సుప్రసిద్ధ మనోవైద్య నిపుణుడు

అంతర్గత సంఘర్షణకు చెక్ : ఒత్తిడి భావనను ప్రతిఘఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, టించడానికి బదులుగా దాన్ని అనుమతించాలట. మన భావాలతో పోరాడినప్పుడు మరో పొర ఉద్రిక్తతను జోడించినట్లు లెక్క. ఆందోళనకు అడ్డుపడకుండా ఉండే అది అంతర్గత సంఘర్షణను తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. నాడీ వ్యవస్థ కుదుటపడటానికి సహాయపడుతుందని అంటున్నారు.

బ్రేక్ తీసుకోవడం : ఒత్తిడి వలయంను ముందుగానే నిలువరించాలట. మనం తీసుకునే చిన్న బ్రేక్ కూడా ఈ వలయం తీవ్రం కాకుండా ఆపగలదు. ఈ క్రమంలో ఒత్తిడి సంకేతాలను ఎంత ముందుగా గమనిస్తే, స్పందన అంత సువుతుందని నిపుణులు సూచిస్తున్నారు.రోజువారీ అలవాట్లలో మార్పులు : రోజులో సురక్షితమైన క్షణాలను సృష్టించుకోండి. మన నాడీవ్యవస్థ నిరంతరం సంకేతాల కోసం వెతుకుతూ ఉంటుంది. ఏ విధమైన ఆటంకాలు లేకుండా కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం, కొద్దిసేపు నడవడం, నిరంతర సమాచార ప్రసారానికి దూరంగా ఉండటం క్రమం తప్పకుండా చేసినప్పుడు, చిన్న విరామాలు కూడా ఆందోళన నుంచి ఉపశమనానికి తోడ్పడతాయని నిపుణులు సలహా ఇస్తున్నారు.

ఒత్తిడిలో ఓ సాధారణ ధోరణ ఏమిటంటే, మనం అనుకున్న రీతిలో దాన్ని పరిష్కరించాలనుకోవడం. కానీ ఇది తరచుగా మరింత ఒత్తిడిని సృష్టించగలదని నిపుణులు చెబుతున్నారు. ఆందోళన అనేది మానవ సహజమని, దాన్ని పూర్తిగా తొలగించాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు.

శరీరం సహజ ప్రతిస్పందన : ముప్పును పసిఆలోచనల నుంచి వర్తమానంలోకి : ఒత్తిడి, గట్టినపుడు శరీరం సహజంగానే పోరాటమైనా చేస్తుంది లేదా పలాయన మార్గాన్ని ఎంచుకుంటుంది. ఆ సమయంలో వేగవంతమైన శ్వాస, కండరాలు బిగువుగా మారడం, గుండె వేగంగా కొట్టుకోవడం, అప్రమత్తం కావడం లాంటివి ఉండొొచ్చంటున్నారు నిపుణులు. ఇవన్నీ మనల్ని మనం రక్షించుకోవడానికి ఉద్దేశించినవట. కానీ, మన నాడీ వ్యవస్థ వాస్తవ ప్రమాదానికి, ఆందోళనకరమైన ఆలోచనలకు మధ్య తేడాను ఎల్లప్పుడూ గుర్తించదు. కాబట్టి, రోజువారీ ఒత్తిడి కూడా పోరాటం లేదా పలాయనం ప్రతిస్పందనను ప్రేరేపించొొచ్చట. మనం పోరాటం లేదా పలాయన స్థితిలో చిక్కుకుపోయినట్లు భావిస్తే, దాని నుంచి బలవంతంగా బయటకు రావడం లక్ష్యం కాకూడదని నిపుణులు చెబుతున్నారు. దానికి బదులుగా, శరీరానికి సున్నితంగా భద్రతా సంకేతాలు ఇవ్వడంపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# టీమిండియా వరుస ఓటములపై బీసీసీఐ సమీక్ష..



టీమిండియా వరుస ఓటములపై సమీక్ష నిర్వహించేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సిద్ధమైనట్లు తెలుస్తోంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లతో అత్యవసర సమావేశం నిర్వహించి వరుస పరాజయాలకు వివరణ కోరాలనే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు సమాచారం. భారత జట్టు పేలవ ప్రదర్శనపై బీసీసీఐ అధికారులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది.జింబాబ్వేతో జరుగుతున్న టీ20 సిరీస్ ముగిసిన వెంటనే ముంబైలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో ఈ ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనల్లో భారత్ 6 టీ20లు, రెండు వన్డేల్లో ఓటమిపాలైంది. ఈ ఓటముల వెనుక గల కారణాలను బీసీసీఐ ఆరా తీయనుంది. ఈ సమావేశానికి టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, తాత్కలిక కోచ్ వీవీఎస్ లక్ష్మణ్, సెలెక్టర్లు, బీసీసీఐ అధికారులు హాజరు కానున్నారు. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని.. విదేశాల్లో భారత జట్టు ప్రదర్శన మెరుగయ్యేందుకు చేపట్టాల్సిన మార్పులు, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాలపై వివరంగా చర్చించనున్నారు. ఈ సమావేశంలో తక్షణ నిర్ణయాలేవి తీసుకోనప్పటికీ గంభీర్, శ్రేయ్యర్ ఇద్దరికీ ఒక వార్నింగ్ ఇచ్చే అవకాశం ఉంది. గంభీర్‌కు 2027 వరకు ఒప్పందం ఉన్నందున అతని పదవికి వచ్చే ముప్పు ఏం లేనప్పటికీ, వన్డే, టీ20 క్రికెట్‌లో జట్టు ఘోర ప్రదర్శన ఒత్తిడిని పెంచుతోంది. టెస్ట్‌ల్లో భారత ప్రదర్శన మరీ నాసిరకంగా తయారైంది. పరిస్థితులు ఇలానే కొనసాగితే 2027 వన్డే ప్రపంచకప్‌లో కూడా భారత్ పేలవ ప్రదర్శన కనబర్చే అవకాశం ఉందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దాంతోనే గంభీర్‌తో అత్యవసర సమావేశానికి బీసీసీఐ సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొత్త టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ వైఖరిపై కూడా ప్రశ్నలు తలెత్తే అవకాశం ఉంది. కాకపోతే అతనికి మరికొన్ని సిరీస్‌ల వరకు అవకాశం ఇవ్వవచ్చు. 2026 ఆసియా గేమ్స్‌లో భారత్ గోల్డ్ మెడల్ సాధిస్తే అతనిపై ఉన్న ఒత్తిడి తగ్గనుంది.

# శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్

## • రిషభ్ పంత్ రీఎంట్రీ అవకాశం!



జింబాబ్వే పర్యటన అనంతరం భారత జట్టు శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2027లో భాగంగా శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఆగస్ట్ 15 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. గతేడాది నవంబర్‌లో సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన రెండు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా 0-2తో క్లీన్ స్వీప్ అయ్యింది. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టెస్ట్‌ల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తోంది.ప్రస్తుతం డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో ఐదో స్థానంలో ఉన్న టీమిండియా ఫైనల్ చేరాలంటే తమ తదుపరి 9 టెస్ట్‌ల్లో ఏడు గెలవాలి. శ్రీలంకతో రెండు, న్యూజిలాండ్‌తో రెండు, ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై టీమిండియా ఐదు టెస్ట్‌లు ఆడాల్సి ఉంది.శ్రీలంకపై విజయం సాధిస్తేనే టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉండనున్నాయి. శ్రీలంకతో టెస్ట్ సిరీస్‌కు ఇంకా జట్టును ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 సీజన్ అనంతరం అఫ్గానిస్థాన్‌తో టీమిండియా ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడింది. కానీ ఇది డబ్ల్యూటీసీలో భాగం కాదు. ఈ మ్యాచ్‌కు దూరంగా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా శ్రీలంక పర్యటనతో రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబేలు ఉద్వాసనకు గురవ్వనున్నారు. నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఇబ్బంది పడుతుండటం సెలెక్టర్లకు తలనొప్పిగా మారింది. సరైన టీమ్ కాంబినేషన్‌కు ఈ ఇద్దరూ కీలకం. ఒకవేళ నితీష్ రెడ్డి ఈ సిరీస్‌కు దూరమైతే టీమిండియా స్పెషలిస్ట్ బ్యాటర్‌ను తీసుకునే అవకాశం ఉంది. రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్‌లో ఒకరికి అవకాశం దక్కుతుంది. సుందర్ దూరమైతే హర్ష్ దూబేకు చోటు దక్కుతుంది. జడేజా, మానవ్ సుతార్‌తో పాటు హర్ష్ దూబే స్పిన్ బాధ్యతలు పంచుకుంటారు. ఆఫ్ స్పిన్నర్ కావాలనుకుంటే 33 ఏళ్ల సరాన్ష్ జైన్‌కు అవకాశం దక్కుతుంది. ఇటీవల శ్రీలంక-ఏతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో భారత్-ఏ తరఫున సరాన్ష్ జైన్ ఆడాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన సరాన్ష్ జైన్‌కు ఇప్పటి వరకు టీమిండియా పిలుపు దక్కలేదు.నెంబర్ 3 బ్యాటర్‌గా సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకోనుండగా.. దేవదత్ పడిక్కల్ అతనికి బ్యాకప్‌గా అవకాశం అందుకోనున్నాడు. మహమ్మద్ సిరాజ్ రీఎంట్రీ ఇవ్వనుండగా.. ప్రసిధ్ కృష్ణను జట్టులో కొనసాగించనున్నారు. ఈ ఇద్దరూ బుమ్రాతో కలిసి పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్‌లు ఓపెనర్లుగా ఎంపికవ్వనుండగా.. రిషభ్ పంత్ తిరిగి రానున్నాడు. ధ్రువ్ జురెల్‌ను అతనికి బ్యాకప్ వికెట్ కీపర్‌గా ఎంపిక చేయనున్నారు. ఈ జట్టును అధికారికంగా భారత సెలెక్షన్ కమిటీ మరో 24 గంటల్లోపు ఎప్పుడైనా ప్రకటించే అవకాశం ఉంది.



# జింబాబ్వే గడ్డపై టీమిండియా జోరు

- భారత్ చేతిలో జింబాబ్వేను చిత్తు
- 90 పరుగుల తేడాతో ఘన విజయం
- 2-0తో టీ20 సిరీస్ భారత్ కైవసం
- ఇషాన్, తిలక్ విధ్వంసకర ఇన్నింగ్స్

జింబాబ్వేతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ 90 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0తో కైవసం చేసుకుంది. 220 పరుగుల లక్ష్యంతో ఛేదనకు దిగిన జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌటైంది. బ్రియాన్ బెన్నెట్ 32, మారుమని 24, ర్యాన్ బర్ల్ 20, బ్రాడ్ ఎవాన్స్ 19 రన్స్ చేశారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్ చెరో 2 వికెట్లు తీశారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ తలో వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 220 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇషాన్ కిషన్(44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 81), తిలక్ వర్మ(29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 60 నాటౌట్) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగారు. వైభవ్ సూర్యవంశీ(9 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20) మెరుపులు మెరిపించగా.. శ్రేయస్ అయ్యర్(20 బంతుల్లో 4 ఫోర్లతో 25) పర్వాలేదనిపించాడు.

జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ, రిచర్డ్ నగర్వ, బ్రాడ్ ఇవాన్స్, న్యూమాన్ న్యామురి, బ్రియాన్ బెన్నెట్ తలో వికెట్ తీసారు. అనంతరం జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకు కుప్పకూలింది. బ్రియాన్ బెన్నెట్(19 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 32), ర్యాన్ బర్ల్(18 బంతుల్లో 2 ఫోర్లతో 20), మరుమని(19 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ(3/17) మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్(2/30), ప్రిన్స్ యాదవ్(2/10) రెండేసి వికెట్లు పడగొట్టారు. రవి బిష్ణోయ్, శివమ్ దూబే, తిలక్ వర్మ తలో వికెట్ తీసారు.

ముందుగా బౌలింగ్‌లో తేలిపోయిన జింబాబ్వే ఆ తర్వాత బ్యాటింగ్‌లోనూ చేతులెత్తేసింది. భారత అరంగేట్ర పేసర్ యశ్ ఠాకూర్, ప్రిన్స్ యాదవ్ నిప్పులు చెరగడంతో కనీస పోటీ ఇవ్వలేక పోయింది. చివరకు భారత పార్ట్ టైమ్ బౌలర్లు తిలక్ వర్మ, అభిషేక్ శర్మలను ఆడలేక వికెట్లు పారేసుకుంది. భారీ స్కోర్‌ను ఛేదించాలనే ఒత్తిడో ఏమో కానీ.. జింబాబ్వే బ్యాటర్లు ఎవరూ క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేయలేదు. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌కు ఇదే తొలి విజయం కావడం గమనార్హం. ఇరు జట్ల మధ్య ఆఖరి టీ20 ఆదివారం హరారే వేదికగా జరగనుంది.



# కోల్‌కతాకు బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్..



ఇండియన్ ఫుట్‌బాల్ లవర్స్ కి బిగ్ సర్ ప్రైజ్ లభించబోతోంది. ఫైవ్-టైమ్ ఫిఫా వరల్డ్ కప్ ఛాంపియన్ బ్రెజిల్ ఫుట్‌బాల్ టీమ్ ఇండియాలో ఇంటర్నేషనల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడేలా బ్రెజిలియన్ ఫుట్‌బాల్ కాన్ఫెడరేషన్ అడ్వాన్స్ టాక్స్ జరుపుతోంది. తాజా రిపోర్ట్ ప్రకారం, 2026 ఫిఫా వరల్డ్ కప్ టైమ్‌లో కోల్‌కతా ఫ్యాన్స్ ప్రదర్శించిన మైండ్ బ్లోయింగ్ లవ్ చూసి బ్రెజిల్ ఆఫీషియల్స్ షాక్ అయ్యారు. ఈ మ్యాజిక్ కు ఫిదా వాళ్లు అక్టోబర్ మంత్ బిగినింగ్ లో ఉండే ఫిఫా "సూపర్ ఇంటర్నేషనల్ విండో" లో కోల్‌కతా వేదికగా ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడించడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రెజెంట్ ఆపోనెంట్ టీమ్ ను ఫైనలైజ్ చేయాల్సి ఉంది. బ్రెజిల్ ఆల్రెడీ ఆస్ట్రేలియాలో సెప్టెంబర్ 25న టౌన్స్‌విల్లె, సెప్టెంబర్ 29న బ్రిస్బేన్ వేదికలుగా ఆస్ట్రేలియా టీమ్‌తో రెండు మ్యాచులు ఆడటానికి కన్ఫర్మ్ చేసుకుంది. ఈ ఆస్ట్రేలియా టూర్ తర్వాత థర్డ్ లెగ్ లో భాగంగా బ్రెజిల్ కోల్‌కతా కు రానుంది. బంగ్లాదేశ్, సింగపూర్, ఖతార్ లాంటి కంట్రీస్ కూడా బ్రెజిల్ మ్యాచ్ హోస్ట్ చేయడానికి ట్రై చేసినప్పటికీ, ఇండియన్ ఆర్గనైజర్లతో జరిపిన డిస్కషన్స్ పాజిటివ్ గా ముందుకు సాగాయి. న్యూ సూపర్ ఫిఫా విండో ఫార్మాట్ లో పొడిగించిన 16 రోజుల పీరియడ్ లో నేషనల్ టీమ్స్ ఫోర్ మ్యాచులు ఆడుకునే ఛాన్స్ ఉంది. ఒకవేళ ఈ మ్యాచ్ కన్ఫర్మ్ అయితే కోల్‌కతా ఫుట్‌బాల్ హిస్టరీలో మరో గోల్డెన్ పేజీ యాడ్ అవ్వనుంది. 1977 సెప్టెంబర్ లో బ్రెజిల్ ఫుట్‌బాల్ లెజెండ్ పీలే, న్యూయార్క్ కాస్మోస్ టీమ్ తరఫున వచ్చి ఈడెన్ గార్డెన్స్ లో మోహన్ బగాన్ తో మ్యాచ్ ఆడి సంచలనం సృష్టించాడు. ఆ చారిత్రాత్మక మూమెంట్ తర్వాత మళ్లీ బ్రెజిల్ నేషనల్ టీమ్ ఇండియన్ సాయిల్ పై అడుగుపెట్టడం బిగ్గెస్ట్ ఈవెంట్ గా మారనుంది. ఇండియా ఫుట్‌బాల్ క్యాపిటల్ గా పాపులర్ అయిన కోల్‌కతాలో వరల్డ్ కప్ టైమ్ లో విపరీతమైన బ్రెజిల్ క్రేజ్ కనిపించింది. నార్త్ కోల్‌కతా వీధుల్లో నేమార్, వినిసియస్ జూనియర్ పెద్ద కటౌట్లు, వాల్ పెయింటింగ్స్ తో సిటీ అంతా బ్రెజిల్ యెల్లో, గ్రీన్ కలర్లలో మారిపోయింది. ఈ లవ్ కి ఫిదా అయ్యే బ్రెజిల్ టీమ్ కోల్‌కతా రావడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది.

# కామన్వెల్త్ గేమ్స్‌పై సైనా నెహ్వాల్ అసంతృప్తి

కామన్వెల్త్ గేమ్స్ నుంచి బ్యాడ్మింటన్ క్రీడను తొలగించడంపై భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత సైనా నెహ్వాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అదే సమయంలో పి.వి. సింధు మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూనే, భారత బ్యాడ్మింటిన్ భవిష్యత్తు కోసం మరింత మంది యువ ఆటగాళ్లు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. 'న్యూస్18 రైజింగ్ భారత్ ఇండియా సమ్మిట్ (సౌత్ ఎడిషన్)' వేదికగా సైనా నెహ్వాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కామన్వెల్త్ క్రీడల నుంచి ప్రధాన ఆటలను తీసివేయడంపై సైనా మాట్లాడుతూ: "బ్యాడ్మింటన్, హాకీ, షూటింగ్ వంటి క్రీడల్లో కామన్వెల్త్ గేమ్స్‌లో మనం ఎన్నో స్వర్ణ పతకాలు సాధించాం. ఈసారి ఆ క్రీడలు అక్కడ లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉంది. 2006 నుండి 2022 వరకు జరిగిన ప్రతి కామన్వెల్త్ క్రీడల్లోనూ మేము పాల్గొన్నాం. ప్రస్తుతం ఆయా ఆటల ప్లేయర్లు ఎలా భావిస్తున్నారో ఊహించుకుంటే బాధగా ఉంది. 2030లో భారత్ మళ్లీ కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వబోతోంది. అప్పుడు ఈ ఈవెంట్లు మళ్లీ వస్తాయని నమ్ముతున్నాను. కానీ, అంతటి పెద్ద క్రీడలను ఇప్పుడు ఎలా తొలగిస్తారో నాకు అర్థం కావడం లేదు. ఇది తీవ్రంగా నిరాశపరిచే అంశం." అని వ్యాఖ్యానించారు. ఈ నిర్ణయం వల్ల



యువ అథ్లెట్లు మానసికంగా కుంగిపోకూడదని సైనా సూచించారు. "ఆటగాళ్లు ఎప్పుడూ ఆగిపోరు. వారు నిరంతరం శ్రమిస్తూ, రాబోయే టోర్నమెంట్లపై దృష్టి పెట్టాలి. అయితే, యువ క్రీడాకారులకు ఇది చాలా కష్టమైన సమయం. ఒక పెద్ద అంతర్జాతీయ టోర్నమెంట్ చేజారిపోయిందని వారు భావిస్తారు. ఉదాహరణకు ఉన్నతికి ఈసారి అవకాశం వచ్చి ఉండేది. అంతర్జాతీయ అనుభవాన్ని గడించడానికి ఇదొక మంచి టోర్నమెంట్, కానీ ఆమె ఆ అవకాశాన్ని కోల్పోతోంది. రాబోయే ఆసియా గేమ్స్‌లో ఆమె ఎలా రాణిస్తుందో చూడాలి." అని పేర్కొన్నారు.ఇటీవల జపాన్‌లో అద్భుత ప్రదర్శనతో తిరిగి పాత ఫామ్‌ను అందుకున్న రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధుపై సైనా ప్రశంసలు కురిపించారు. "గత వారం సింధు ఆడిన తీరు అద్భుతం! చాలా కాలం తర్వాత ఆమె ఎటాకింగ్ గేమ్, కోర్టులో వేగవంతమైన మూవ్‌మెంట్స్‌ను చూశాను. దిగ్గజ క్రీడాకారులను ఎప్పటికీ తక్కువ అంచనా వేయలేం. వారికి ఎంతో అనుభవం ఉంటుంది, తమ భావోద్వేగాలను ఎలా నియంత్రించుకోవాలో బాగా తెలుసు. 2019, 2020 నాటి ప్రదర్శనను మళ్లీ పునరావృతం చేస్తున్నందుకు ఉపశమనం కంటే కూడా ఆమె ఎంతో సంతోషంగా ఉండి ఉంటుంది.

## వివాదంలో విక్రమ్ తనయుడు..


### ధ్రువ్‌పై నిర్మాతల మండలిలో ఫిర్యాదు!



ప్రముఖ కోలీవుడ్ నటుడు చియాన్ విక్రమ్ కుమారుడు, యువ హీరో ధ్రువ్ విక్రమ్ ఓ వివాదంలో చిక్కుకున్నారు. వృత్తిపరమైన నిబద్ధతను ఉల్లంఘించారంటూ నీలాద్రి ప్రొడక్షన్స్, పెన్ స్టూడియోస్ సంస్థలు ఆయనపై తమిళ ఫిలిం ఛాంబర్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశాయి. ఒప్పందం ప్రకారం తమ సినిమాను పూర్తి చేయకుండా మరో ప్రాజెక్టును ప్రారంభించి తమను ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారని నిర్మాతలు ఆరోపించారు.వివరాల్లోకి వెళితే.. ధ్రువ్ విక్రమ్ తన నాలుగో చిత్రంగా (చఐఎ4) రమేశ్ వర్మ దర్శకత్వంలో నటించేందుకు అంగీకరించారు. ఈ సినిమా కోసం నిర్మాతల నుంచి ఆయన రూ. 1 కోటి అడ్వాన్స్ కూడా తీసుకున్నారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా మొదలయ్యాయి. ఒప్పందం ప్రకారం ఈ సినిమా పూర్తయి విడుదలైన తర్వాతే ధ్రువ్ మరో సినిమా చేయాల్సి ఉంది. అయితే, ఈ ఒప్పందాన్ని పక్కనపెట్టి ధ్రువ్ విక్రమ్, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో కరణ్ దర్శకత్వంలో తన ఐదో చిత్రాన్ని ఇటీవలే ప్రారంభించారు.దీనివల్ల తమ ప్రాజెక్ట్ ఆలస్యమై, పెట్టిన పెట్టుబడిపై వడ్డీ భారం పెరిగి తీవ్రంగా నష్టపోతామని నిర్మాతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తమతో సంప్రదించకుండానే ధ్రువ్ మరో ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ధ్రువ్ విక్రమ్ కెరీర్‌లో ఇలా ప్రాజెక్టులు మధ్యలో ఆగిపోవడం లేదా వివాదాస్పదం కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఏఆర్ మురుగదాస్, మణిరత్నం వంటి దిగ్గజ దర్శకులతో ప్రకటించిన సినిమాలు కూడా వివిధ కారణాల వల్ల కార్యరూపం దాల్చలేదు. నటుడిగా మంచి ప్రతిభ ఉన్నప్పటికీ, ఇలా తరచూ ప్రాజెక్టుల విషయంలో వివాదాలు రావడం ఆయన కెరీర్ స్థిరత్వంపై ప్రభావం చూపుతోందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు తమిళ ఫిలిం ఛాంబర్ ఇరువర్గాల మధ్య మధ్యవర్తిత్వం వహించనుంది. ఇప్పటికే మైత్రీ మూవీస్‌తో భారీ బడ్జెట్ సినిమా మొదలుకావడంతో ఈ సమస్యను త్వరగా పరిష్కరించుకోవాల్సిన ఒత్తిడి ధ్రువ్‌పై పెరుగుతోంది. కోలీవుడ్, టాలీవుడ్‌లో తన విశ్వసనీయతను నిలబెట్టుకోవాలంటే పెండింగ్ కమిట్‌మెంట్లను పూర్తి చేయడం ఆయనకు అత్యవసరమని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆదర్శ కుటుంబం లో నారా రోహిత్..

### ఆసక్తి రేపుతున్న ఫస్ట్ లుక్ పోస్టర్




విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం' చిత్రంపై ఒక ఆసక్తికరమైన అప్‌డేట్ వచ్చింది. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో డైనమిక్ యాక్టర్ నారా రోహిత్ కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్ర నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ అధికారికంగా ప్రకటించింది. నారా రోహిత్ పుట్టినరోజు సందర్భంగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ, ఆయనకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది.హారిక అండ్ హాసిని క్రియేషన్స్ తమ అధికారిక 'ఎక్స్' ఖాతాలో.. "డైనమిక్ నారా రోహిత్ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. చాఖ47 ప్రాజెక్టులోకి మీకు స్వాగతం పలుకుతున్నందుకు సంతోషంగా ఉంది. ఈ ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నాం" అని పోస్ట్ చేసింది. విడుదల చేసిన పోస్టర్‌లో నారా రోహిత్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ పోస్టర్‌ను బట్టి చూస్తే, ఆయన ఈ చిత్రంలో ఒక పోలీస్ అధికారి పాత్రను పోషిస్తున్నట్లు తెలుస్తోంది.ఈ చిత్రానికి 'ఆదర్శ కుటుంబం హౌస్ నెం: 47 – చాఖ 47' అనే వినూత్నమైన టైటిల్‌ను గత ఏడాది డిసెంబర్‌లో ఖరారు చేశారు. అప్పట్లో విడుదల చేసిన టైటిల్ పోస్టర్‌లో వెంకటేశ్ రోడ్డు మధ్యలో చిరునవ్వుతో నిలబడి ఉన్న లుక్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ అంచనాలు నెలకొన్నాయి. వెంకటేశ్ ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోగా ఇప్పుడు తన ఫేవరెట్ దర్శకుల్లో ఒకరైన త్రివిక్రమ్‌తో జత కట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది.నిజానికి త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా నటిస్తున్న పూర్తిస్థాయి చిత్రం ఇదే మొదటిది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా రాకపోయినా వెంకటేశ్ కెరీర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన 'నువ్వు నాకు నచ్చావ్' చిత్రానికి త్రివిక్రమ్ రచయితగా పనిచేశారు. ఆ సినిమా విజయంలో ఆయన సంభాషణలు కీలక పాత్ర పోషించాయి. ఇప్పుడు నేరుగా ఆయన దర్శకత్వంలోనే సినిమా వస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు రెట్టింపయ్యాయి.గత ఏడాది ఆగస్టులో ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగ్గా, ఈ బుధవారం నుంచి అధికారికంగా షూటింగ్ ప్రారంభం కానుంది. చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు. నారా రోహిత్ చేరికతో సినిమా తారాగణం మరింత బలంగా మారింది.

## మంచి పాత్రల కోసమే వేచి చూస్తున్నా..

### పెళ్లికి కూడా తొందరలేదు: నిధి అగర్వాల్



సినిమా అవకాశాల కోసం తాను ఎప్పుడూ తొందరపడనని... జీవితంలో సినిమాలైనా, పెళ్లయినా దేనికీ హడావుడి పడేది లేదని నటి నిధి అగర్వాల్ స్పష్టం చేసింది. మంచి కథలు, అర్థవంతమైన పాత్రల కోసమే తాను వేచి చూస్తున్నానని తెలిపింది. 'ఈశ్వరన్', 'భూమి', 'కళగ తలైవన్' చిత్రాల తర్వాత తమిళంలో మళ్లీ నటించకపోవడానికి సరైన ప్రాజెక్ట్ రాకపోవడమే కారణమని చెప్పింది. నటనకు ప్రాధాన్యం ఉండే పాత్రలు చేయడానికి తమిళ చిత్రసీమ సరైన వేదిక అని వ్యాఖ్యానించింది.పవన్ కల్యాణ్‌తో 'హరి హర వీరమల్లు', ప్రభాస్‌తో 'ది రాజా సాబ్' వంటి భారీ చిత్రాల్లో నటించడాన్ని గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు నిధి తెలిపింది. ప్రస్తుతం తెలుగు, హిందీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటం వల్లే తమిళ సినిమాలకు కాస్త దూరమయ్యానని పేర్కొంది. వృత్తిపరంగా తాను ఎంతో కష్టపడతానని, అయితే మిగతా విషయాల్లో చాలా సోమరినని సరదాగా వ్యాఖ్యానించింది. అలాగే తనది చాలా సున్నితమైన మనస్తత్వమని, అందుకే భావోద్వేగాలను బయటకు చూపించనని తెలిపింది.

ప్రస్తుతం మరో రెండు కొత్త ప్రాజెక్టులకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయని, త్వరలోనే వాటి వివరాలు వెల్లడిస్తానని నిధి చెప్పింది. ఇకపోతే ఆమె త్వరలోనే 'మిరాయ్' పార్ట్-2 తో పాటు హిందీ సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఇన్‌ఫ్లుయెన్సర్' చిత్రాల ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది.

## క్సెస్ అయితే సెకెండ్ ఇన్నింగ్స్ నెక్ట్స్ లెవల్!



నటసింహ బాలకృష్ణ చిత్రాలలో ప్రతి పాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యంగా ఆయన సినిమాల్లో విలన్ పాత్రలు ..బలమైన నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్స్ ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తాయి. తాజాగా తెలుగు నటి ఐశ్వర్య రాజేష్ బాలయ్య సినిమాలో ఓ నెగెటివ్ రోల్‌లో కనిపించనుందని వార్తలొస్తున్నాయి. ఇప్పటి వరకు తనదైన నటనతో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించిన ఐశ్వర్యా రాజేష్ ఇప్పుడు ఏకంగా నెగెటివ్ షేడ్స్ పాత్ర ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు కోరటాల శివ రాసిన నెగెటివ్ రోల్ కు ఐశ్వర్యకు పర్ఫెక్ట్ గా సూటువుతుందని అంటున్నారు. మరి ఇందులో నిజాలు తేలాల్సి ఉంది. సాధారణ నటిగా కెరీర్ ప్రారంభించి సహజ సిద్ధమైన నటనతో నటిగా ఎదిగిన ఐశ్వర్య రాజేష్‌కు ఈ అవకాశం నిజమే అయితే పెద్ద సవాల్ అనే చెప్పాలి. సాధారణంగా హీరోయిన్లు కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఇలాంటి ప్రయోగాలు చేయడానికి భయపడుతుంటారు. కానీ కథాబలం ఉంటే ఏ పాత్రనైనా చేయడానికి తాను సిద్ధమని ఐశ్వర్య నిరూపిం చుకుంటున్నారు. బాలయ్య లాంటి మాస్ హీరో సినిమాలో నెగెటివ్ రోల్ చేయడం అంటే సాధారణ విషయం కాదు. అది కూడా సినిమాలో కీలకమైన మలుపు తిప్పే పాత్ర అయితే నటనకు పూర్తి స్థాయిలో ఆస్కారం ఉంటుంది? ఐశ్వర్య రాజేష్ కెరీర్ నెక్ట్స్ లెవల్‌కు వెళ్లడం ఖాయం. ఇప్పటి వరకూ ఐశ్వర్యా రాజేష్ పోషించిన గృహిణి ... ఇంటెన్సివ్ లీడ్ రోల్స్ కంటే ఈ పాత్ర ఆమెలోని విభిన్న నటనను బయటకు తీసుకువస్తుంది. టాలీవుడ్‌లో పవర్‌ఫుల్ విలన్ పాత్రలు చేయడానికి నటీమణులు దొరకని ఈ రోజుల్లో ఐశ్వర్య లాంటి టాలెంటెడ్ ఆర్టిస్ట్ ఇలాంటి బాధ్యతను తీసుకోవడం నిజంగా సాహసోపేతమైన నిర్ణయమే.ఈ పాత్ర ద్వారా ఐశ్వర్య టాలీవుడ్ లో మాత్రమే కాకుండా ఇతర భాషల్లోనూ విలక్షణమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా మారే అవకాశం ఉంది. తెలుగు తెరపై పవర్ ఫుల్ విలనిజం పండించడానికి ఎంతోమంది సీనియర్ నటీమణులు ప్రయత్నించినా? సరికొత్త తరహా అప్రోచ్‌తో ఐశ్వర్య దీనికి పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని చెప్పొచ్చు. ఒక స్టార్ హీరో సినిమాలో నెగెటివ్ షేడ్స్‌తో కనిపించడం ఆమె కెరీర్‌కు టర్నింగ్ పాయింట్ అవుతుందనడంలో సందేహం లేదు. అభిమానులు కూడా ఐశ్వర్య రాజేష్‌ను ఒక సరికొత్త కోణంలో చూడటానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. నటిగా తన పరిధులను విస్తరించుకోవడానికి ఆమె తీసుకున్న ఈ నిర్ణయం టాలీవుడ్‌లో ఇతర నటీమణులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుంది. -సంక్రాంతికి వస్తున్నాం- సినిమాతో ఐశ్వర్య రాజేష్ లో అసలైన బయట పడింది. ఆమెలో ట్యాలెంట్ ని పక్కాగా వినియోగించుకున్న దర్శకుల్లో అనీల్ రావిపూడి హైలైట్ అయ్యాడు. అప్పటి వరకూ ఐశ్వర్య పోషించని పాత్రలు ఒక ఎత్తైతే? సంక్రాంతి సినిమాలో అమ్మడు పోషించిన పాత్ర మరో ఎత్తులా నిలిచింది. ఆ పాత్రతో ప్రత్యేకమైన గుర్తింపు ఇండస్ట్రీలో దక్కిన సంగతి తెలిసిందే.

## రెండో రోజే 50 శాతం పడిపోయిన జన నాయగన్ కలెక్షన్లు




తమిళనాడు సీఎం విజయ్ నటించిన చివరి సినిమా 'జన నాయగన్' బాక్సాఫీస్ వద్ద తొలి రోజు భారీ ఓపెనింగ్ సాధించినప్పటికీ.. రెండో రోజే వసూళ్లు గణనీయంగా తగ్గాయి. సాక్‌నిల్క్ అంచనాల ప్రకారం.. తొలి రోజు ఈ చిత్రం రూ.42.70 కోట్ల నెట్ వసూలు చేసింది. రెండో రోజు రూ.21.15 కోట్ల నెట్ మాత్రమే రాబట్టింది. అంటే కలెక్షన్లు 50.5 శాతం తగ్గినట్లు అంచనా. దీంతో రెండు రోజుల్లో దేశీయ నెట్ కలెక్షన్లు రూ.63.85 కోట్లకు చేరాయి.

ప్రపంచవ్యాప్తంగా సినిమా రెండు రోజుల్లో రూ.112.5 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇందులో భారత్ నుంచి రూ.75 కోట్ల గ్రాస్, విదేశాల నుంచి రూ.37.5 కోట్ల గ్రాస్ వచ్చినట్లు సమాచారం. రెండో రోజు ఓవర్సీస్‌లో రూ.10 కోట్ల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి.

ఈ చిత్రానికి తమిళ వెర్షనే ప్రధాన బలం. రెండో రోజు తమిళంలో రూ.17.95 కోట్ల నెట్ రాగా, హిందీలో రూ.1.85 కోట్లు, తెలుగులో రూ.1.35 కోట్లు వచ్చాయి. తమిళనాడులోనే అత్యధికంగా రూ.15 కోట్ల గ్రాస్ వసూలు కాగా, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్-తెలంగాణ, కేరళ నుంచి కూడా మంచి వసూళ్లు నమోదయ్యాయి.అయితే ప్రేక్షకులు, విమర్శకుల నుంచి సినిమాకు మిశ్రమ స్పందన వస్తోంది. అయినప్పటికీ విజయ్‌కున్న స్టార్‌డమ్‌తో తొలి వారాంతంలో వసూళ్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రెండో రోజే కలెక్షన్లు సగానికి పైగా పడిపోవడం మాత్రం చర్చనీయాంశంగా మారింది.

## నాన్న ఆపరేషన్ సక్సెస్ : బ్రహ్మణి



సినిమా షూటింగ్ సమయంలో యాక్షన్ సన్నివేశం చిత్రీకరిస్తుండగా గాయపడిన ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో మోకాలి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. గాయం తీవ్రత దృష్ట్యా ప్రత్యేక వైద్యుల బృందం ఆపరేషన్ నిర్వహించగా, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉంది. శస్త్రచికిత్స అనంతరం ఆయనను నెల రోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు.ఈ క్రమంలో బాలకృష్ణ కుమార్తె, మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి నారా బ్రహ్మణి సోషల్ మీడియా ద్వారా ఆయన ఆరోగ్యానికి సంబంధించి అధికారిక సమాచారాన్ని పంచుకున్నారు. నాన్నకు ఆపరేషన్ సక్సెస్ ఫుల్‌గా ముగిసిందని, ఆయన వేగంగా కోలుకుంటూ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందుతున్నారని ఆమె వెల్లడించారు. త్వరలోనే ఆయన మళ్లీ ప్రజాక్షేత్రంలోకి, పనుల్లోకి వస్తారని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో తమ కుటుంబం కోసం ప్రార్థించి మద్దతుగా నిలిచిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుతం ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్న బాలయ్య మరో మూడు నాలుగు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశముంది. అనంతరం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుని పూర్తిగా కోలుకున్న తర్వాత తిరిగి సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారు. కాగా, ఈ హఠాత్ పరిణామంతో ఆయన నటిస్తున్న »NBK 111‘ సినిమా చిత్రీకరణకు తాత్కాలికంగా విరామం పడింది. బాలయ్య కోలుకున్న వెంటనే తదుపరి షెడ్యూల్‌ను ప్రారంభించేందుకు చిత్రబృందం సన్నాహకాలు చేస్తోంది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com